ప్రభాతనవ

SINGIDI
తెలుగు దినపత్రిక

# సింగిడి

ప్రతి రంగూ ఓ నిజం
singidinews.com

గురువారం 13 ఆగస్టు 2026 సంపుటి: 1 సంచిక: 57 పేజీలు 12 వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar



## షార్ట్‌కట్ కోసం వెంపర్లాడితే నష్టపోతాం

అర్థవంతమైన మార్గంలో సాగితేనే మంచిది

జెన్‌జిలకు మోడీ పరోక్ష హెచ్చరికలు

2

విద్యార్థుల ఆందోళనలపై పార్లమెంట్‌లో

## చర్చకు సిద్ధం


లోక సభ స్పీకర్ ఓం బిర్లాకు అమిత్ షా లేఖ



2

# ఎన్డీఎస్‌ఏ సూచనలు మేరకు నడుచుకోండి

## మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల సిఎం దిశా నిర్దేశం



గోదావరి జలాలను గరిష్ఠంగా వినియోగించుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఎల్లంపల్లి, దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి సాధ్యమైనంత మేర నీటిని ఎత్తిపోయాలని దిశానిర్దేశర చేశారు. బుధవారం ఎంసీఆర్‌హెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో నీటిపారుదల శాఖపై సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు.

హైదరాబాద్,ఆగస్ట్12 (సింగిడి)

2

జీఆర్ఎంబి ఎజెండాపై

# తెలంగాణ అభ్యంతరం

## ఎజెండాలో గత అంశాలను తొలగించాలని డిమాండ్

గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అజెండాపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఈ నెల 18వ తేదీన జీఆర్ఎంబీ 18వ సమావేశం జరగనుంది. తెలంగాణ ప్రాజెక్టులపై మూడు అంశాలు అజెండాలో పెట్టడంపై అభ్యంతరం తెలిపింది.

హైదరాబాద్,ఆగస్ట్12 (సింగిడి)



డిఫాల్టర్ మిల్లర్ల నుంచి

# బకాయిల వసూళ్లు

మిలర్ల బ్లాకమెయిల్‌ను ఎట్టి పరిస్థితిలో సహించం

డిఫాలర్ల మిల్లులను మహిళలకు అప్పగించాలి

పౌరసరఫరాల శాఖ సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశం

సివిల్ సప్లయిస్ శాఖలో డిఫాల్ట్ అయిన రైస్‌మిల్లర్ల నుంచి బకాయిలను వసూల్ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఉద్దేశ పూర్వకంగా డిఫాల్ట్ అయి బకాయిలు చెల్లించని రైస్ మిల్లులను స్వాధీనం చేసుకొని మహిళా సంఘాలకు అప్పగించే అవకాశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు.

హైదరాబాద్,ఆగస్ట్12 (సింగిడి)

2

ఒకే కూటమి.. రెండు రాష్ట్రాల్లో రెండు లెక్కలు.. ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ–బీజేపీ–జనసేన కలిసి అధికారాన్ని పంచుకుంటుంటే.. తెలంగాణలో మాత్రం అదే సమీకరణం కనిపించడం లేదు. ఏపీలో డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తుండగా.. తెలంగాణలో 2028 ఎన్నికల బరిలో జనసేనను నిలబెడతామని ఆయనే ప్రకటించారు. మరోవైపు బీజేపీ మాత్రం తెలంగాణలో సొంత బలంతో ముందుకు సాగే సంకేతాలు ఇస్తోంది. దీంతో ఏపీలో మిత్రపక్షాలు.. తెలంగాణలో ఎవరి రాజకీయ దారి వారిదే అన్న పరిస్థితి ఆసక్తికరంగా మారింది. కూటమి రాజకీయాల నుంచి తెలంగాణలో కొత్త సమీకరణాల వరకు.. పవన్ అడుగులు, బీజేపీ లెక్కలు ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు తెరతీస్తున్నాయి.

హైదరాబాద్ బ్యూరో (సింగిడి)

# తెలంగాణలో.... NDA ఎన్‌ఢీఏ

## ఏపీలో కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్

### "సినిమా పిచ్చి" వ్యాఖ్య.. కొత్త రగడ

ఇదే సమయంలో బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా మరింత చర్చకు దారితీశాయి. "సినిమా పిచ్చి ఉన్నవాళ్లు మాత్రమే జనసేన పార్టీలో చేరుతున్నారు" అంటూ ఆయన చేసిన వ్యాఖ్య జనసేనపై విమర్శలకు కొత్త కోణాన్ని తెచ్చింది. ఈ వ్యాఖ్యలు పవన్ కళ్యాణ్ తెలంగాణ రాజకీయ విస్తరణను ఉద్దేశించినవేనన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది.



## తెలంగాణలో మాత్రం సొంతంగానే అంటున్న బీజేపీ

సినిమా పిచ్చి ఉన్నవాళ్లే జనసేనలో చేరుతున్నారు: రామచందర్ రావు

పవన్ తెలంగాణ ఎంట్రీపై ముదురుతున్న రాజకీయ విమర్శలు

### ఏపీలో కూటమి..

ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి కూటమి ప్రభుత్వాన్ని నడుపుతున్నాయి. పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎంగా ప్రభుత్వంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అక్కడ కూటమి రాజకీయాలు అధికార భాగస్వామ్యంగా కొనసాగుతున్నాయి.

### తెలంగాణలో.. ఎవరి దారి వారిదే

తెలంగాణలో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. బీజేపీ, జనసేన మధ్య రాజకీయ అనుబంధం ఉన్నప్పటికీ.. ఎన్నికల పొత్తుపై స్పష్టమైన నిర్ణయం కనిపించడం లేదు. తెలంగాణలో జనసేనను బలోపేతం చేసి 2028 ఎన్నికల బరిలో నిలుస్తామని పవన్ ప్రకటించడం ఈ చర్చకు మరింత ఊతమిచ్చింది.

### జనసేనలో చేరికలు..

పవన్ తెలంగాణలో పార్టీని విస్తరించే ప్రయత్నాలు మొదలుపెట్టిన సమయంలోనే కొత్త చేరికలు చోటుచేసుకుంటున్నాయి. తెలంగాణ ప్రజారోగ్య శాఖ మాజీ డైరెక్టర్ గడల శ్రీనివాస రావు జనసేనలో చేరడం కూడా అందులో ఒకటి. దీంతో తెలంగాణలో పార్టీకి క్షేత్రస్థాయి బలం పెంచే ప్రయత్నాలు మొదలయ్యాయన్న సంకేతాలు కనిపిస్తున్నాయి.

### పవన్ వ్యూహం.. బీజేపీ లెక్కలు

ఒకవైపు పవన్ తెలంగాణలో జనసేనను బలోపేతం చేసి 2028 ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు. మరోవైపు బీజేపీ మాత్రం తెలంగాణలో తన సొంత రాజకీయ బలాన్ని పెంచుకోవాలని చూస్తోంది. దీంతో భవిష్యత్తులో రెండు పార్టీల మధ్య ఎన్నికల సమీకరణం ఎలా ఉంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

### ఇవేం రాజకీయాలు పవనాలు

ఏపీలో కూటమి భాగస్వామి.. తెలంగాణలో మాత్రం రాజకీయ ప్రత్యర్థిత్వం దిశగా అడుగులు.. ఇదే ఇప్పుడు జనసేన–బీజేపీ మధ్య కనిపిస్తున్న వైరుధ్యం. పవన్ కళ్యాణ్ తన సినీ ఇమేజ్‌ను తెలంగాణలో రాజకీయ బలంగా మార్చుకోవాలని చూస్తుండగా.. రామచందర్ రావు వ్యాఖ్యలు ఆ ప్రయత్నంపై రాజకీయ విమర్శలకు దారితీశాయి. ఏపీలో కూటమి.. తెలంగాణలో వేర్వేరు లెక్కలు.. ఒకవైపు పవన్ రాజకీయ విస్తరణ.. మరోవైపు బీజేపీ సొంత వ్యూహం.. మధ్యలో రామచందర్ రావు వ్యాఖ్యలు.. తెలంగాణ రాజకీయాల్లో జనసేనకు ఈ ప్రయాణం ఎలాంటి ఫలితాన్ని ఇస్తుందన్నదే ఇప్పుడు అసలు ఆసక్తి.



సిఎం రేవంత్‌తో లెఫ్టినెంట్ జనరల్

## సి.రాజేష్ పుష్కర్ భేటీ

ఆర్మీ రిక్రూట్‌మెంట్‌లో యువతకు ప్రోత్సాహం ఇవ్వాలని వినతి

అవసరమైన శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని వెల్లడి

2

## తెలంగాణ పేదలకు ఇళ్ల సౌకర్యం పెంచండి

ఇళ్ల కేటాయింపులో రాష్ట్రానికి ప్రాధాన్యం ఇవ్వండి

కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ కు పొంగులేటి వినతి



2

టాటా సన్స్ ఛైర్మన్ పదవికి

## చంద్రశేఖరన్ రాజీనామా

ఆరు నెలల ముందే తప్పుకున్న చంద్రశేఖరన్

2



మాజీ జడ్జి యశ్వంత్ వర్మను

## దోషిగా తేల్చిన కమిటీ

పార్లమెంటరీ కమిటీ ప్యానల్ విచారణలో సంచలన విషయాలు వెల్లడి

ఇంట్లో భారీగా నోట్ల కట్టలు లభించిన కేసులో ఢిల్లీ హైకోర్టు మాజీ జడ్జి యశ్వంత్ వర్మ దోషిగా తేలారు. అతడిపై మోపిన అభియోగాలు అన్నీ నిజమేనని లోకసేభ ప్యానెల్ నిర్ధరించింది.

న్యూఢిల్లీ,ఆగస్ట్12 (సింగిడి)

2

# రాజకీయ కక్షల కోసం సామాన్యుడిని చంపేస్తారా

నేత కార్మికుడి హత్య దుర్మార్గపు చర్య

కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలి

అసలు హంతకులను పట్టుకుని శిక్షించాలి

వెంకటేశం కుటుంబాన్ని పరామర్శించిన కెటిఆర్



రాజన్నసిరిసిల్ల,ఆగస్ట్12 (సింగిడి)

సిరిసిల్లలో హత్యకు గురైన నేత కార్మికుడు వెంగళ వెంకటేశం కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. వెంకటేశం మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన కేటీఆర్ ఆయన కుటుంబసభ్యులను ఓదార్చారు.

2

రేవంత్ సోదరుల

## భూకుంభకోణం నిజం

# నీటివాటాలపై.... రాజీపడే ప్రసక్తి లేదు

తెలంగాణ నీటి వాటా విషయంలో ఎక్కడా రాజీపడబోమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. నీటి వాటాల్లో తెలంగాణకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నష్టం చేసిందని విమర్శించారు.

- హైదరాబాద్ (సింగిడి)

వాటాల్లో బిఆర్ఎస్ వల్లే తెలంగాణకు నష్టం

అసత్యాలను ప్రచారం చేయడం అలవాటు చేసుకున్న కెటిఆర్

మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు


2



బీచ్‌శాండ్ మినరల్స్‌కు

# మరింత ప్రాధాన్యం

## అదానీ పోర్ట్స్ ఎండీ కరణ్ అదానీతో సిఎం చంద్రబాబు



బీచ్‌శాండ్ మినరల్స్‌కు మరింత ప్రాధాన్యమిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. దేశ, రాష్టాభివృద్ధికి ఉపకరించేలా రేర్ ఎర్త్ మినరల్స్ అభివృద్ధి సాధిస్తాయని పేర్కొన్నారు. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ లిమిటెడ్ ఎండీ కరణ్ అదానీ నేతృత్వంలోని బృందంతో సీఎం చంద్రబాబు బుధవారం రాష్ట్ర సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై సీఎం చంద్రబాబు చర్చించారు. రేర్ ఎర్త్ మినరల్స్ కోసం ఇతర దేశాలపై ఆధారపడే పరిస్థితి రాకుండా రాష్ట్రంలోనే విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీకి ప్రాధాన్యమివ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు.

అమరావతి, ఆగస్ట్12 (సింగిడి)

2

## ప్రతిపక్ష హోదా కోరుకుంటే రాదు

సంఖ్యా బలం ఉంటేనే వస్తుంది

అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేల అనర్హతను పరిశీలిస్తున్నాం

అసెంబ్లీ ఆవరణలో 14,15 తేదీల్లో స్వాతంత్ర్య ఉత్సవాలు

ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడి



2

### విద్యార్థుల ఆందోళనలపై
## పార్లమెంట్‌లో చర్చకు సిద్ధం

**న్యూఢిల్లీ,ఆగస్ట్12 (సింగిడి):**
దేశవ్యాప్తంగా కలకలం రేపిన నీట్ పరీక్ష వివాదం, అనంతర విద్యార్థుల ఆందోళనలపై పార్లమెంట్‌లో సమగ్ర చర్చ జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఈ మేరకు లోకసేభ స్పీకర్ ఓం బిర్లాకు ఆయన ఒక అధికారిక లేఖ రాశారు. బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఇప్పటికే ప్రభుత్వం తరపున నీట్ అంశంపై చర్చకు అంగీకారం తెలిపారని అమిత్ షా తన లేఖలో గుర్తుచేశారు. ప్రతిపక్షాలు ఈ అంశాన్ని తీవ్రంగా ఎత్తిచూపడానికి ముందే, ప్రస్తుత సమావేశాల్లోనే 'పబ్లిక ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు, 2026' పై సుదీర్ఘ చర్చ జరిగిందని లేఖలో హోం మంత్రి ప్రస్తావించారు. అయితే ఆ సమయంలో ప్రతిపక్షానికి చెందిన ఏ ఎంపీ కూడా నీట్ పరీక్షల గురించి మాట్లాడలేదని, అయినప్పటికీ ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మరొకసారి ఈ అంశంపై చర్చించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన వివరించారు. నా విజ్ఞప్తి ఏమిటంటే... మీరు విపక్షాలతో చర్చించి, పరస్పర అంగీకారంతో నేటి నుంచి ఎంత సమయం, ఎన్ని గంటలు సరిపోతాయని భావిస్తే అంత సమయం కేటాయించాల్సిందిగా కోరుతున్నాను. కేటాయించిన ఆ సమయంలో నేను సభలో స్వయంగా ఉండి, ఈ అంశంపై చర్చలో పాల్గొనడానికి, విపక్షాల ప్రశ్నలన్నింటికీ సమాధానమివ్వడానికి సిద్ధంగా ఉన్నాను.' అని అమిత్ షా తన లేఖలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో చర్చలు, సంభాషణల ద్వారానే పరిష్కారాలు లభిస్తాయి.. ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్య వ్యవస్థలపై తనకు అపారమైన విశ్వాసం ఉంది.. అలాగే ఈ సభ చర్చలు, సంభాషణల కోసమే ఉందనేది నా నమ్మకమని అమిత్ షా తన లేఖలో రాశారు. కాబట్టి, విపక్ష నాయకులతో చర్చించి, ఈ ముఖ్యమైన విషయంపై మంచి వాతావరణంలో చర్చ జరిగేలా చూడాలని కోరుతున్నానని అమిత్ షా పేర్కొన్నారు. తద్వారా ఈ అంశంపై అధికార, ప్రతిపక్షాలకు చెందిన గౌరవనీయ సభ్యులందరూ తమ అమూల్యమైన అభిప్రాయాలను, ఆలోచనలను సభకు సమర్పించే అవకాశం కలుగుతుందని అమిత్ షా చెప్పారు.

## సిఎం రేవంత్‌తో లెఫ్టినెంట్ జనరల్ సి.రాజేష్ పుష్కర్ భేటీ

**హైదరాబాద్,ఆగస్ట్12 (సింగిడి):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని భారత ఆర్మీ సదరన్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ సి.రాజేష్ పుష్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. భారత ఆర్మీ చేపట్టే వివిధ నియామకాల్లో తెలంగాణ యువతను ప్రోత్సహించే విధంగా కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సీఎం తెలియజేశారు. ఆర్మీ నియామకాల్లో స్థానిక యువతకు భారీ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆసక్తి చూపుతున్న, అనువైన జిల్లా కేంద్రాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. దీనిపై లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ సానుకూలంగా స్పందించారు. దేశ వ్యాప్తంగా నిర్వహించే వివిధ ఆర్మీ రిక్రూట్మెంట్‌లకు ముందు ఆయా తెలంగాణ జిల్లా కేంద్రాల్లో యువతకు శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారు. అలాగే, విపత్తు నిర్వహణలో ఆర్మీ పాత్రపైనా సీఎం చర్చించారు. రాష్ట్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్లు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస చర్యల్లో ఆర్మీ యంత్రాంగం మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరారు. తెలంగాణలో విపత్తు పరిస్థితుల్లో ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని స్థానిక ఆర్మీ అధికారులను ఆదేశిస్తామని లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ తెలిపారు. సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ కొనియాడారు. హైదరాబాద్ నగరాన్ని రక్షించడానికి, కాలుష్యాన్ని తగ్గించడానికి, చారిత్రక వైభవాన్ని తిరిగి తెచ్చేందుకు మూసీ నది పునరుజ్జీవనం అవసరమని పేర్కొన్నారు. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మేజర్ జనరల్ శ్రీనివాస్ రావు, ఇతర ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మాజీ జడ్జి యశ్వంత్ వర్మను దోషిగా తేల్చిన కమిటీ

**న్యూఢిల్లీ,ఆగస్ట్12 (సింగిడి):**



ఇంట్లో భారీగా నోట్ల కట్టలు లభించిన కేసులో ఢిల్లీ హైకోర్టు మాజీ జడ్జి యశ్వంత్ వర్మ దోషిగా తేలారు. అతడిపై మోపిన అభియోగాలు అన్నీ నిజమేనని లోకసేభ ప్యానెల్ నిర్ధరించింది. అయితే, ఈ విషయంలో అతడిపై ఏ చర్యలు తీసుకుంటారనే విషయంలో ఇంకా స్పష్టత లేదు. ఢిల్లీ హైకోర్టు మాజీ జడ్జి, రిటైర్డ్ జస్టిస్ యశ్వంత్ వర్మ ఢిల్లీలోని 30 తుగ్లక రోడ్డులోని ప్రభుత్వ భవనాల్లో నివాసం ఉంటున్నాడు. గత ఏడాది మార్చి 14-15 తేదీల మధ్య అతడి ఇంట్లో అగ్నిప్రమాదం జరిగింది. దీంతో అగ్నిమాపక సిబ్బంది అక్కడికి వెళ్లి మంటలను ఆర్పేశారు. ఈ ఘటనకు సంబంధించి అప్పట్లో కొన్ని ఫొటోలు బయటపడ్డాయి. సంచలన విషయాలు వెలుగు చూశాయి. అగ్నిప్రమాదం జరిగిన యశ్వంత్ వర్మ ఇంట్లో భారీగా నోట్ల కట్టలున్నాయి. ఇంటి స్టోర్ రూమ్‌లో ఈ నోట్ల కట్టలు చాలా వరకు కాలిపోయాయి. కొన్ని ధ్వంసమయ్యాయి. అవన్నీ రూ.500 నోట్ల కట్టలే. ఈ అంశం వివాదాస్పదం కావడంతో పోలీసులు, ఇతర అధికారులు ఆ ఇంటికి వెళ్లి ఆ ప్రదేశాన్ని సీజ్ చేశారు. అప్పటికే ఇంట్లోని సాక్షాలు తారుమారు అయ్యాయి. ఫొటోల్లో కనిపించిన కరెన్సీ నోట్లు ఆ సమయానికి అక్కడ లేవు. మొదట ఈ నోట్ల కట్టలకు, తనకు సంబంధం లేదని యశ్వంత్ వర్మ చెప్పాడు. అసలు, ఈ నోట్లు తన ఇంటికి సంబంధం లేదని చెప్పాడు. అయితే, ఒక రిటైర్డ్ జడ్జి ఇంట్లో భారీగా నోట్ల కట్టలు కనిపించడం సంచలనంగా మారింది. జడ్జిల అవినీతి అంశం తెరమీదకు వచ్చింది. దీంతో ఈ అంశంపై పెద్ద దుమారం రేగింది. చివరకు దీనిపై పార్లమెంట్ స్పందించింది. ఈ అంశంపై విచారణ జరిపేందుకు లోకసేభ స్పీకర్ ఓం బిర్లా ఒక ప్యానెల్ ఏర్పాటు చేశారు. ఈ ప్యానెల్.. ఈ అంశంపై విచారణ జరిపింది. ఈ విచారణ తర్వాత అతడిని ప్యానెల్ దోషిగా గుర్తించింది. ఇందుకు ప్రధాన కారణాలు ఇవి. ఆ డబ్బు ఎక్కడి నుంచి వచ్చింది.. అది ఎవరిది.. ఆ డబ్బు ఎంత ఉంటుంది.. వంటి వివరాలపై యశ్వంత్ వర్మ సరైన సమాధానం చెప్పలేకపోయారు. ఆ డబ్బు ఎక్కడినుంచి వచ్చిందో తనకు తెలియదన్నాడు. ఇతరులు తన ఇంటిని అక్రమంగా వాడుకునే అవకాశం ఉందని, ఎవరో తనకు తెలియకుండా డబ్బు తన ఇంట్లో పెట్టారని వర్మ చెప్పాడు. తనపై కుట్ర చేసి ఎవరో ఆ నోట్లు తన ఇంట్లో పెట్టారని చెప్పాడు. అయితే, ఇందుకు తగ్గ సాక్షాల్ని ఆయన చూపించలేకపోయారు. ఆయన చెప్పిన సమాధానాలు నమ్మలేని విధంగా ఉన్నాయి. విచారణ ప్యానెల్ కూడా ఆ ఇంట్లోకి బయటి వ్యక్తులు వచ్చి, అంత డబ్బు ఉంచినట్లు ఆధారాలు లేవని తేల్చారు. మరోవైపు కాలిపోయిన నోట్లు తర్వాత కనిపించకపోవడంపై కూడా వర్మ సరైన సమాధానం చెప్పలేకపోయారు. ఈ అంశంలో యశ్వంత్ వర్మను లోకసేభ ప్యానెల్ దోషిగా తేల్చింది. వర్మ దోషిగా తేలిన నేపథ్యంలో అతడిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో అన్నది ఆసక్తిగా మారింది.

## బీచ్‌శాండ్ మినరల్స్‌కు మరింత ప్రాధాన్యం

ఇందుకు అవసరమైన అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. శ్రీకాకుళం జిల్లాలో రూ.16 వేల కోట్ల పెట్టుబడితో అదానీ గ్రూప్ టైటానియం ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. బీచ్ శాండ్ మైనింగ్ ద్వారా ఏయే ఉత్పత్తులు వస్తాయో.. వాటిని ఏయే రంగాల్లో వినియోగిస్తారని సీఎం చంద్రబాబు ఆదానీ సంస్థ ప్రతినిధులను అడిగారు. వాటికి ఉన్న డిమాండ్ ఆధారంగా ఆయా అంశాల గురించి అదానీ ప్రతినిధుల బృందం సీఎంకు వివరించింది.

# డిఫాల్టర్ మిల్లర్ల నుంచి బకాయిల వసూళ్లు



బకాయిల వసూళ్లకు ఒక విధానాన్ని రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. కేబినెట్ సబ్‌కమిటీలో దీనిపైన చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. బకాయిల వసూళ్లే ప్రధాన లక్ష్యంగా చర్యలు ఉండాలని మార్గనిర్దేశంచేశారు. మిల్లర్ల బ్లాక మెయిల్‌ను సహించనని హెచ్చరించారు. బుధవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో సివిల్ సప్లయిస్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ స్టీఫెన్ రవీంద్ర, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. మార్కెట్‌లో ఉన్న గోదాములను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశిరచారు. అవసరమైతే మిల్లింగ్ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తామని స్పష్టం చేశారు. ఐదు నియోజకవర్గాల్లో మహిళా సంఘాలకు 50 నుంచి 100 ఎకరాల్లో గోదాంల నిర్మాణం కోసం పైలట్ ప్రాజెక్ట చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం ఎక్కువ దిగుబడి అయ్యే ప్రాంతాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయాలని సూచించారు. గోదాంల నిర్మాణంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధులను వినియోగించుకోవాలని మార్గనిర్దేశం చేశారు. ప్రతి జిల్లాకు ఓ నోడల్ అధికారిని నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## ఎన్డీఎస్ఏ సూచనలు మేరకు నడుచుకోండి

ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి మార్గనిర్దేశర చేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో ఎన్డీఎస్ఏ సూచనలు పాటించాలని సీఎం ఆదేశించారు. మేడిగడ్డతో పాటు సుందిళ్లలోనూ లోపాలు ఉన్నట్లు గుర్తించామని వెల్లడించారు. దేవాదుల నుంచి 9 పంపులతో ఎత్తిపోతల చేపట్టామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల్లో చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఎం ఆదేశించారు. ప్రాజెక్టుల కింద పెండింగ్‌లో ఉన్న పరిహారం, పునరావాస చెల్లింపులు వేగవంతం చేయాలని సూచించారు. ముంపు గ్రామాలపై అధికారులు క్షేత్రస్థాయి వాస్తవ నివేదిక ఇవ్వాలని నిర్దేశిరచారు. తక్షణ ప్రభావం పడే గ్రామాలకు వెంటనే పరిహారం చెల్లించాలని ఆదేశించారు. ఈ పరిహారం పూర్తయితే బస్వాపూర్, గౌరవెల్లి ప్రాజెక్టుల్లో నీరు నింపే అవకాశం ఉందని వివరించారు. గట్టు, గూడెందొడ్డి ఎత్తిపోతల సామర్థ్యం పెంపుపై సమగ్ర అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. గూడెందొడ్డి పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుకు కన్‌స్టలెంట్‌ను నియమిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ప్రతిపక్ష హోదా కోరుకుంటే రాదు

**అమరావతి,ఆగస్ట్12 (సింగిడి):**
ప్రతిపక్షం అనేది ఒక హోదా..., అది సరిపడా సంఖ్యాబలం ఉంటేనే దక్కుతుందని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. అది కోరుకుంటే వచ్చేది కాదని అన్నారు. పరోక్షంగా వైసిపి డిమాండ్‌పై స్పీకర్ స్పందించారు. స్వాతంత్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అసెంబ్లీ ప్రాంగణంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ మేరకు ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించే ఈ కార్యక్రమాల్లో విద్యార్థులతో పాటు ఎవరైనా పాల్గొనవచ్చన్నారు. సాయంత్రం పూట ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. స్వాతంత్య ఉద్యమ ఘట్టాలను ప్రదర్శిస్తామన్నారు. పోలీసు బ్యాండ్‌తో పాటు సంస్కృతిక కార్యక్రమాలను.. ఆ రెండు రోజుల పాటు అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహిస్తామని అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. వైకాపా ఎమ్మెల్యేలు సభకు హాజరు కావడం లేదని.. అలాంటి వారికి జీతాలు ఎందుకు ఇవ్వాలని అయ్యన్నపాత్రుడు ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన ఎమ్మెల్యేలు శాసనసభకు హాజరుకాకపోవడమేంటన్నారు. సభకు రాని వారికి వేతనాలు ఇవ్వకూడదని.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. దీనిపై పార్లమెంట్‌లో చర్చ జరిగి చట్టం తీసుకురావాలని అయ్యన్నపాత్రుడు అభిప్రాయపడ్డారు. సభకు రానివాళ్లు ఎమ్మెల్యేలుగా ఎందుకున్నారుకొందరు సభ్యుల దొంగ సంతకాలను అరికట్టేందుకే ఫేస్ రికగ్నిషన్ పెట్టాం. 6 నెలల పాటు సభకు రాకుంటే అనర్హత వేటు వేసే అంశం చర్చల స్థాయిలో ఉంది.

## తెలంగాణ పేదలకు ఇళ్ల సౌకర్యం పెంచండి

న్యూఢిల్లీ,ఆగస్ట12 (సింగిడి): ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ కింద తెలంగాణ రాష్ట్రానికి సమగ్ర ప్రాతిపదికన ఒకేసారి 11,56,915 ఇళ్లను కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను పొంగులేటి కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. గతంలో ముఖ్యమంత్రి . రేవంత్‌రెడ్డి రాసిన లేఖను ఈ సందర్భంగా పొంగులేటి గుర్తుచేశారు. రాష్ట్రంలో ఇళ్ల కేటాయింపు పక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.
రాష్ట్రవ్యాప్తంగా 'ఆవాస్ ప్లస్ 2024' యాప్ ద్వారా అత్యంత పారదర్శకంగా ఇంటింటి సర్వే నిర్వహించామని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ సర్వేలో 11.56 లక్షలకు పైగా గ్రామీణ పేద కుటుంబాలు ఇళ్లకు అర్హులుగా తేలాయని తెలిపారు. వీటికి సంబంధించి సూపర్ చెక, అనర్హుల తొలగింపు పక్రియలన్నీ ఏడాది క్రితమే పూర్తయినప్పటికీ, కేంద్రం నుంచి లక్ష్యాల ప్రకటనలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. తెలంగాణలో గత 12 ఏళ్లుగా పేదలకు ఇళ్ల నిర్మాణం నిలిచిపోయి తీవ్రమైన డిమాండ్ ఉందని తెలిపారు. ఒకేసారి ఈ ఇళ్లన్నింటినీ మంజూరు చేయాలని కోరారు. కేంద్ర వాటా, సాధారణ రాష్ట్ర వాటాతో సంబంధం లేకుండా ప్రతి పేద కుటుంబం ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇందుకు అవసరమైన నిధులను ఇప్పటికే రాష్ట్ర బ్జడెట్‌లో కేటాయించినట్లు స్పష్టం చేశారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను తెలంగాణలో పర్యటించాలని పొంగులేటి సాదరంగా ఆహ్వానించారు. స్వయంగా రాష్ట్రానికి వచ్చి ఖఓంజ-ఉ 2.0 కింద ఇళ్ల కేటాయింపును ప్రకటిస్తే, తెలంగాణలోని గ్రామీణ పేదలకు కొండంత అండగా నిలుస్తుందని చెప్పుకొచ్చారు. అది చరిత్రాత్మక ఘట్టంగా మారుతుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ తెలంగాణలో పర్యటించేందుకు అంగీకరించారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, సురేశ్ షెట్కార్, రామసహాయం రఘురాం రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్‌తో పాటు తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ. గౌతమ్ తదితరులు ఉన్నారు రాష్ట్రవ్యాప్తంగా 'ఆవాస్ ప్లస్2024' యాప్ ద్వారా అత్యంత పారదర్శకంగా ఇంటింటి సర్వే నిర్వహించామని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ సర్వేలో 11.56 లక్షలకు పైగా గ్రామీణ పేద కుటుంబాలు ఇళ్లకు అర్హులుగా తేలాయని తెలిపారు. వీటికి సంబంధించి సూపర్ చెక, అనర్హుల తొలగింపు పక్రియలన్నీ ఏడాది క్రితమే పూర్తయినప్పటికీ, కేంద్రం నుంచి లక్ష్యాల ప్రకటనలో జాప్యం జరుగుతోందన్నారు. తెలంగాణలో గత 12 ఏళ్లుగా పేదలకు ఇళ్ల నిర్మాణం నిలిచిపోయి తీవ్రమైన డిమాండ్ పేరుకుపోయినందున, ఒకేసారి ఈ ఇళ్లన్నింటినీ మంజూరు చేయాలని కోరారు. ఇకపోతే కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను తెలంగాణలో పర్యటించాల్సిందిగా పొంగులేటి సాదరంగా ఆహ్వానించారు. స్వయంగా ఇళ్ల కేటాయింపును ప్రకటిస్తే, తెలంగాణలోని గ్రామీణ పేదలకు కొండంత అండగా నిలుస్తుందని, అది చారిత్రాత్మక ఘట్టంగా మారుతుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, తెలంగాణలో పర్యటించేందుకు అంగీకరించారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, సురేష్ షెట్కార్, రామసహాయం రఘురాం రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్‌తో పాటు తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ. గౌతమ్ తదితరులు ఉన్నారు.

## షార్ట్‌కట్ కోసం వెంపర్లాడితే నష్టపోతాం

### అర్థవంతమైన మార్గంలో సాగితేనే మంచిది

### జెన్‌జిలకు మోడీ పరోక్ష హెచ్చరికలు

**న్యూఢిల్లీ,ఆగస్ట్12 (సింగిడి):**
ప్రధాని నరేంద్ర మోదీ జెన్‌జీ యువతకు కీలక సూచన చేశారు. షార్ట్‌కట్ కోసం వెంపర్లాడితే నష్టపోయే ప్రమాదమే ఎక్కువని ప్రధాని హెచ్చరించారు. జీవితంలో ముందుకుసాగే క్రమంలో అర్థవంతమైన మార్గాలను ఎంచుకోవాలని హితవు పలికారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆత్మకథ పుస్తకం విడుదల సందర్భంగా ఆయన మాట్లాడారు. కొందరు వ్యక్తులు వేగంగా గమ్యాన్ని చేరుకునేందుకు ఫుట్‌బ్రిడ్జిలను వాడకుండా రైల్వే ట్రాకలేను దాటుతుంటారని మోదీ గుర్తుచేశారు. అలాంటి వారికోసమే రైల్వే స్టేషన్లలో బోర్డులపై ప్రదర్శించే హెచ్చరికలు జీవిత పాఠాలను నేర్పుతాయన్నారు. మన ఆలోచనలపై ప్రభావం చూపించే ఇన్‌ఫ్లుయెన్సర్లు, రీల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలి. మీరు ముందుకు వెళ్లే మార్గం కావాలనుకుంటే.. మీరు ఆరాధించే వ్యక్తుల ఆత్మకథ చదవండని సూచించారు. ఇటీవల కాలంలో మోదీ జెన్‌జీ యువతతో కనెక్ట అయ్యేలా తన సోషల్ మీడియా యాక్టివిటీలో మార్పులు చేసుకుంటున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో సెల్ఫీ వీడియోలను పోస్టు చేస్తున్నారు. యువత వాడే భాషను ఉపయోగిస్తున్నారు. అదే సమయంలో రీల్స్‌కే పరిమితం కాకుండా కెరీర్‌పైనా దృష్టిపెట్టాలని సూచించారు. ఇదిలా ఉంటే.. కోవింద్ రాసిన పుస్తకావిష్కరణ కార్యక్రమం ఢిల్లీలో జరిగింది.

## టాటా సన్స్ ఛైర్మన్ పదవికి చంద్రశేఖరన్ రాజీనామా

### ఆరు నెలల ముందే తప్పుకున్న చంద్రశేఖరన్

**న్యూఢిల్లీ,ఆగస్ట్12 (సింగిడి):**
టాటా సన్స్ ఛైర్మన్ పదవికి ఎన్ చంద్రశేఖరన్ రాజీనామా చేశారు. ఈ సంస్థ ఛైర్మన్ పదవిని తాను మరోసారి కోరుకోవడం లేదని స్పష్టం చేశారు. ఆగస్టు 18వ తేదీన ఆ సంస్థ సర్వసభ్య సమావేశం జరగనుంది. అందుకు కొద్ది రోజుల ముందు చంద్రశేఖరన్ రాజీనామా చేయడం ప్రాముఖ్యత సంతరించుకుంది. టాటా గ్రూప్‌లో తాను 40 ఏళ్ల పాటు వృత్తి జీవితాన్ని పూర్తి చేసుకున్నానని తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక సంస్థకు సేవలందించడం ద్వారా సంతృప్తికరమైన అవకాశం లభించిందన్నారు. అందుకు కృతజ్ఞతలు తెలిపారు. గత దశాబ్ద కాలంగా టాటా సన్స్‌కు నాయకత్వం వహించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని చంద్రశేఖరన్ పేర్కొన్నారు. ఇది అపారమైన బాధ్యత అని అభివర్ణించారు. వారసత్వంపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా టాటా బోర్డుకు ఆయన విజ్ఞప్తి చేశారు. 2027, ఫిబ్రవరి 20వ తేదీ వరకు ఆయన పదవి కాలం ఉంది. కానీ కొన్ని నెలల మందే ఛైర్మన్ పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాతో టాటా సంస్థ షేర్లు దాదాపు 5 శాతం మేర పడిపోయాయి.
గతంలో చంద్రశేఖరన్ టీసీఎస్ చీఫ్ ఎగ్జిక్యూటీవ్‌గా పని చేశారు. 2017లో టాటా సన్స్ ఛైర్మన్‌గా చంద్రశేఖరన్ నియమితులయ్యారు. నాటి నుంచి ఆయన అదే పదవిలో కొనసాగుతున్నారు. అయితే ఈ సంస్థ ఛైర్మన్‌గా చంద్రశేఖరన్‌ను మళ్లీ నియమించడంపై టాటా సన్స్, టాటా ట్రస్ట్ మధ్య వివాదం నెలకొన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఆయన రాజీనామా చేశారని తెలుస్తోంది. టాటా గ్రూప్ సంస్థలో స్టీల్, మోటర్స్, టీసీఎస్, ఇండియన్ హోటల్స్ ఉన్నాయి. ఎన్ చంద్రశేఖరన్ ఇప్పటి వరకు వీటికి ఛైర్మన్‌గా వ్యవహరించారు.

### రాజకీయ కక్షల కోసం
## సామాన్యుడిని చంపేస్తారా

పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉం<టామని హామీనిచ్చారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ చిన్నారి పేరు ప్రసన్న. ఐదో తరగతి చదువుతోంది. క్షుద్ర రాజకీయాలు, చిల్లర రాజకీయాల వల్ల ఈ పాప తండ్రిని కోల్పోయింది. ఎందుకు ఆమె తండ్రి చనిపోయాడు.. ఏదైనా చేసి రాజకీయ లబ్ది పొందాలే. అవసరమైతే మనుషుల ప్రాణాలు తీసైనా సరే.. చంపేసి అయినా సరే రాజకీయంగా బద్నాం చేయాలే.. అనే ఒకే ఒక చిల్లర ప్రయత్నంలోవెంగళ వెంకటేశం మన మధ్యలో లేకుండా పోయారు. వాళ్ల భార్య, పాప, తల్లిని అనాథలను చేసి ఆయన పోయారు. రాష్ట్ర రాజకీయాల్లో 20 ఏండ్లుగా నేను కూడా ఉన్నా. ఇంకా చాలా పెద్దలు ఇక్కడ సీనియర్లు కూడా ఉన్నారు. నేను ఎన్నడూ ఇంత దిగజారుడు రాజకీయం, ఇంత దరిద్రపుగొట్టు రాజకీయం జీవితంలో కూడా చూడలేదన్నారు. మా నాన్న రాలేదు.. మూడు రోజులు నేను తినలేదు అని ఆ పాప ఏడస్తూ చెప్తుంటే మనసున్న మనిషి కళ్లల్లో నీళ్లు తిరగక మానవు. గుండె ద్రవించక మానదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. మమ్మల్ని రాజకీయంగా ఎదుర్కోవాలి అనుకుంటే ఎన్నికల్లో తలపడొచ్చు లేదా నాయకులతో విమర్శలు చేయొచ్చు. మీరు ఇప్పటికే చేస్తున్నట్టుగా కేసులుపెట్టొచ్చు.. వేధించొచ్చు. కానీ మధ్యలో సామాన్యులను సమిధలుగా చేసి, బలిపశువులను చేసి వాళ్ల జీవితాలను ఆగం చేస్తే ఏమొస్తదని కాంగ్రెస్ పార్టీ నాయకులను అడుగుతున్నా. చనిపోయింది వెంకటేశం.. అరెస్ట్ చేసింది చోటామోటా కాంగ్రెస్ నాయకులను. కానీ ఆ చోటమోటా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేవలం పాత్రదారులు మాత్రమే. అసలు సూత్రదారులు పెద్దవాళ్లు వెనకాల ఉన్నరు.. తప్పించుకున్నారు. కానీ మేం వదిలిపెట్టం. వెంకటేశం భార్య మమ్మల్ని అడిగింది. అన్నా న్యాయం జరిగేదాకా మాతో ఉండండి అని అడిగింది. ఇల్లుతో ఇబ్బందికరంగా ఉంది. కొత్త ఇల్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ నాయకుల దగ్గరకుపోతే దాని కోసం నెలరోజులుగా తిప్పించుకుని ఇవాళ ఈ పరిస్థితి తెచ్చారని కేటీఆర్ మండిపడ్డారు. అందుకే నేనిప్పుడే కలెక్టర్‌తో మాట్లాడి చెప్పిన.. మీరు ఇల్లు ఇస్తరా.. ఇవ్వండి లేదా మా పార్టీ తరపున మేం ఇల్లు కట్టిస్తమనిచెప్పినం. ఇప్పుడు ఆ పాపకు 11 ఏండ్లు. ఆమె పేరు మీద రూ.3 లక్షలు ఫిక్సడ్ డిపాజిట్ చేసినం. ఆమె 18 ఏండ్లు నిండి మేజర్ అయిన తర్వాత మెచ్యూర్ అయ్యేలా డిపాజిట్ కూడా చేశాం. ఆ పాప పదోతరగతి దాకా నేనే చదివిపిస్తానని చెప్పా. చంపి ఆత్మహత్యగా చిత్రీకరించాలనేచిల్లర ప్రయత్నం స్థానిక సిరిసిల్ల కాంగ్రెస్ నాయకత్వం చేసిందో ఇదిఎన్నటికీ కూడా క్షమించరాని నేరం. సభ్య సమాజం కూడా అసహ్యించుకునే దుర్మార్గమైన పరిస్థితని అన్నారు. దయచేసి ఈ కుటుంబానికి న్యాయంచేయాలని పోలీస్ అధికారులను కోరుతున్నానని అన్నారు. ప్రజాప్రతినిధిగా డిమాండ్ చేస్తున్నా. వదిలిపెట్టమని కేటీఆర్ హెచ్చరించారు.

### జీఆర్ఎంబి ఎజెండాపై
## తెలంగాణ అభ్యంతరం

సమ్మక్క బ్యారేజీకి అనుమతులు నిలిపివేయాలనే అంశాన్ని తొలగించాలని కోరింది. తెలంగాణ ప్రాజెక్టుల టిఎసి అనుమతుల వివరాల అంశం కూడా వద్దని తెలిపింది. సిడబ్ల్యూసి తదితర సంస్థలు ఇచ్చిన అనుమతుల సమీక్ష అంశంపైనా ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ అంశాలపై ఇప్పటికే జీఆర్ఎంబీలో విస్తృతంగా చర్చించామని వెల్లడించింది. గతంలో ఏపీ అభ్యంతరాలను సిడబ్ల్యూసి పరిశీలించి తిరస్కరించిందని తెలంగాణ సర్కార్ వాదించింది. సిడబ్ల్యూసి అవార్డు, మార్గదర్శకాల ప్రకారమే ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చినట్లు స్పష్టం చేసింది. మూడు అంశాలను అజెండా నుంచి డ్రాప్ చేయాలని జీఆర్ఎంబీకి తెలంగాణ సర్కార్ లేఖ రాసింది. సవరించిన అజెండా విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఇదిలావుంటే ఈ ఎజెండాపై వారం క్రితమే మాజీమంత్రి హరీష్ రావు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. అజెండా అంశాలను ఎలా అంగీకరిస్తారని ప్రశ్నించారు.

# నీటివాటాలపై రాజీపడే ప్రసక్తి లేదు

బుధవారం గాంధీ భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. జీఆర్ఎంబీ సమావేశానికి హాజరవుతామని తెలిపారు. నీటీ వాటాపై బలంగా కొట్లాడుతామని పేర్కొన్నారు. అసత్యాలతో ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారంటూ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై మండిపడ్డారు. కేసీఆర్ ఫాం హౌస్‌లో పండిన వరికి వచ్చిన ధర ఎంతో చెప్పాలంటూ కేటీఆర్‌ను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. తాము కోటిన్నర రూపాయిలకు ఇచ్చిన భూమిని బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 90 లక్షలకే ఇచ్చిందని గుర్తు చేశారు. నిబంధనల మేరకే భూ కేటాయింపులు జరిగాయని ఆయన వివరించారు. 5 ఎకరాల భూమిని రూ.7.5 కోట్లకు ఇచ్చామని చెప్పారు. కేటీఆర్ చెబుతున్న రూ. 200 కోట్లు ఎక్కడివో చెప్పాలని నిలదీశారు. హిల్ట్ పాలసీ వల్ల హైదరాబాద్ ప్రజలకు మేలు జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పారిశ్రామిక వేత్తలను భయపెట్టడం కేటీఆర్‌కు మంచిది కాదని అన్నారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడం సరైనది కాదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడికి హితవు పలికారు. రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎకరా భూమిని రూ.90 లక్షలకే కేటాయించారని, తమ ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఎకరా కోటిన్నర లెక్కన కేటాయించినట్లు స్పష్టం చేశారు. ఐదు ఎకరాల భూమిని రూ.7.5 కోట్లకు ఇచ్చామని చెప్పిన శ్రీధర్‌బాబు.. కేటీఆర్ చెబుతున్న రూ.200 కోట్ల లెక్కలు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. అసత్య ప్రచారంతో ప్రజలను పక్కదోవ పట్టించొద్దని కేటీఆర్‌కు మంత్రి సూచించారు. హిల్ట్ పాలసీతో హైదరాబాద్ ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని.. పారిశ్రామికవేత్త లను భయపెట్టడం, తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని హితవు పలికారు. నీటీ వాటాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని మంత్రి స్పష్టం చేశారు. జీఆర్ఎంబీ సమావేశానికి హాజరై తెలంగాణకు రావాల్సిన నీటి వాటాల కోసం బలంగా వాదిస్తామని శ్రీధర్‌బాబు వెల్లడించారు. తమపై ఉన్న కోపాన్ని తెలంగాణ ప్రజలపై చూపవద్దని ఆయనకు సూచించారు. బీఆర్ఎస్ గోబెల్స్ ప్రచారాన్ని ప్రజలు నమ్మలేద పేర్కొన్నారు. అందుకే ఎంపీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించారని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.



# సీఎం సభకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- ఎస్పీ, అడిషనల్ ఎస్పీలతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**సంగారెడ్డిబ్యూరో, ఆగస్టు 12 (సింగిడి):** సంగారెడ్డి జిల్లాలో ఈ నెల 15న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిం చనున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి పాల్గొనే బహిరంగ సభకు పటిష్టమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశిం చారు. సీఎం పర్యటన నేపథ్యంలో బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి కలెక్టర్ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. సీఎం పర్యటన రూట్ మ్యాప్, భద్రతా ఏర్పాట్లు, హెలిప్యాడ్, సభా వేదిక, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సీఎం పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళి కతో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. హెలిప్యాడ్ నుంచి సీఎం ప్రయాణించే మార్గం, సభా వేదిక, ప్రజల రాకపోకలు, వాహనాల పార్కింగ్, రహదారులు, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. స్థానిక అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించనున్న బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సంబంధిత అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పటిష్టమైన భద్రతా ప్రణాళికను అమలు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్, సీఎం రూట్, సభా ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర ప్రాంతాల్లో భద్రతా చర్యలను సమన్వయంతో చేపట్టాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డితో కలిసి ప్రతిపాదిత హెలిప్యాడ్, సభా వేదిక, వాహనాల పార్కింగ్ ప్రాంతాలు, రాకపోకల మార్గాలు, భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, పోలీసు అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రుద్ర కన్స్ట్రక్షన్స్‌పై సమగ్ర విచారణ జరపాలి

**కొనుగోలుదారులు నష్టపోకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి**

**అధికారులకు ఫిర్యాదు చేసిన ఆకుల సతీష్**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 12 (సింగిడి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మండలంలో డి. పోచంపల్లి, బౌరంపేట ప్రాంతాల్లోని రుద్ర కన్స్ట్రక్షన్స్, రుద్ర అశోక, జేఎన్ఎస్ కన్స్ట్రక్షన్స్ ప్రాజెక్టులపై సమగ్ర విచారణ జరిపి కొనుగోలుదారులు నష్టపో కుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికా రులకు పాకుల సతీష్ ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూములు, మున్సిపల్ చెందిన ఎమినిటీస్ భూములు, చెరువు శికం భూముల వినియోగం, నిర్మాణ అనుమతులు, డ్రైనేజీ మళ్లింపు తదితర అంశాలపై పూర్తి ఆధారాలతో దుండిగల్ తహసీల్దార్, డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆకుల సతీష్ తెలిపారు. డొమ్మర పోచంపల్లిలోని రుద్ర రాయల్ విలేజ్–2కు సంబంధించిన సర్వే నంబర్లు 294/పి , 295/పి , 296/పి , 620/పి లోని ప్రాజెక్టు, అప్రోచ్ రోడ్డు, ఎంట్రన్స్ గేట్, ఆర్చ్ దుండిగల్ మున్సిపాలిటీకి గిఫ్ట్ రెడీ చేసిన ఎమినిటీస్ భూమిపై ఉన్నాయో అధికారులు భౌతిక సర్వే ద్వారా నిర్ధారించాలని కోరారు. సర్వే నంబర్లు 615--621లోని అమెనిటీ భూములపై గిఫ్ట్ డిడి డాక్యుమెంట్ నెంబర్ 3200/2022–౹ూ–౹ూ1521 ఆధారంగా విచారణ జరపాలని ఫిర్యాదులో సూచించారు. మున్సిపల్ భూమి ఆక్రమించుకొని అప్రోచ్ రోడ్డుగా చూపించు కొని అక్రమ అనుమతులు, అక్రమ ఆర్చి నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని, సర్వే నంబర్ 291 ప్రభుత్వ భూమి, శేరోశికం ఆక్రమణ భూమి వర్గీకరణ, వినియోగాన్ని నిర్ధారించాలని విజ్ఞప్తి చేశారు. గంగాదేవుని చెరువులోకి డ్రైనేజీ,మురుగు నీరు మళ్లిస్తున్నా రనే ఆరోపణలపై ఇరిగేషన్ శాఖతో సాంకేతిక విచారణ చేపట్టాలని కోరారు. బౌరంపేటలోని సర్వే నంబర్లు 146, 147లో రుద్ర/జె ఎన్ ఎస్ /అశోక కన్స్ట్రక్షన్ పేరుతో నిర్మాణం నందు 166/1కు సంబంధించి ప్రభుత్వ భూమి ఆక్రమణ వినియోగం, రోడ్లు, కాంపౌండ్ వాల్స్, షెడ్లు, విల్లా నిర్మాణాలు అనుమతులపై సమగ్ర విచారణ జరపాలని తెలిపారు. రెండంతస్తుల నిర్మాణం ఎలాంటి మున్సిపల్ హెచ్ఎండిఏ, రేరా అనుమతులు లేకుండానే జరుగుతున్న రెవెన్యూ మున్సిపల్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, గతంలోనే ఈ ప్రాజెక్టు రోడ్డు గురించి వివాదా స్పదమైన అనుమతులు లేని నిర్మాణంపై ప్రస్తుతము అధికారులు చర్యలు తీసుకోకుండా ప్రత్యక్షంగా పరోక్షంగా సహకారం పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఈ రెండు ప్రాజెక్టులపై రెవెన్యూ, జిహెచ్ఎంసి, మున్సిపల్, ఇరిగేషన్, హెచ్ ఎండిఏ, రేరా శాఖలతో సంయుక్త సర్వే నిర్వహించి భూముల యాజమాన్యం, వర్గీక రణ, హద్దులు, ఆక్రమణ, అక్రమ నిర్మాణ అనుమతులు, మంజూరైన ప్లాన్లు, చెరువు ఎఫ్ టి ఎల్ /శికం పరిధిని పరిశీలించాలని సతీష్ కోరారు. ఆరోపణలు వాస్తవమా, కాదా? అనేది విచారణలో తేల్చాలని సూచించారు. అప్పటి వరకు వివాదాస్పద భూముల్లో మరింత నిర్మాణం జరగకుండా, భవిష్యత్తులో విల్లా కొనుగోలు దారులు నష్టపోకుండా అధికారులు తక్షణ నివారణ చర్యలు తీసుకోవాలి" అని ఆకుల సతీష్ అన్నారు. ఉల్లంఘనలు నిర్ధారణ అయితే చట్టప్రకారం చర్యలు తీసుకుని, ప్రభుత్వ, మున్సిపల్, చెరువు భూములను రక్షించాలని, విచారణ నివేదికను ఫిర్యాదుదారులకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి



**వికారాబాద్, ఆగస్టు 12(సింగిడి):** జిల్లా పరిధిలోని పరిధిలోని కరన్ కోట్ పోలిస్ స్టేషన్ పరిధిలోని నారాయణపూర్ గ్రామ శివారులో పేకాటా ఆడుతున్న 8 మందిని బుధవారం అరెస్ట్ చేసి రూ. 82,770 నగదు, పేక ముక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐ పి ఎస్ ఆదేశాల మేరకు జిల్లా టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ బృందం నమ్మదగిన సమాచారం మేరకు కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నారాయణపూర్ గ్రామ శివారులో పేకాట స్థావరంపై దాడి నిర్వహించింది. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ ఆదేశాలతో నమ్మదగిన సమాచారం మేరకు నారాయణపూర్ గ్రామ శివారులో పేకాట నిర్వహిస్తున్న స్థావరంపై దాడి నిర్వహించినట్లు చెప్పారు. ఈ దాడిలో 8 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ. 82,770 నగదు మరియు పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. పట్టుబడిన వారిని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం కరణ్‌కోట్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించామని ఆయన తెలిపారు. జిల్లాలో పేకాట, జూదం ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతరం నిఘా కొనసాగుతుందని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అన్వర్ పాషా హెచ్చరించారు. పేకాటకు పాల్పడిన వారిపై కరణ్‌కోట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపెట్టనున్నట్లు చెప్పారు. టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషాను బృంద సభ్యులను జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా అభినందించారు.

## రేషన్ కార్డుల ఈ కేవైసీ ప్రక్రియ నిరంతరం కొనసాగించాలి




**వికారాబాద్, ఆగస్టు 12 (సింగిడి):** తెలంగాణ రాష్ట్రంలో వికారాబాద్ జిల్లాలో రేషన్ కార్డుల కోసం ఇ కేవైసిని పూర్తి చేయడానికి చివరి తేదీ ఆగస్టు 31గా అధికారులు నిర్ణయించారని ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగించాలని సీ పి ఐ ఎం జిల్లా కార్యదర్శి మైపాల్ కోరారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లాలో అనేక మీ సేవలు కేంద్రాలు ఉన్న కొన్నిశీటికి మాత్రమే పర్మిషన్ ఇవ్వడం సరికాదన్నారు. జిల్లా కలెక్టర్ సివిల్ సప్లయ్ అధికారులు వెంటనే స్పందించి పర్యవేక్షణ చెయ్యాలని పేద ప్రజలు చిన్న పిల్లలతో ఉదయం నుండి అర్ధరాతిరిల వరకు ఆయా కేంద్రాల వద్ద వేచి ఉంటున్నారని ఆయన చెప్పారు. జిల్లా అధికారులు ప్రభుత్వం చర్యలు చేపట్టి, జిల్లాలో 20 మండలాల్లో ఉన్న మీ సేవ కేంద్రాలకు అనుమతి ఇవ్వాలని అనేక సార్లు జిల్లా కలెక్టర్ కు సంబంధిత అధికారులకు కోరినా స్పందన లేదని అన్నారు. ఎమ్మెల్యేలు, జిల్లా, మండల ఆదికారులు స్పందించాలని కోరారు. చివరి తేదీ అనేది తొలగించాలన్నారు.

## పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలి : యు ఎస్ పి సి



**సిద్ధిపేట బ్యూరో, ఆగస్ట్ 12(సింగిడి):** ఉపాధ్యాయ సంఘాల పోరాటం కమిటీ (యు. ఎస్. పి. సి )ఆధ్వర్యంలో దశల వారి పోరాట కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున అక్బర్పేట – భూంపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా నాయకులు ర్యాకం మల్లేశం, గూడూరి శివాజీ తహశీల్దార్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు . పెండింగ్ లో ఉన్న 6 డి ఏ లను మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఉన్న సౌకర్యాలను కేజీబీవీ పాఠశాలల ఉపాధ్యాయులకు కూడా కల్పించాలని అన్నారు. 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ వర్తింపచేయాలని సి పి ఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలిపారు.

## 52.8 కిలోల ఎండు గంజాయి పట్టివేత



**వికారాబాద్, ఆగస్టు 12 (సింగిడి):** రైలు ద్వారా తీసుకువచ్చిన ముగ్గురు కొరియర్లు నాలుగు సూట్ కేసుల్లో 36 పాకెట్ల గంజాయిని జిల్లా పరిధిలోని తాండూర్ రైల్వేస్టేషన్ వద్ద ఎస్ టీ ఎఫ్ ఎన్ఫోర్స్మెంట్, డి టీ ఎఫ్ విభాగాల దాడిలో బుధవారం పట్టుకున్నారు. లభించిన గంజాయి 13.5 లక్షల విలువ ఉంటుందని అధికారులు నిర్ధారించారు. ఎక్సైజ్ డైరెక్టర్ మహంతి ఆదేశాల మేరకుఎక్సైజ్ ఎస్ టి ఎఫ్, ఎన్ఫోర్స్మెంట్, డిటిఎఫ్ విభాగాల దాడులు జరిపారు. ఎన్ డి పి ఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు.

# యువత చేతిలో దేశ భవిష్యత్

- మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి
- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్చెరులో ఘనంగా తిరంగా యాత్ర



**పటాన్చెరు, ఆగస్టు 12 (సింగిడి):** దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని..యువత శక్తిని సక్రమమైన మార్గంలో వినియోగించినప్పుడే దేశం మరింత అభివృద్ధి సాధిస్తుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మాదక ద్రవ్యాల మహమ్మారి యువత భవిష్యత్తును నాశనం చేస్తోందని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. దేశభక్తి, జాతీయ సమైక్యత, యువతలో చైతన్యం పెంపొందించే లక్ష్యంతో యువజన వికాస సమితి ఆధ్వర్యంలో.. పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన తిరంగా యాత్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై.. ప్రారంభించారు. జాతీయ జెండాలను చేతబూని పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత, ప్రజలు ఉత్సాహంగా యాత్రలో పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలతో పటాన్చెరు వీధులు మార్మోగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందన్నారు. విద్య, క్రీడలు, విజ్ఞానం, సాంకేతిక రంగాల్లో యువత రాణిస్తూ దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని సూచించారు.

**మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి**

డ్రగ్స్ యువత జీవితాలను చిన్నాభిన్నం చేయడంతో పాటు కుటుంబాలను, సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యం, విద్య, ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయని, నేర ప్రవృత్తి పెరిగే ప్రమాదం ఉందన్నారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి తమ జీవితాలను ఉన్నత లక్ష్యాల వైపు మలుచుకోవాలని సూచించారు. డ్రగ్స్ నియంత్రణ కేవలం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత మాత్రమే కాదని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, పోలీసు శాఖతో పాటు ప్రతి పౌరుడు బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించి డ్రగ్స్ నిర్మూలనకు సహకరించాలని కోరారు.

**దేశభక్తితో పాటు సామాజిక బాధ్యత అవసరం**

తిరంగా యాత్ర వంటి కార్యక్రమాలు యువతలో దేశభక్తిని పెంపొందించడంతో పాటు సామాజిక బాధ్యతను గుర్తు చేస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దేశ అభివృద్ధికి యువతే ప్రధాన శక్తి అని, ఆరోగ్యకరమైన, క్రమశిక్షణతో కూడిన, మాదక ద్రవ్యాలకు దూరమైన యువతతోనే బలమైన భారతదేశాన్ని నిర్మించగలమని అన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన యువజన వికాస సమితి ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్రా బిక్షపతి, వెంకటేష్, బల్వంత్, హమీద్, ధనరాజ్, షకీల్, కొండల్, టింకు, యువజన వికాస సమితి అధ్యక్షులు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి విజయ్ గౌడ్, యువత, విద్యార్థులు, వివిధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీ

**200 మంది విద్యార్థులతో భారీ త్రివర్ణ పతాకంతో ప్రదర్శన**




**కుత్బుల్లాపూర్, ఆగస్టు 12 (సింగిడి):** బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు జే.కే. శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ నగర్ నవోదయ స్కూల్ నుంచి చైతన్య స్కూల్ మీదుగా జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ వరకు సుమారు 2,000 మంది విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలతో హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అత్యంత పొడవైన జాతీయ జెండాలతో దేశభక్తిని చాటుతూ ర్యాలీ ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు అన్నద గౌడ్, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షులు గిరివర్ధన్ రెడ్డి, శ్రీ నందం దివాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విగ్నేష్ చారి, వాసు, సుధ, భరత్ సింహారెడ్డి, సురేష్ రెడ్డి, సిద్ధిరాం రెడ్డి, ఓబీసీ మోర్చా నాయకులు సతీష్ గౌడ్, విద్యాసాగర్, రమేష్, రవి యాదవ్, రమేష్‌యాదవ్, రంగ శ్రీనివాస్ గౌడ్, రాజు యాదవ్, నాగరాజు యాదవ్, జగన్మోదిరాజ్, యాదగిరి యాదవ్, జగదీశ్ కుమార్ యాదవ్, మార్చాల శ్రీనివాస్, వసుంధర, రేణుక, తేజస్విని, సబిత, సంధ్య తదితరులు పాల్గొన్నారు. హర్ ఘర్ తిరంగు జెండా కార్యక్రమంలో చైతన్య స్కూల్ కరెస్పాండెంట్ శివరాత్రి యాదగిరి, చాణిక్య స్కూల్ కరస్పాండెంట్ వనజా అశోక్, నవోదయ స్కూల్ కరస్పాండెంట్ గిరి బాలాజీ క్రాంతి హై స్కూల్ కరస్పాండెంట్ లత లకు ఈ సందర్భంగా బిజెపి నేతలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## భీంరావును పరామర్శించిన ప్రజా సంఘాల నాయకులు



**సిద్ధిపేట బ్యూరో,ఆగస్టు 12(సింగిడి):** అక్బర్పేట – భూశీపల్లి మండల పరిధిలోని భూంపల్లి గ్రామానికి చెందిన ప్రజా ఉద్యమ నాయకుడు భూంపల్లి భీంరావు కాలుకు ఆపరేషన్ అయినందున బుధవారం రోజున తన నివాసంలో పలు ప్రజాసంఘాల నాయకులు పరామర్శించారు. వైద్యులు సూచించిన మేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. మాల మహానాడు పోలిట్ బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు సిద్ధిని రాజ మల్లయ్య టిఎంఆర్పిఎస్ మెదక్ జిల్లా అధ్యక్షుడు గరుగుల శ్రీనివాస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బలిగారి కృష్ణ జిల్లా నాయకుల కొలుపుల నవీన్ అక్బర్ పేట భూంపల్లి మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి భూంపల్లి మాజీ సర్పంచ్ బోయ శ్రీనివాస్ మెదక్ జిల్లా నిజాంపేట ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు స్వామి బేగంపేట నగేష్ ప్రజా సంఘాలు ప్రజా సమికవాదులు భీంరావు అతి తొందర కోలుకోవాలని మళ్లీ ప్రజా ఉద్యమాలలో పాల్గొనాలని ఆకాంక్షించారు.

## ఉప సర్పంచ్‌ల సంఘం వికారాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షునిగా రామేశ్వర్



**వికారాబాద్, ఆగస్టు 12(సింగిడి):** వికారాబాద్ మండలం ఎర్రవల్లి గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ సిలారి రామేశ్వర్ ను వికారాబాద్ సంఘానికి గౌరవ అధ్యక్షునిగా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ గోపాల్ నియమిస్తూ బుధవారం వికారాబాద్ లో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉప సర్పంచ్ సంఘం గౌరవ అధ్యక్షుడు రామేశ్వర్ మాట్లాడుతూ జిల్లాలో ని ఉప సర్పంచ్ ల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ గోపాల్ కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా వికారాబాద్ మండలం ముఖ్య సలహా దారుని అత్వెల్లి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ సత్తయ్యను నియమించారు.

ప్రభాతనవ సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
గురువారం
13-8-2026

# ఎడిటోరియల్

Editorial

## ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో తెలుగు వారి భాగస్వామ్యం

తొమ్మిది దశాబ్దాల క్రితం 1930 ఏప్రిల్ 6 న మహాత్మా గాంధీ దండిలో ఉప్పు చట్టాలను ఉల్లంఘించి, వేలాది మందితో నిరసన తెలిపి, లక్షలాది మందిని చైతన్య పరిచిన సంఘటన. ఉప్పు పన్నును ధిక్కరిస్తూ మహాత్మా గాంధీ, 1930 మార్చి 12 నుండి 1930 ఏప్రిల్ 6 వరకు, 384 కిలోమీ టర్ల దూరం, వేలమంది సత్యాగ్రహులతో కలిసి పాదయాత్ర చేసి గుజరాత్ లోని దండి వద్ద ఉప్పు తయారు చేసి స్ఫూర్తిని కల్పించిన మరిచి పోలేని నేపథ్యం.

భారత దేశ స్వాతంత్ర్య సమర చరిత్రలో బ్రిటిషు పాలనకు వ్యతిరేకంగా జరిపిన శాసనోల్లంఘనలో భాగంగా, మహాత్మా గాంధీ నేతృత్వంలో భారత జాతీయ కాంగ్రెసు జరిపిన అహింసాయుత సత్యాగ్రహమే ఉప్పు సత్యా గ్రహం. అది మహాత్మా గాంధీచే ప్రారంభించ బడిన ఒక అహింసా ప్రచారోద్యమం. ఇది బ్రిటిష్ రాజ్ కు వ్యతిరేకంగా జరిగింది. ఉప్పుపై పన్ను చెల్లిం చేందుకు నిరాకరించి, మార్చి 12, 1930న చేప ట్టిన దండి యాత్రనే ఉప్పు సత్యాగ్రహంగా పేర్కొంటారు. సంపూర్ణ స్వరాజ్యం కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా చేపట్టిన ఉద్య మాల సారమే ఈ ఉప్పు సత్యాగ్రహం. ఈ యాత్ర సబర్మతి ఆశ్రమం నుంచి ఎనభై మందితో ప్రారంభమై గుజరాత్ లోని సముద్ర తీరంలో ఉన్న పల్లెటూరు దండి వరకూ సాగింది. కనుక దీనికి ఉప్పు సత్యాగ్రహ కార్యక్రమంగా పేర్కొంటారు. కోట్లమంది భారతీయులపై బ్రిటిష్ రాజ్ వేసే ఉప్పు పన్నుకు వ్యతిరే కించిన మౌన నిరసన కార్యక్రమం అది. దానిని దండి సత్యాగ్రహం అనీ, దండి యాత్ర అనీ, దండి మార్చ్ అనీ పిలుస్తారు.
1920 – 22 నాటి సహాయ నిరాకరణోద్యమం తరువాత ఈ మార్చ్ బ్రిటిష్ అధికారానికి అత్యంత ముఖ్యమైన వ్యవస్థీకృత సవాలు విసిరింది. 1930 జనవరి 26 న భారత జాతీయ కాంగ్రెస్ సంపూర్ణ స్వరాజ్య నినాదం ప్రకటించిన వెంటనే దండి సత్యాగ్రహం మొదలైంది. ఉప్పు పన్ను బ్రిటిష్ రాజ్ పన్ను ఆదాయంలో 8.2% వరకూ ఉంటుంది. పేద భారతీయులకు చాలా భారంగా ఉండే పన్ను ఇది. ఉప్పు తయారీనే నిరసనకు, సత్యాగ్రహానికి తాను ఎందుకు ఎంపిక చేసిందీ వివరిస్తూ గాంధీ... "గాలి, నీరూ... ఆ తరువాత బహుశా ఉప్పే జీవితానికి అత్యవసరం" అని అని పేర్కొన్నారు. ఉప్పు చట్టాలను ధిక్కరించడం ద్వారా గాంధీ శాసనోల్లంఘనను ప్రారంభిస్తారని ఫిబ్రవరి 5 న వార్తా పత్రికలు రాసాయి. ఉప్పు సత్యాగ్రహం మార్చి 12 న అహ్మదాబాదు లోని సబర్మతి ఆశ్రమంలో ప్రారంభమై ఏప్రిల్ 6 న దండిలో ముగుస్తుందని పత్రికలు పేర్కొన్నాయి.

ఉప్పు పన్నును ధిక్కరిస్తూ మహాత్మా గాంధీ,1930 మార్చి 12 నుండి 1930 ఏప్రిల్ 6 వరకు, 384 కిలోమీటర్ల దూరం, వేలమంది సత్యాగ్ర హులతో కలిసి పాదయాత్ర చేసి గుజరాత్ లోని దండి వద్ద ఉప్పు తయారు చేసారు. శాసనోల్లంఘన ఉద్యమంలో ఎక్కువ మంది పాల్గొనేలా స్ఫూర్తినిచ్చే బలమైన ప్రారంభ ఘటనగా దండి యాత్ర ఉపయోగ పడింది. మహాత్మా గాంధీ తన 79 మంది సత్యాగ్రహ వాలంటీర్లతో సబర్మతి ఆశ్రమంలో ఈ యాత్రను ప్రారంభించారు. ఈ సత్యాగ్రహం ప్రారంభానికి కొన్నిరోజులకు ముందే బ్రిటిష్ వారు గాంధీని మార్చి 5, 1930 న అరెస్టు చేశారు. ఈ సత్యాగ్రహం దాదాపు ఒక సంవత్సర కాలం నడిచింది. ఈ సత్యాగ్రహం మూలంగా దాదాపు 80,000 వేలకు పైగా భారతీయులు కారాగారాల పాలయ్యారు. లక్షల కొద్దీ భారతీయులు స్వాతంత్రో ద్యమం పట్ల ఆకర్షితుల య్యారు. దండి మార్చిలో మహాత్ముడితో పాటు 79 మంది అనుచరులు పాల్గొన్నారు. ఆంధ్ర ప్రాంతం నుంచి దండి మార్చిలో గాంధీతో పాటు నడిచిన ఏకైక తెలుగు వ్యక్తి యెర్నేని సుబ్రహ్మణ్యం. తర్వాత కాలంలో ఆయన గాంధీ సిద్ధాంతాలతో కొమరవోలులో ఒక ఆశ్రమాన్ని స్థాపించారు.

నెల్లూరులో ఉప్పు సత్యాగ్రహం నిర్వహించిన దండు నారాయణ రాజును నాటి ప్రభుత్వం అరెస్టు చేసి జైల్లో పెట్టడంతో ఆయన అక్కడే మరణించారు. ఉప్పు సత్యా గ్రహం సమయం లోనే 'కవిరాజు' త్రిపురనేని రామస్వామి చౌదరి... "వీర గంధము తెచ్చినారము వీరులెవ్వరొ తెల్పుడి" అనే గేయ కవితను రాశారు. మాక్సిం గోర్కీ రాసిన రష్యన్ నవల 'ది మదర్'ను 'అమ్మ' పేరుతో తెలుగులోకి అనువదించిన క్రొవ్విడి లింగరాజు ఈ ఉద్యమ సమయంలోనే దేశ ద్రోహం నేరంపై జైలుకెళ్లారు. బ్రహ్మ జోస్యుల సుబ్రహ్మణ్యం సీతానగర ఆశ్రమాన్ని స్థాపించారు. దీన్నే 'ఆంధ్రా దండి'గా పిలుస్తారు. ఉప్పు సత్యాగ్రహం సందర్భం లోనే కేంద్ర శాసన సభకు రామదాసు పంతులు, శాసన మండలి సభ్యత్వానికి స్వామి వెంకటాచలం రాజీనామాలు చేశారు. ఉప్పు చట్టాలను ఉల్లఘించి బులుసు సాంబమూర్తి, ఉన్నవ లక్ష్మీనారాయణ ( మాలపల్లి నవల రచయిత), ఖాసా సుబ్బారావు లాఠీ దెబ్బలు తిన్నారు.

టంగుటూరి ప్రకాశం పంతులు మద్రాసులోని తన నివాసం వేదవనంలో సత్యాగ్రహ కేంద్రాలను ఏర్పాటు చేశారు. విశాఖ పట్నంలో తెన్నేటి విశ్వనాథం, మచిలీ పట్నంలో అయ్యదేవర కాళేశ్వరరావు, రాయలసీమ పరిధిలో కల్లూరి సుబ్బారావు ఉప్పు సత్యాగ్రహానికి నాయకత్వం వహించారు. నెల్లూరులోని మైపాడు బీచ్‌లో బెజవాడ గోపాలరెడ్డి ఉప్పు తయారు చేసి ప్రజలకు అమ్మారు. అలా లక్షలాది మంది తమ సొంత ఉప్పును తయారు చేసు కున్నారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

# 'సర్' సర్జరీ.. 73 లక్షల ఓట్ల కోత..!

## ప్రజాస్వామ్య శుద్ధీకరణా? ఓటర్ల హక్కుల కత్తిరింపా?



తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య చరిత్రలోనే ఇది మునుపెన్నడూ చూడని అత్యంత భారీ,కీలకమైన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియగా నిలిచిపోనుంది. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సీ సుదర్శన్ రెడ్డి ఇటీవల వెల్లడించిన అధికారిక గణాంక వివరాలు ఒక్కసారిగా రాష్ట్ర రాజకీయ వర్గాల్లోనూ, సాధారణ ప్రజానీకంలోనూ పెను తీవ్రమైన తుఫాను రేపాయి. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 3,38,26,448 మంది నమోదు కాబడిన ఓటర్లు ఉండగా, అందులో ఏకంగా 21.70 శాతం అంటే 73,39,234 ఓట్లు గల్లంతయ్యే విపత్కర పరిస్థితి దాపరించడం తీవ్ర విస్మయానికి గురిచేస్తోంది. ఒకే దెబ్బకు రాష్ట్రంలోని ప్రతి 5 మంది పౌరుల్లో ఒకరి ఓటు హక్కు ప్రశ్నార్థకంలో పడటంతో ఈ అంశం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో కాకరేపుతోంది.

సాధారణంగా ఏదైనా ఒక రాష్ట్రంలో ప్రామాణిక జనాభా అంచనాల ఆధారంగా అర్హులైన వయోజన ఓటర్ల శాతాన్ని లెక్కిస్తుంటారు. ప్రస్తుతం కేంద్ర జనగణన ప్రాథమిక అంచనాల ప్రకారం తెలంగాణ రాష్ట్రం మొత్తం జనాభా సుమారు 3,86,00,000 నుంచి 4,35,00,000 వరకు ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అందులో ఓటు హక్కుకు అర్హులైన 18 సంవత్సరాలు నిండిన వయోజనుల జనాభాను బట్టి లెక్క చూస్తే, రాష్ట్రంలో నిజమైన వయోజనులు దాదాపు 2,60,00,000 నుంచి 2,70,00,000 వరకు మాత్రమే ఉండే అవకాశం ఉంది. అయితే, ఇప్పటివరకు మన ఎన్నికల సంఘం జాబితాలో 3,38,26,448 మంది ఓటర్ల సంఖ్య ప్రతిబింబించడం వాస్తవ జనాభా లెక్కలతో పోల్చి చూసినప్పుడు అసాధారణంగా ఉందనేది కొట్టిపారేయలేని నిజం. గత అనేక సంవత్సరాలుగా మరణించిన వారి పేర్లు సరిగ్గా తొలగించకపోవడం, ఇతర ప్రాంతాలకు లేదా విదేశాలకు వలస వెళ్లిన వారి పేర్లు పాత చిరునామాలోనే అలాగే ఉండిపోవడం, ఒకే వ్యక్తికి గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో 2 వేర్వేరు నియోజకవర్గాల్లో ఓట్లు నమోదు కావడం వంటి కారణాల వల్ల ఓటర్ల జాబితా గత కొంతకాలంగా అనవసరంగా ఉబ్బిపోయింది.
?ఈ క్రమంలోనే బోగస్ ఓట్ల ఏరివేత, జాబితా ప్రక్షాళన కోసం 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (ﺔ×=) పేరిట ప్రతీ ఇంటికీ వెళ్లి ప్రత్యక్షంగా వివరాలు సేకరించే సమగ్ర ప్రక్రియను ఎన్నికల సంఘం క్షేత్రస్థాయిలో నిర్వహించింది. అయితే ఏకంగా 73,39,234 మంది ఎన్యూమరేషన్ ఫారాలు సేకరించబడలేదని బయటకు తేలడంతో, సగం జనాభాను వ్యవస్థ మింగేసిందా అనే ఆందోళన ప్రజల్లో కలగడం సహజం. కానీ లెక్కింపు వర్గీకరణను క్షుణ్ణంగా పరిశీలిస్తే ఇవన్నీ కేవలం అక్రమ తొలగింపులు మాత్రమే కావు. వీటిలో శాశ్వతంగా వేరే ప్రాంతాలకు మారినవారు 45,18,961 మంది కాగా, ఆచూకీ లేనివారు లేదా అందుబాటులో లేనివారు 11,25,546 మంది ఉన్నారు. అలాగే మరణించిన ఓటర్లు 9,22,230 మంది, 2 చోట్ల నమోదు ఉన్న డూప్లికేట్ ఓటర్లు 6,70,203 మంది, ఇతర కారణాలతో ఉన్నవారు 1,02,294 మంది ఉన్నారు. ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల పరిధిలోనే దాదాపు 43,00,000 కంటే ఎక్కువ ఎన్యూమరేషన్ ఫారాలు పూర్తి కాకపోవడం గమనార్హం. నగరాల్లో అద్దె ఇళ్లు తరచూ మారడం లేదా బూత్ లెవెల్ అధికారులు వచ్చినప్పుడు ఇళ్ల వద్ద అందుబాటులో లేకపోవడం వల్ల ఈ సంఖ్య ఇంత భారీగా పెరిగింది.

ఈ భారీ ఓట్ల కోత అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షమైన బిఆర్ఎస్, బీజేపీ శ్రేణుల్లో తీవ్రమైన ఆందోళనను రేకెత్తించింది. తమ సాంప్రదాయ ఓటు బ్యాంక్ లేదా తమకు మద్దతుగా నిలిచే బలమైన సామాజిక వర్గాల ఓట్లు గల్లంతైతే రాబోయే స్థానిక సంస్థల, ఇతర ఎన్నికల ఫలితాలపై అది నేరుగా దెబ్బకొడుతుందనే తీవ్ర భయం రాజకీయ నాయకులను వెంటాడుతోంది. ఏ నియోజకవర్గంలో ఎవరి ఓటు ఉందో, ఎవరి ఓటు ఎగిరిపోయిందో తెలియక పార్టీల అగ్రనేతలు, క్షేత్రస్థాయి కార్యకర్తలు తీవ్ర గందరగోళంలో పడ్డారు. ముఖ్యంగా నగర ప్రాంతాల్లో ఓటర్ల సంఖ్య సగానికి పడిపోవడం అసెంబ్లీ స్థానాల పరిధిలోని రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చివేసే ప్రమాదం ఉంది. ప్రజాస్వామ్య ప్రక్రియలో అర్హులైన ఓటర్లు తమ ప్రాథమిక హక్కును కోల్పోతే అది ఎన్నికల పారదర్శకతపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది.

అయితే ఈ 73,39,234 మంది పౌరులకు ఓటు హక్కు పూర్తిగా పోయినట్లు భావించాల్సిన పనిలేదు. ఆగస్టు 17న వెలువడేది కేవలం 'ముసాయిదా ఓటరు జాబితా' మాత్రమే. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం ఇచ్చిన అమూల్యమైన ఓటు హక్కును ప్రతి అర్హుడికీ కాపాడాల్సిన ప్రాథమిక బాధ్యత ఎన్నికల యంత్రాంగానిదే. సెప్టెంబర్ 16 వరకు ఫిర్యాదులు, సవరణలకు తగిన సమయం ఉన్నందున ప్రతి పౌరుడూ ముసాయిదా జాబితాలో తమ పేరు ఉందో లేదో బాధ్యతగా సరిచూసుకోవాలి. ఒకవేళ పొరపాటున పేరు ఎగిరిపోతే వెంటనే ఫారమ్–6 సమర్పించి అక్టోబర్ 19న విడుదలయ్యే తుది జాబితా నాటికి తమ ఓటును పునరుద్ధరించుకోవడానికి సంపూర్ణ అవకాశం ఉంది. దీనికోసం ఎన్నికల సంఘం కూడా ఆన్‌లైన్ సేవలను వేగవంతం చేయాలి.

ఓటర్ల జాబితాను శుద్ధి చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థ ఆరోగ్యకరమైన నిర్వహణకు ఎంత అవసరమో, ఆ నెపంలో అధికారుల అలసత్వంతో గానీ, సాంకేతిక సమస్యలతో గానీ ఒక్క నిజమైన పౌరుడి ఓటు పోకుండా చూసుకోవడం కూడా అంతే అవసరం. బోగస్ ఓట్లను తొలగించడం ద్వారా ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుంది. అయితే అదే సమయంలో నిజమైన ఓటర్లకు అవగాహన కల్పించి వారిని మళ్లీ జాబితాలో చేర్చడం యంత్రాంగం యొక్క ప్రధాన బాధ్యత. రాజకీయ పార్టీలు కూడా కేవలం పరస్పర విమర్శలకు పరిమితం కాకుండా, అర్హులైన ప్రతి పౌరుడూ తిరిగి జాబితాలో చేరేలా తమ క్షేత్రస్థాయి యంత్రాంగాన్ని బాధ్యతాయుతంగా నడిపించాల్సిన అత్యవసర సమయం ఇది.

**వెంక గారి భూమయ్య**
**సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**
**9848559863**



# సేవాభావానికి ప్రతిరూపం నైటింగేల్

## నేడు నైటింగేల్ వర్ధంతి

అవివాహితలు ఇంటి పనులు, చర్చి పనులే చేయాలనీ ఆంక్షలు విధించ బడిన రోజులవి.
స్త్రీలు ఇంటి పట్టునే ఉండాలన్న కట్టుబాట్లను ఆమె ఛేదించింది. ఆ రోజుల్లోనే ఒక విధంగా సంఘం మీద తిరగ బడింది. పేదలకు, అనాథలకు సేవ చేయాలను



అభిలాషతో, ఇంటా, బయటా ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నా, లక్ష్య సాధనలో మొక్కవోని ధైర్యాన్ని ప్రదర్శించింది. రోగుల పాలిటి దేవతగా వెలుగొందింది. ఆమే విశ్వ విఖ్యాత ఫ్లోరెన్స్ నైటింగేల్. నైటింగేల్ ఎంతో గొప్పింటి పిల్ల అయినా నర్సుగా సేవలు అందించడానికే నిశ్చయించుకుంది.
ఫ్లోరెన్స్ నైటింగేల్ 1820, మే 12న ఇటలీలో జన్మించింది. 1853న లండన్ లోని ఓ స్త్రీల ఆస్పత్రిలో సూపరిండెంట్‌గా చేరిన నైటింగేల్, 1854లో క్రిమియా యుద్ధంలో టర్కీలో గాయపడిన సైనికులకు సేవలు చేయడానికి నర్సుల బృందాన్ని తీసుకొని వెళ్ళింది.
"ది లేడీ విత్ ది లాంప్" గా పిలువబడే ఫ్లోరెన్స్ నైటింగేల్, ఒక బ్రిటిష్ నర్సు, సామాజిక సంస్కర్తగా, గణాంక నిపుణురాలిగా, ఆధునిక నర్సింగ్ స్థాపకురాలుగా ప్రసిద్ధి గాంచింది.
వైద్య రంగంలో కీలకమైన నర్సు వృత్తికి గౌరవాన్ని, హుందాతనాన్ని తీసుకొచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టినరోజు సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా జరుపు కుంటారు. ప్రజల ఆరోగ్య రక్షణలో నర్సులు అందించిన తోడ్పాటును ఈ దినోత్సవం నాడు గుర్తు చేసుకుంటారు.
ఆ రోజుల్లో ఆస్పత్రులు అధ్వాన్న స్థితిలో ఉండేవి. శుచి, శుభ్రత, ఏమాత్రం ఉండేవికావు. అయినాకూడా ఫ్లోరెన్స్ నైటింగేల్ నర్సింగు పని చేయడానికే నిర్ణయించుకుంది. తన తల్లి సాహితి ప్రపంచంలో ధ్రువతారగా వెలగాలని కోరినా, ఫ్లోరెన్స్ నైటింగేల్, జర్మనీలో కైసర్ సంస్థను గూర్చి విని, అక్కడే పని చేయాలనీ నిర్ణయించుకుంది. ఇద్దరు బిడ్డల్ని దత్తత తీసుకుని పెంచడం మొదలు పెట్టింది.1852 లో ఐర్లాండ్ వెళ్ళింది. అక్కడి ఆసుపత్రులను చూడగానే వాటిల్లో విప్లవాత్మకమైన మార్పులను తేవాలి అనుకున్నది. 1853 లో సిస్టర్స్ ఆఫ్ చారిటికి వెళ్ళింది. తిరిగి లండన్ వచ్చి, తన నాయనమ్మకు సేవ చేయడానికి రాగా అక్కడ కలరా వ్యాపించింది. వెంటనే ఆసుపత్రులకు వెళ్లి రోగులకు, పగలు, రాత్రి అనక సేవలందించింది. పరిశుభ్రతకు ప్రాధాన్యమిచ్చి రోగులకు మంచి ఆహారం అందించింది. 1854–56 లో క్రిమియాలో ఘోర యుద్ధం జరిగింది. ఫ్లోరెన్స్ వచ్చి తోటి నర్సులను కూడగట్టుకొని యుద్ధంలో గాయాలైన సైనికులకు నిరుపమాన సేవలందించింది. ధైర్యం చెప్పింది. సాటి నర్సులు విసుక్కునేవారు. ఏ పని దొరక్క ఈ పనికి వచ్చాం అనేవారు. కానీ ఎంతో ధనిక కుటుంబం లోనుంచి వచ్చిన ఆమె ఏరి కోరి పనిని ఎంతో శ్రద్ధతో, ఇష్టంతో చేసేది. గుండె నిబ్బరంతో, చిమ్మ చీకట్లో కూడా చిరు దీపం వెంట తీసుకుని వెళ్లి



సేవలు చేసేది. అందుకే ఆమె లేడీ విత్ ది లాంప్ గా వాసికెక్కింది.
మొదట్లో ఆమెను చూసి అధికారులు జ్వలించి పోయేవారు. తరువాత ఆమె నిరుపమాన సేవకు ముగ్ధులయ్యారు. వారికి రోజూ, రోగులకు కావాల్సిన మందులు పరికరాలను పంపమని అభ్యర్థనలు పంపి, పలుమార్లు స్వంత డబ్బు ఖర్చు పెట్టి అన్ని తెప్పించేది. ఆసుపత్రులలో చోటు సరిపోకపోతే, అధికారులను ఒప్పించి పాత ఇళ్ళను, భవంతులను ఆసుపత్రులుగా మార్చేది. రాత్రులలో రెండు, మూడు గంటలే పడుకుని అహర్నిశలు పని చేసేసరికి ఆమె చిక్కి పోయింది. అయినా రోగులకు ఆమె ఆరాధ్య దైవం. ఆమె నడచిన దారి అతి పవిత్రం. వారు విక్టోరియా రాణి మరణిస్తే ఫ్లారెన్స్ ను రాణి చేస్తామని" అనేవారట. ఆమె ఎక్కడికి వెళ్ళినా సైనికులు అడవి పూలతో పుష్ప గుచ్ఛాల నిచ్చేవారట. అది చూసి తోటి డాక్టర్లు, నర్సులు అసూయ చెందేవారట. అయినా ఆమె తన సేవలను మానకుండా చేస్తూండగా ఒకనాడు స్పృహ తప్పి పడిపోయింది. సైనికులకు వచ్చిన జ్వరమే ఆమెకు వచ్చింది. కాసిల్ ఆసుపత్రిలో ఆమెను రోగిగా చేర్చుకున్నారు. ఆమెను చూసి మిగతా రోగులు కన్నీరు కార్చారు. అయినా ఆరోగ్యం మెరుగు పడగానే, తిరిగి క్రిమియా, స్కుటారి ఆసుపత్రుల మధ్య తిరుగుతూ రోగులకు సేవలందించింది. గ్రంథాలయాలు, చదువుకునే గదులు అందరికి అందుబాటులో ఉండేటట్లు చూసి అక్షరాస్యతను పెంచింది. ఆమె నోట్స్ఆన్ హాస్పిటల్స్, నోట్స్ ఆన్ నర్సింగ్, అనే గ్రంథాలను వ్రాయడమే కాకుండా, విక్టోరియా రాణికి, ప్రభుత్వ అధికారులకి హాస్పిటల్స్ బాగు కొరకు అభ్యర్థనలను పంపింది. అప్పటి నుంచే నర్సులకు తప్పనిసరిగా శిక్షణను ఇవ్వడం ప్రారంభమైంది. 1860 జూన్ 24 న నైటింగేల్ ట్రైనింగ్ స్కూల్ ఫర్ నర్సేస్ అనే సంస్థను లండన్ లో స్థాపించారు. ఆమెను' మదర్ ఆఫ్ మోడరన్ నర్సింగ్' గా గుర్తించారు.
భారత దేశానికి కూడా ఆమె ఇతోధిక సేవలనందించింది. 1859 లో విక్టోరియా రాణి ఆరోగ్య సంస్కరణల కొరకు ఒక కమిషన్ ను నియమించింది. చెన్నై నగరపు మేయర్ ఆడ నర్సులకు శిక్షణను ప్రోత్సహించారు.
1859లో 'నోట్స్ ఆన్ నర్సింగ్' అనే పుస్తకాన్ని ప్రచురించిన నైటింగేల్, ప్రపంచంలోనే మొదటి నర్సుల శిక్షణ కాలేజీని కూడా స్థాపించింది. నైటింగేల్ సేవలను గుర్తించిన 'ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ నర్సెస్' సంస్థ 1965 నుండి నైటింగేల్ పుట్టిన రోజైన మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా ప్రకటించారు. నర్సులు దినోత్సవం రోజున, నర్సింగ్ విభాగంలో దేశవ్యాప్తంగా విశేష సేవలందించిన నర్సులకు భారత రాష్ట్రపతి నేషనల్ ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డులను అందిస్తారు.1910 ఆగస్ట్ 13 లో ఫ్లొరెన్స్ మరణించినా, సేవా నిరతిగల ప్రతి నర్సు లోను ఆమె కలకాలం జీవించి ఉంటుంది.
1973లో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రవేశపెట్టిన ఈ అవార్డులో భాగంగా కేంద్ర, రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంత, స్వచ్ఛంద సంస్థల్లో విశిష్ట సేవలందించిన నర్సులకు ఒక పతకం, ప్రశంసాపతరం, జ్ఞాపికతో పాటు 50వేల రూపాయిల నగదు బహుమతిని బహుకరిస్తారు.
ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అంటారు. అనారోగ్యం బారిన పడి ఆస్పత్రుల్లో చేరిన వారికి సేవలు చేసే చేతులు ఏవైనా ఉంటె అవి సేవామయులైన నర్సుల చేతులే. మానవ సేవే మాధవ సేవ అని తలంచి, మానవ సేవ ద్వారానే తమ జీవితాన్ని సార్థకం చేసుకుంటున్న వారు నర్సులు. అలాంటి నర్సులకే ఆదర్శప్రాయమైన నైటింగేల్ దన్యురాలు.కరోనా బారిన పడిన బాధితులను కాపాడటానికి ఫ్లొరెన్స్ నైటింగేల్ లు ప్రతి రూపాలుగా వారు చేస్తున్న సేవలు అపూర్వం, అసామాన్యం, అనిర్వచనీయం, అభినందనీయం. కరోనా బాధితులకు నిత్యం సేవలు చేస్తున్న వైద్య సిబ్బందిలో, తమ ప్రాణాలను పణంగా పెట్టి,
ప్రధాన పాత్రలు పోషిస్తున్న నర్సుల సేవలను ఎలా మరిచిపోగలం, వారి ఋణం ఎలా తీర్చుకోగలం.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

ప్రభాతవన సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
గురువారం 13-8-2026

## ప్రారంభ దశలోనే గుర్తిస్తే మూత్రపిండాల వైఫల్యాన్ని నివారించవచ్చు




- నగరంలో పెరుగుతున్న దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి భారం
- సీనియర్ నెఫ్రాలజిస్ట్, కిడ్నీ మార్పిడి వైద్య నిపుణుడు, డాక్టర్ అరుణ్ పొన్న

**కరీంనగర్, ఆగస్టు12(సింగిడి):** ఉత్తర తెలంగాణలో దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి బాధితుల సంఖ్య పెరుగుతోందని హైదరాబాద్ స్టార్ హాస్పిటల్స్‌కు చెందిన సీనియర్ నెఫ్రాలజిస్ట్, కిడ్నీ మార్పిడి వైద్య నిపుణుడు డాక్టర్ అరుణ్ పొన్న తెలిపారు. కరీంనగర్‌లో బుధవారం రోజున నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో పెద్దల్లో సుమారు 7.4 శాతం మందిలో మూత్రపిండాల పనితీరు తగ్గినట్లు భారత వైద్య పరిశోధనా మండలి నివేదికలు సూచిస్తున్నాయని తెలిపారు. అధిక రక్తపోటు, మధుమేహం నియంత్రణలో లేకపోవడం, నొప్పి నివారణ మందులను విచక్షణారహితంగా వాడటం, వ్యాధిని ఆలస్యంగా గుర్తించడం మూత్రపిండాల వైఫల్యానికి ప్రధాన కారణాలని పేర్కొన్నారు. ప్రారంభ దశలో వ్యాధిని గుర్తించేందుకు ప్రతి ఏడాది రక్తపోటు, రక్తంలో చక్కెర, సీరమ్ క్రియాటినిన్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మూత్రపిండాల మార్పిడిపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. కుటుంబ సభ్యుల మధ్య రక్తవర్గం సరిపోకపోయినా, రక్తవర్గం సరిపోని దాత మార్పిడి, జత మార్పిడి,.. వంటి ఆధునిక విధానాలతో కిడ్నీ మార్పిడి చేసే అవకాశం ఉందని వివరించారు. సంక్లిష్టమైన, అధిక ప్రమాదం ఉన్న కేసులకు కూడా అనుభవజ్ఞులైన బహుళ వైద్య విభాగాల బృందంతో సమగ్ర చికిత్స అందుబాటులో ఉందన్నారు. ఈ సందర్భంగా 2024లో తన సోదరుడు దానం చేసిన కిడ్నీతో విజయవంతంగా మార్పిడి చేయించుకున్న రాజు తన అనుభవాన్ని పంచుకున్నారు. తీవ్రమైన అనారోగ్యంతో ఆశలు కోల్పోయిన సమయంలో డాక్టర్ అరుణ్ పొన్న అందించిన చికిత్స, మార్గదర్శకత్వంతో కోలుకున్నానని తెలిపారు. సరైన సమయంలో చికిత్స అందితే ఆధునిక కిడ్నీ మార్పిడి విధానాలతో సాధారణ జీవితాన్ని తిరిగి పొందవచ్చని పేర్కొన్నారు. మూత్రపిండాల వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స తీసుకోవడం ద్వారా తీవ్ర సమస్యలను నివారించవచ్చని డాక్టర్ అరుణ్ పొన్న స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జాగిని శ్రీధర్, స్టార్ట్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోదీ విధానాల వల్ల ఆర్థిక అసమానతలు

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు




**జమ్మికుంట, ఆగస్టు 12 (సింగిడి):** మోదీ ప్రభుత్వ విధానాల వల్ల దేశంలో ఆర్థిక అసమానతలు తీవ్రస్థాయికి చేరుతున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కోనమనేని సాంబశివరావు అన్నారు. దేశవ్యాప్తంగా సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో జరూరీ హై (మార్పు అత్యవసరం) అనే నినాదంతో ఆగస్టు 6 నుంచి 14వ తేదీ వం-కు సీపీఐ జాతీయ స్థాయి ప్రచార కార్యక్రమాలలో భాగంగా జమ్మికుంట, వీణవంక లో సిపిఐ ప్రచార జాతను నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ నుండి గాంధీ చౌరస్తా వరకు ర్యాలీని నిర్వహించారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు మాట్లాడుతూ దేశ సంపద కొద్దిమంది బడా కార్పొరేట్ల చేతుల్లోనే కేంద్రీకృతమైందని, సామాన్య ప్రజలు బతకలేక అర్ధ బానిసలుగా అలమటిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు, రైతులు, కార్మికుల సమస్యలపై కేంద్రం నిర్లక్ష్య వైఖరి వహిస్తోందని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు దేశవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ధరల పెరుగుదలను తక్షణమే అరికట్టడంతో పాటు నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, సార్వత్రిక విద్య ఆరోగ్యం అందుబాటులోకి తేవాలని, మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బ్యాలెట్ పేపర్ పద్ధతిలో ఎన్నికలు పునరుద్ధరించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని, దళిత ఆదివాసీలపై ఆకృత్యాలను దాడులను నిలిపివేయాలని కోరారు . భారతదేశవ్యాప్తంగా కాంగ్రెస్ కూటమిలో సిపిఐ కూడా ఉందని ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం లా కాకుండా అన్ని విధాల నీతి నిజాయితీగా ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుపై స్పందిస్తూఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ప్రాజెక్టులకు నీళ్లు అందించి రైతులను, కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మంచి పనులు చేస్తే మద్దతు ఇస్తామని, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడితే ఖచ్చితంగా నిలదీస్తామని హెచ్చరించారు. సెప్టెంబర్ ఒకటిన ఢిల్లీలో రామ్ లీలా మైదానంలో జరగబోయే బద్లావ్ హై ర్యాలీతో ముగుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాస్ రావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుకలవేనశంకర్,కరీంనగర్,హన్మకొండ జిల్లాల కార్యదర్శులు పంజాల శ్రీనివాస్,కర్రె భిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి,పొనగంటి కేదారి,మండల కార్యదర్శి గజ్జి అయిలయ్య, జాతా కోఆర్డినేటర్ లు గూడెం లక్ష్మీ, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, బోయిని అశోక్, నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్,బత్తుల బాబు,పిట్టల సమ్మయ్య,న్యాలపట్ల రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కటికరెడ్డి బుచన్న యాదవ్,బీర్ల పద్మ,కొట్టె అంజలి,బండ రాజిరెడ్డి,పైడిపల్లి రాజు,వీణవంక,ఇల్లందకుంట మండల కార్యదర్శులు ఇజ్జగిరి రాంగోపాల్,మాదారపు రత్నాకర్, ధర్మల రామ్మూర్తి,ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రామరపు వెంకటేష్,పోలోజు రంజిత్,వర్కింగ్ ప్రెసిడెంట్ కసిబొజుల సంతోష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## గంగిశెట్టి మధురమ్మ ట్రస్ట్ సేవలు అభినందనీయం

చైల్డ్ డెవలప్మెంట్ అధికారి సుగుణ

**జమ్మికుంట, ఆగస్టు 12 (సింగిడి):** హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు మండలంలోని అన్ని అంగన్ వాడి కేంద్రాలలో పనిచేస్తున్నటువంటి 47 మంది ఆయాలకుట్రస్టు నిర్వాహకులు సామాజిక కార్యకర్త డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ చీరలను చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం సుగుణ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ మాట్లాడుతూ అంగన్వాడి పిల్లలకు తల్లిలాగ సేవలను అందించుచున్న ఆయాల సేవలను మధురమ ట్రస్ట్ వారు గుర్తించి చీరలు అందించడం అభినందనీయం అని తెలిపారు. ట్రస్ట్ నిర్వాహకులు సామాజిక కార్యకర్త డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ మాట్లాడుతూ అంగన్వాడికి కేంద్రానికి వచ్చే చిన్నపిల్లలకు భోజనం తినడంలో సహాయం చేయడము, అంగన్వాడి కేంద్ర పరిసరాలను శుభ్రపరచడము, పిల్లలను సురక్షితంగా కేంద్రానికి తీసుకొని రావడము మరియు ఇంటికి పంపడంలో బాధ్యత వహిస్తున్నటువంటి అంగన్వాడి ఆయాల సేవలు వెలగట్టలేమని తెలిపారు. తక్కువ వేతనంతో పని చేస్తూ పిల్లలను తమ పిల్లల్లాగా చూడడం అభినందనీయం అని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఏ భవాని మాట్లాడుతూ తాను గత నాలుగు సంవత్సరముల నుండి మధురమ ట్రస్ట్ వారు చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలను చూస్తున్నానని, విద్యార్థులకు ప్లేట్లు, పరీక్ష ప్యాడ్లు, డిక్షనరీలు ఇవ్వడం,టాలెంట్ టెస్టులు నిర్వహించడం సమాజంలో పేదలకు వివిధ రకాల సేవ కార్యక్రమాలు చేయడము మనం చూస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు పి రమ్య, సిహెచ్ జ్యోతి,కే ప్రతిభ రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎన్ మహేందర్, టి రమేష్, మానవ వికాస వేదిక అధ్యక్షులు రొంటాల బుచ్చయ్య మండలంలోని ఆయాలు పాల్గొన్నారు.



## జీఆర్ఎంబీ ఎజెండా నుంచి తెలంగాణ ప్రాజెక్టు అంశాలను తొలగించాలి

- 18వ సమావేశం ఎజెండాలో ప్రాజెక్టుల అంశం చేర్చడం సరికాదు
- మాజీ ఎంపి వినోద్‌కుమార్, మాజీ మంత్రి గంగుల



**కరీంనగర్, ఆగస్టు12(సింగిడి):** ఈ నెల 18న హైదరాబాద్‌లో జరగనున్న గోదావరి నదీ యాజమాన్య మండలి (జీఆర్ఎంబీ) 18వ సమావేశ ఎజెండా నుంచి తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలను వెంటనే తొలగించాలని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. కరీంనగర్‌లోని గంగుల నివాసంలో బుధవారం రోజున నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో నీళ్ల అంశం కీలకమని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చట్టబద్ధమైన అనుమతులతోనే ప్రాజెక్టులను నిర్మించినట్లు తెలిపారు. తెలంగాణలోని ఏడు ప్రాజెక్టుల అనుమతులను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రానికి ప్రతిపాదించడం, ఆ అంశాన్ని జీఆర్ఎంబీ సమావేశ ఎజెండాలో చేర్చడం సరికాదన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తమ వైఖరిని ప్రజలకు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్‌లో ఈ అంశంపై ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. ఎంపీలంతా ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి తెలంగాణ ప్రాజెక్టుల ప్రయోజనాలను కాపాడాలని కోరారు. ప్రాజెక్టుల అనుమతులు రద్దు చేస్తే, రాష్ట్రంలో తీవ్ర పరిణామాలు ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ నెల 18లోగా ఎజెండా నుంచి తెలంగాణ ప్రాజెక్టుల అంశాన్ని తొలగించాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వినోద్‌కుమార్, గంగుల కమలాకర్ హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పాల్గొన్నారు.

## ఖబర్దార్ కౌశిక్ రెడ్డి... నోరు అదుపులో పెట్టుకో..

ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి నీకు లేదు

దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు



**జమ్మికుంట, ఆగస్టు 12 (సింగిడి ):** ఎన్నికల్లో గెలిస్తే 1000 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఎన్నికల్లో గెలిచిన తర్వాత నియోజకవర్గానికి తట్టెడు మట్టి కూడా పోయని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబుపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మండిపడ్డారు. గత రెండు రోజుల క్రితం కమలాపూర్ మండల కేంద్రంలో అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందించడానికి మంత్రులు ఏర్పాట్లు చేసి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని ఆహ్వానించగా ఆ కార్యక్రమాన్ని రసాభాసగా మార్చి తనలోని మరో కోణాన్ని బయటపెట్టడం హేయమైన చర్యని ఖండించారు. తాను అభివృద్ధి చేయకుండా అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వంపై నియోజకవర్గ ఇన్చార్జి పై ఓర్వలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో నీకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆయన తెలిపారు. ఇది ప్రజల మెచ్చిన ప్రజా ప్రభుత్వమని ఇచ్చిన హామీలను విస్మరిస్తూ ప్రజల మధ్య నిర్భయంగా తిరుగుతున్న కౌశిక్ రెడ్డి నీ కాంగ్రెస్ పార్టీ నేతలు ఏ రోజు అడ్డుకోలేదని ఇది ప్రజా ప్రభుత్వం కాబట్టి ఆయన స్వేచ్ఛగా తిరుగుతున్నారని అన్నారు. ఇకపై కాంగ్రెస్ పార్టీ మంత్రులపై గాని నియోజకవర్గ ఇన్చార్జి పైన గాని కాంగ్రెస్ పార్టీ నేతల పైన అవాకులు చావాకులు పేలితే గతంలో లాగా కోడిగుడ్ల దాడులు జరుగుతాయని హెచ్చరించారు. ప్రతిపక్ష పార్టీల సైతం కాంగ్రెస్ ప్రభుత్వం మెచ్చుకుంటుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మీడియా సమావేశం పెట్టి మరీ గత ప్రభుత్వం మాకు ఏ రోజు కూడా అధికారికంగా మ కార్యక్రమాలను పిలవలేదని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రతి కార్యక్రమంలో మమ్మల్ని అధికారికంగా ఆహ్వానిస్తున్నారని అది కాంగ్రెస్ పార్టీ గొప్పతనం అని తెలిపారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వైఖరి నచ్చకనే సొంత పార్టీ నేతలే ఆయనపై ఎదురుదాడి చేస్తున్నారని బహిరంగంగానే ఆయనకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గోలి కిరణ్ డిసిసి కార్యదర్శి మేక మల్ల అశోక్ యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుండారపు సాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

కమలాపూర్ లో డబుల్ బెడ్ రూమ్‌ల కార్యక్రమానికి వచ్చిన కౌశిక్ రెడ్డి మాట్లాడిన తీరును ఈ రోజు దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు గారు ఖండించడం జరిగింది. రామారావు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ల పంపిణీ కార్యక్రమానికి రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు మరియు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితెల ప్రణవ్ బాబు గారికి కాంగ్రెస్ పార్టీ కి వస్తున్న ఆధారణను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ పైన బురద జల్లు తున్నాడని ప్రతి మీటింగ్ లో అతని ద్వంద వైఖరి ప్రజలకు తలనొప్పిగా మారిందన్నారు ప్రజాపాలన ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందిస్తుంటే ఓర్వలేని తెరాస పార్టీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు వీశ్రీఖ గా కౌశిక్ రెడ్డి గెలిచి 3 సంవత్సరాలు కావస్తున్నప్పటికి ఎలాంటి అభివృద్ధి కి నోచుకోలేదు అని,మన నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్న హుజురాబాద్ ను అభివృద్ధి వైపు అడుగులేస్తుంటే కొంతమంది టిఆర్ఎస్ నాయకులు ప్రెస్ మీట్ లు పెట్టి ఇది ప్రజా ప్రభుత్వమా, నియంతృత్వమా అని అడుగుతున్నారు ఇది ప్రజా ప్రభుత్వం కాబట్టే కౌశిక్ రెడ్డి స్వేచ్ఛగా తిరుగుతున్నారని అన్నారు. ఇంకోసారి మా మంత్రుల పైన గాని మా నియోజకవర్గ ఇన్చార్జి పైన గాని మా కాంగ్రెస్ పార్టీ పైన గానీ అవాకులు చేవాకులు పేలితే కచ్చితంగా కౌశిక్ రెడ్డి గారి పైన గతంలో కమలాపూర్ మండలంలో కోడిగుడ్ల దాడి జరిగినట్టుగానే దాడి చేస్తామని ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన హెచ్చరిస్తున్నాం. ప్రతిపక్ష పార్టీలు సైతం మెచ్చుకోదగ్గ ప్రజా ప్రభుత్వం మాది అని కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ గారు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ప్రెస్ మీట్ పెట్టి మరి గత ప్రభుత్వం మాకు ఏ రోజు కూడా అధికారికంగా కార్యక్రమాలకు పిలువలేదని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రతి కార్యక్రమంలో మమ్మల్ని అధికారికంగా ఆహ్వానిస్తున్నారన్నారు. అలాంటి మా ప్రభుత్వం మీద బురదల్లే మీకు మీ టిఆర్ఎస్ పార్టీ నాయకులకు రానున్న ఎలక్షన్లలో హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలే తగిన గుణపాఠం,బుద్ది చెబుతారన్నారు. నీ వైఖరి నచ్చకనే మీ టిఆర్ఎస్ పార్టీ నాయకులే కొంతమంది మీటింగ్లు పెట్టుకొని మరీ మాజీ మంత్రి హరీష్ రావు గారిని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారిని కలిసి మరీ మీ మీద ఫిర్యాదు చేయడం జరిగింది . అది మీ నాయకత్వ లక్షణం. కౌశిక్ రెడ్డి గారు మీ పద్ధతి మార్చుకోండి హుజురాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించండి అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త గోలి కిరణ్,డీసీసీ కార్యదర్శి మ్యాకమల్ల అశోక్ యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గుండారపు సాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పంప్ హౌస్‌ను సందర్శించిన మున్సిపల్ పాలకవర్గం

మున్సిపల్ ఆస్తుల రక్షణకు పటిష్టచర్యలు

మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, కమిషనర్ మల్లికార్జున స్వామి



**జమ్మికుంట, ఆగస్టు 12 (సింగిడి) :** జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామ మానేరు పరివాహక ప్రాంతంలో గల మంచినీటి సరఫరా పంపు హౌస్ ను జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి పాలకవర్గం తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ స్థలాలను పరిరక్షించేందుకు కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టడం పాటు ఆక్రమణలకు తావు లేకుండా పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని చైర్మన్ అధికారులను ఆదేశించారు. ఒకప్పుడు ఈ మానేరు పరివాహక ప్రాంతం నుండి జమ్మికుంట పట్టణానికి నిరంతరం నీటి సరఫరా జరిగిందని ప్రస్తుతం ఇక్కడ నుండి నీటి సరఫరా ఆపివేయడం జరిగిందని మిషన్ భగీరథ ద్వారా పట్టణానికి మంచినీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. ఆస్తుల పరిరక్షణ కోసం పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ ఆస్తులను ఎవరు కబ్జా చేసిన సహించేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్ రమేష్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి కౌన్సిలర్ ఆర్థిక చేయూత



**జమ్మికుంట, ఆగస్టు 12 (సింగిడి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డులో గల హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన సీర్ల అనిత రాణి అనారోగ్యంతో మృతి చెందగా ఆరవ వార్డు కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత-నరేష్ గౌడ్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గత రెండు నెలలుగా అనారోగ్యం బారినపడగా కుటుంబ సభ్యులు మూడు రోజుల క్రితం హైదరాబాద్ కు తరలించగా బుధవారం ఉదయం అనారోగ్యం కారణంగా మృతి చెందారు. వారు హౌసింగ్ బోర్డ్ కాలనీలో గత 30 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో ఉంటూ ప్రైవేటు నర్సుగా పని చేసేవారు. నిరుపేద కుటుంబానికి చెందిన సీర్ల అనిత రాణి దహన సంస్కారాల ఖర్చు కోసం వారి కుమారులైన గోపి సాయి లకు కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత-నరేష్ గౌడ్ రూ 5000 ఆర్థిక సహాయం అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. మృతురాలి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హోదార్చి ధైర్యం చెప్పారు.

## అభివృద్ధి నిరోధకుడు కౌశిక్ రెడ్డి..

తప్పుడు మాటలు మాట్లాడితే సహించేది లేదు

ఎమ్మెల్యేపై విరుచుకుపడ్డ కాంగ్రెస్ నేత దేశం కోటి



**జమ్మికుంట, ఆగస్టు 12 (సింగిడి):** హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్‌బాబు కు పెరుగుతున్న ఆదరణను చూసి జీర్ణించుకోలేక ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో రచ్చ చేశారని కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి అన్నారు. బుధవారం జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరీ రమేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని వినాయక గార్డెన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో దేశిని కోటి మాట్లాడుతూ కమలాపూర్ మండలంలో నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందించేందుకు ప్రణవ్‌బాబు చొరవతో మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ సహకారంతో కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అయితే ప్రణవ్‌బాబుకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక కౌశిక్‌రెడ్డి కార్యక్రమంలో వివాదం సృష్టించారని ఆరోపించారు. మంత్రులు హుందాగా వ్యవహరించాలని సూచించినప్పటికీ ఆయన తన తీరు మార్చుకోలేదని విమర్శించారు. ప్రణవ్‌బాబుపై కౌశిక్‌రెడ్డి అనుచరులు ఇష్టారీతిన విమర్శలు చేయడం సరికాదని హెచ్చరించారు. దమ్ము, ధైర్యం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలని, వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. కౌశిక్‌రెడ్డి లాంటి నాయకుడు నియోజక వర్గానికి అవసరం లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో కౌశిక్‌రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తే ఆయనకు 10వేల ఓట్లు కూడా దాటే పరిస్థితి లేదని, టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తే డిపాజిట్ కూడా దక్కదన్నారు. గతంలో ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో కార్యకర్తలు, నాయకులను పట్టించుకోని కౌశిక్‌రెడ్డిని నమ్ముకుని టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇబ్బందులు పడవద్దని సూచించారు. బీసీ బిడ్డలు ఆలోచించాలి, బీసీ బంధు పథకం అమలుపైనా దేశిని కోటి ప్రశ్నలు సంధించారు. బీసీ బిడ్డలకు బీసీ బంధు అందిందా? అది ఎక్కడికి పోయిందో ఒక్కసారి ఆలోచించాలని కోరారు. కౌశిక్‌రెడ్డిని నమ్ముకుంటే భవిష్యత్తు దెబ్బతింటుందని, మంచి మనసుతో ప్రజలకు సేవ చేస్తున్న ప్రణవ్‌బాబును విమర్శించవద్దని బీసీ వర్గాలకు విజ్ఞప్తి చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని, హుజురాబాద్ నియోజకవర్గంలో వొడితల ప్రణవ్‌బాబు ఎమ్మెల్యేగా విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

**అభివృద్ధి చేయాల్సిన ఎమ్మెల్యే అడ్డుపడుతున్నారు..**
**– పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్**

ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాల్సింది పోయి అభివృద్ధి పనులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కి అడ్డు తలుగుతున్నారని దీని ప్రభావంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న ఆలోచన ప్రభుత్వానికి లేకుండా పోయే ప్రమాదం ఉందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ అన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఏ కార్యక్రమం నిర్వహించిన సహకరించాల్సిన ఎమ్మెల్యే అడ్డుపడుతూ ఆ కార్యక్రమాలను రసాభాసగా మార్చడమే లక్ష్యంగా తన చేష్టలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ సుంకరి రమేష్ పేర్కొన్నారు. ఇలాంటి నాయకుడిని ఎందుకు ఉన్నందుకు నియోజకవర్గం ప్రజలు తలలు పట్టుకుంటున్నారని ఇకపై అభివృద్ధి పనులకు అడ్డుపడితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రణవ్ బాబు సారధ్యంలో హుజరాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పుంజు కుంటున్నాయని భవిష్యత్తులో కూడా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత ఆయన తీసుకుంటాడని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ మండలాధ్యక్షుడు పరశురాములు జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు చందారాజు ఒగ్గు రమేష్ మాచర్ల రాజు దిడ్డి రాము యాట్ల అశోక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొలుగూరి సదయ్య సాయిని రవి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి నాయకులు పంజాల అజయ్ చిన్నింటి నాగేంద్ర తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జమ్మికుంటలో జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం

స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం జనసేనదే !

పవన్ కళ్యాణ్ ఆశయాలే మార్గదర్శకం పనిచేస్తాం

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి బండారి రాజ్ కుమార్



**జమ్మికుంట, ఆగస్టు 12 (సింగిడి):** జమ్మికుంట లోని పద్మశాలి భవనంలో బుధవారం జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జులు బండారీ రాజ్‌కుమార్, కృష్ణప్రియ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రతిపక్షాల విమర్శలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జనసేన పార్టీని తెలంగాణలో 'ఆంధ్ర పార్టీ' అని అనవసర విమర్శలు చేస్తున్న ఇతర రాజకీయ నాయకులకు ఘాటు హెచ్చరికలు జారీ చేశారు. "తెలంగాణలో పోటీ చేస్తున్న ఏ రాజకీయ పార్టీ కూడా కేవలం తెలంగాణకే పరిమితమైనది కాదు. ఈ విషయాన్ని గుర్తించి ఇతర పార్టీల నాయకులు విమర్శలు మానుకోవాలి" అని గళమెత్తి స్పష్టం చేశారు.

**అవినీతి రహిత పాలనే జనసేన పార్టీ లక్ష్యం**

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, అవినీతికి తావులేకుండా నిష్పక్షికంగా పనిచేసేందుకు జనసైనికులందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎలాంటి అవినీతికి పాల్పడకుండా, పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే నాయకులను, ప్రజలను పార్టీ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు నచ్చి యువత పెద్ద సంఖ్యలో జనసేనలో చేరడానికి ఆసక్తి చూపిస్తున్నారని, వారందరికీ సాదరంగా ఆహ్వానం పలుకుతున్నట్లు వెల్లడించారు. రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసి, అన్ని స్థానాల్లో అభ్యర్థులను బరిలోకి దింపుతున్నామని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ జెండా ఎగరడం ఖాయమని, ఈ లక్ష్య సాధన కోసం జనసైనికులు మరింత చురుగ్గా, అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పలువురు యువకులు ఉమ్మడి కరీంనగర్ ఇన్చార్జి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జనసేనపార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజ్యాంగ హక్కుల బాధ్యతలను ప్రతిఒక్కరూ అవగాహన కలిగిఉండాలి

● వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత



**హన్మకొండ, ఆగస్టు 12 (సింగిడి):** రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు పౌరులుగా మన బాధ్యతలను కూడా ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత అన్నారు. మంగళవారం హనుమకొండ లోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీ బీ సీ )వరంగల్ ఫీల్డ్ కార్యాలయం ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' పై రెండు రోజుల ఇంటిగ్రేటెడ్ కమ్యూనికేషన్ అండ్ ఔట్రీచ్ ప్రోగ్రాం (ఐ సీ ఓ పీ), ఫోటో ఎక్సిబిషన్ ను పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన అనంతరం వరంగల్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ తరుణ్ కుమార్ బోడా సీబీసీ రూపొందించిన జాతీయ పతాకం యొక్కప్రస్థానం, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల పై ఫోటో ఎగ్జిబిషన్‌లోని అంశాలను వివరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి పోలీస్ కమిషనర్ ప్రసంగిస్తూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలను కాపాడటంతో పాటు దేశ అభివృద్ధిలో యువత క్రియాశీలకంగా భాగస్వాములు కావాలని సూచించారు. మన రాజ్యాంగంలో రాసుకున్న హక్కులు, బాధ్యతలు ఏవైతే ఉన్నాయో పౌరులుగా మన బాధ్యత ఏంటి అనేవి ఇలాంటి కార్యక్రమాలు మనకి గుర్తు చేస్తాయన్నారు. ఎప్పుడూ మనం హక్కుల కోసం పోరాడడం అనేది ఒక నాణేనికి ఒక వైపు మాత్రమే. ఇంకోవైపు మన బాధ్యత ఏముంది అనేది తప్పనిసరిగా తెలుసుకోవాలన్నారు. మనకి దక్కిన స్వాతంత్ర్యానికి మనం గౌరవం, విలువ ఇస్తూ, భవిష్యత్తు తరాలకి ఎటువంటి సమాజాన్ని అందిస్తామో అనేది మనపైనే ఆధార పడి ఉంటుందన్నారు. దేశాభివృద్ధి, భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉందన్నారు. మిమ్మల్ని మీరు ఎలా మలుచుకుంటారు అనేది మీ చేతుల్లోనే ఉంటుందని యువతను ఉద్దేశించి అన్నారు. మీ జీవితాలు మీరు ఎలా మలుచుకుంటారు అనేది వందకి వంద శాతం మీ చేతుల్లోనే ఉంటుందని, కష్టపడి మన జీవితాన్ని మనమేమెరుగుపరచుకోవాలని పేర్కొన్నారు. అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూలి కేంద్ర సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అలాగే క్విజ్, వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో విద్యార్థులు చాలామంది ఉత్సాహంగా పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. భారత స్వాతంత్ర్య పోరాటం, స్వాతంత్ర్యం కోసం జరిగిన త్యాగాలు, పోరాటాల జ్ఞాపకాలు ఎప్పటికీ గుర్తుంచుకోవాలన్నారు. స్వతంత్ర భారతదేశంలో జన్మించడం మన అదృష్టం అని అన్నారు. ఇంత గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థను వారసత్వంగా పొందడం మనకు లభించిన గొప్ప అవకాశమని తెలిపారు. మన రాజ్యాంగాన్ని పొందడం మన అదృష్టం అని పేర్కొన్నారు. ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు మనకు ఉన్నాయని అన్నారు. దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 15వ తేదీని, జనవరి 26వ తేదీని ఎంతో ఘనంగా జరుపుకుంటామని, ఇలాంటి కార్యక్రమాలను కూడా ప్రతి సంవత్సరం స్వాతంత్ర్యం వెనుక ఎంతటి కృషి, త్యాగం, పోరాటం దాగి ఉందో మనం ఎప్పటికీ మరచిపోకూడదనే ఉద్దేశంతో నిర్వహిస్తుంటామని అన్నారు. మనం ఈరోజు చూస్తున్న జాతీయ పతాకం ఒక్క రోజులో రూపుదిద్దుకున్నది కాదు అని దాని వెనుక ఎన్నో సంవత్సరాల కృషి, ఎన్నో పోరాటాలు ఉన్నాయని తెలిపారు. మనం పొందిన స్వేచ్ఛను, మనకు లభించిన ఈ ప్రజాస్వామ్య వ్యవస్థను ఎంతో కృతజ్ఞతతో గుర్తుంచుకోవాలని అన్నారు. మనకు లభించిన ఈ స్వేచ్ఛను కాపాడుకోవడంతో పాటు, భవిష్యత్ తరాలకు మరింత బలమైన ప్రజాస్వామ్యాన్ని అందించేందుకు మన వంతు కృషిచేయాలన్నారు. కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర సమాచార శాఖ ఆద్వర్యం లో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా' పై పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని అన్నారు. విద్యార్థులలో దేశం పట్ల బాధ్యత పెంపొందించటానికి ఇటువంటి కార్యక్రమాలు అవసరం అన్నారు. ఈ కార్యక్రమం లో కళా బృందాలు 'హర్ ఘర్ తిరంగా' పై ప్రదర్శించిన యక్షగానం విద్యార్థులను ఆకట్టుకుంది. క్విజ్, వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రజనీ లత,ప్రోగ్రామ్ ఇన్ఛార్జి సమత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కబ్జా చేసిన ఇందిరమ్మ స్థలం ఇప్పించాలంటూ మృతదేహంతో నిరసన




● రోజంతా స్థలం వద్ద మృతదేహం
● అధికారుల హామీతో అంత్యక్రియలు చేసిన కొడుకులు

**జమ్మికుంట, ఆగస్టు 12 (సింగిడి):** నిరుపేద కుటుంబానికి చెందిన నల్ల భూలక్ష్మికి చెందిన నివేషణ స్థలాన్ని కబ్జా చేసి ఇబ్బందులు పెడుతున్న వారి నుండి తమ స్థలాన్ని ఇప్పించాలంటూ కుమారులు మృతదేహంతో ఆ స్థలం ఎదుట రోజంతా ఆందోళన చేసిన సంఘటన చోటుచేసుకుంది. కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని పంచముఖి హనుమాన్ టెంపుల్ సమీపంలోని ఇందిరమ్మ ఇంటి స్థలం లో వివాదం విషాదానికి దారితీసింది. చల్ల భూలక్ష్మికి చెందిన ఇంటి స్థలాన్ని ఆర్థిక ఇబ్బందుల వల్ల కట్టుకోకపోవడంతో ఇదే అదనుగా భావించిన లోకిని రాజు అనే వ్యక్తి కబ్జా చేసాడని ఆరోపించారు గత మూడేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ న్యాయం జరగలేదని బాధిత కుటుంబ సభ్యులు రమేష్ శ్రీను తెలిపారు. ఈ క్రమంలో చల్ల భూలక్ష్మి తీవ్ర మానసిక వేదనకు గురై మృతి చెందినట్లు ఆమె కుమారులు, బంధువులు తెలిపారు. తమ తల్లి మృతికి స్థల వివాదం కారణమని , ఆ స్థలం మాకు దక్కేంతవరకు మృతదేహాన్ని తరలించేందుకు కుటుంబ సభ్యులు నిరాకరించారు. మూడు సంవత్సరాలుగా తమ ఇంటి స్థలం కోసం పోరాడుతున్నామని, పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేస్య పరిష్కారం కాలేదని వారు వాపోయారు. ఈ విషయం తెలుసుకున్న అధికారులు బాధిత కుటుంబం ఆరోపణలపై సమగ్రంగా విచారణ జరిపి, అసలు స్థలం ఎవరిది, కబ్జా జరిగిందా అనే అంశాలను పరిశీలించి న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## కరీంనగర్‌లో తాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు



● గౌతమ్‌నగర్ ఫిల్టర్ బెడ్‌ను పరిశీలించిన కలెక్టర్ చిత్రా మిశ్రా
● నిరంతర సరఫరాకు ఆదేశం

**కరీంనగర్, ఆగస్టు 12(సింగిడి):** నగర ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. నీటి లభ్యత, శుద్ధి, సరఫరా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. బుధవారం సాయంత్రం గౌతమ్‌నగర్‌లోని మంచినీటి వడపోత కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో షర్మిల, మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి నీటి శుద్ధి ప్రక్రియను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం ఎల్ఎండీ జలాశయంలో నీటి నిల్వలు తక్కువగా ఉండటంతో నగరానికి రోజుకు సుమారు 50 మిలియన్ లీటర్ల నీటిని సరఫరా చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జలాశయంలో నీటి నిల్వలు పూర్తిస్థాయిలో ఉంటే రోజుకు సుమారు 75 మిలియన్ లీటర్ల నీటిని సరఫరా చేయాల్సి ఉంటుందని వివరించారు. మున్సిపల్ వడపోత కేంద్రంతో పాటు మిషన్ భగీరథ వడపోత కేంద్రం నుంచి నీటిని శుద్ధి చేసి నగరానికి సరఫరా చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. నీటి శుద్ధిలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, వడపోత కేంద్రాల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్నప్పటికీ అన్ని ప్రాంతాలకు సమర్థవంతంగా సరఫరా జరిగేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. సరఫరాలో ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ లచ్చిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులతో సమావేశం



**కోదాడ,ఆగస్టు 12 (సింగిడి):** ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వరికి ప్రత్యామ్నాయ పంటల సాగుపై కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ ఆధ్వర్యంలో రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. వరికి బదులుగా కంది, మినుము, పెసలు, బొబ్బర్లు వంటి పంటలను సాగు చేయాలని ఆర్డీవో సూచించారు. రైతుల పొలాలను పరిశీలించి, ప్రత్యామ్నాయ పంటలతో రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పాలికి సురేష్, తహసీల్దార్ సంతోష్‌కిరణ్, ఆర్ఐ జగదీష్, జీపీఓ జబ్బార్, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## సాగునీటిపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి




**మిర్యాలగూడ ఆగస్టు 12 (సింగిడి):** వర్షాభావం వల్ల రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై ఖరీఫ్ సాగుపై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితులపై ఈనెల 13వ తేదీన జరిగే కృష్ణ నది మేనేజ్మెంట్ బోర్డులో వివరించాలని ఆయన కోరారు. ఇ శ్రీశైలం ప్రాజెక్టుకు 23 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారని శ్రీశైలం లో 182 టీఎంసీలు నీరు చేరిందని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు నుండి విద్యుత్ ఉత్పత్తి ద్వారా నాగార్జునసాగర్ కు 25 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్టు ఆయన తెలిపారు. శ్రీశైలం నుండి పోతిరెడ్డిపాడు ద్వారా 30 వేల క్యూసెక్కుల నీటిని రాయలసీమకు పంపుతున్నారని తెలిపారు. డ్యాములన్ని నిండిన తర్వాతనే సాగరకు నీటిని విడుదల చేస్తామండటం అన్యాయమని అన్నారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి పరశురాములు పట్టణ కమిటీ కార్యదర్శి భావండ్ల పాండు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్ల ఫోరం నల్గొండ జిల్లా జనరల్ సెక్రెటరీగా ఉప్పుతల్ల మహేష్



**మిర్యాలగూడ ఆగస్టు 12 (సింగిడి):** ఉపసర్పంచ్ల ఫోరం నల్గొండ జిల్లా అధ్యక్షుడు గాదె రాజశేఖర్ రెడ్డి గారి ప్రతిపాదన మేరకు రాష్ట్ర అధ్యక్షులు గౌరవ బొట్ల కార్తీక్ మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామం ఉపసర్పంచ్ ఉప్పుతల్ల మహేష్‌ను ఏకగ్రీవంగా నల్లగొండ జిల్లా జనరల్ సెక్రటరీగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, ఎంతో నమ్మకంతో జిల్లా బాధ్యతను తనాపై పెట్టినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గౌరవ ఉపసర్పంచ్ల సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఫోటో కాల్ ప్రకారం ఉపసర్పంచ్ల సమస్యలు పరిష్కారం జరిగే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

# అండర్ డ్రైనేజీ పనుల్లో నాణ్యత ఏదీ?

పారిశుద్ధ్య లోపంతో పట్టణం అస్తవ్యస్తం
నూతన కాంట్రాక్టర్‌తో పనులు పునరుద్ధరించాల్సిందే...
స్పందించకపోతే న్యాయపోరాటం, ప్రత్యక్ష ఆందోళన
22వ వార్డులో యు జి డి పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం





**కోదాడ, ఆగస్టు 12 (సింగిడి):** కోదాడ పట్టణంలో జరుగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కోదాడ 22వ వార్డులో యూజీడీ పనులను ముఖ్య నాయకులతో కలిసి పరిశీలించి, పనుల వల్ల ఎదుర వుతున్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. పనుల కోసం తవ్విన గుంతల్లో వర్షపు నీరు నిలిచి పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయని, దోమలు పెరిగి మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. అంతర్గత రహదారులు గుంతలమయంగా మారడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొందన్నారు. యూజీడీ పైపులు వేసి నెలలు గడుస్తున్నా రోడ్ల పునరుద్ధరణలో జాప్యం జరుగుతోందని, దీంతో విద్యుత్, మిషన్ భగీరథ పైపులు దెబ్బతిని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. అభివృద్ధి పనులకు తాము వ్యతిరేకం కాదని, అయితే నాణ్యత ప్రమాణాలను పక్కనపెట్టి ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సమర్థనీయం కాదన్నారు. డిఫాల్ట్ కాంట్రాక్టర్ స్థానంలో సమర్థుడైన కాంట్రాక్టర్‌ను నియమించి శాస్త్రీయ పద్ధతుల్లో యూజీడీ పనులు పూర్తి చేయాలని కోరారు. కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజల సమస్యల పరిష్కారం కోసం న్యాయపోరాటంతో పాటు ప్రత్యక్ష ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎస్కేనయీమ్, గొర్రె రాజేష్, కరీముల్లా బాబా, ఉపేందర్‌గౌడ్, మల్లయ్యగౌడ్, తాజ్‌బాబా, చలిగంటి వెంకట్, జానీ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం


● మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు



**హనుమకొండ,ఆగస్టు 12 (సింగిడి):** మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం 3వ డివిజన్‌లోని మహిళలకు అరెపల్లిలోని వికె గార్డెన్స్ లో ఇందిర మహిళా శక్తి చీరాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వం అందించిన బతుకమ్మ చీరల్లో నాణ్యత లోపం ఉండడంతో ఆడపడుచులు వాటిని ఉపయోగించలేకపోయారనీ, మన కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మంచి నాణ్యతతో కూడిన ఉపయోగపడే చీరలను తయారు చేయించి మహిళలకు అందిస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ నాణ్యతతో కూడిన కానుకను అందజేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. మహిళలు అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అరుణకర్,మాజీ కార్పొరేటర్ జన్ను అనిల్ శిభారాణి, సొసైటీ చైర్మెన్ బుద్దే పెద్దన్న, సీనియర్ నాయకులు అభిషేకం,సంపత్, సుధాకర్,రవికుమార్, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# 31లోగా దరఖాస్తులు సమర్పించాలి

● జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి ప్రతినిధి, ఆగస్టు 12 (సింగిడి):** చేయూత సామాజిక భద్రత పింఛన్ల మంజూరుకు ఆగస్టు 31లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో కలెక్టర్ చాంబర్ లో సామాజిక భద్రత పింఛన్లు మంజూరుకు దరఖాస్తుల అంశంపై డీఆర్డీఓతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత సామాజిక భద్రత పింఛన్ల పథకంలో భాగంగా అర్హులైన కొత్త లబ్ధిదారులకు పింఛన్లు మంజూరుకు దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, కల్లు గీత కార్మికులు, చేనేత కార్మికులు, బోదకాలు, తలసేమియా, సికిల్ సెల్ డిసీజ్, హిమోఫిలియా వంటి రక్త రుగ్మతలతో బాధపడుతున్న వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల గ్రామసభలు, ప్రజావాణి కార్యక్రమాల్లో ఇప్పటికే అవసరమైన ఆధారాలతో దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన వారు అవసరమైన ధృవీకరణ పత్రాలతో తమ దరఖాస్తులను ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్ల వద్ద సమర్పించి తప్పనిసరిగా రసీదు పొందాలని కలెక్టర్ సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ నిర్ణీత గడువులోగా అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఆర్డీఓ బాలకృష్ణ, డిపిఎం రవి తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వాయర్ నిలువలపై ప్రత్యేక దృష్టిపెట్టాలి

● అధికారులను ఆదేశించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు




**హనుమకొండ,ఆగస్టు 12 (సింగిడి):** రిజర్వాయర్ విలువలపై ప్రత్యేక దృష్టి సారించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అధికారుల ఆదేశించారు. హన్మకొండ జిల్లా చింతగట్టులోని చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో దేవాదుల ప్రాజెక్టు నీటి నిర్వహణ వినియోగంపై మంగళవారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వర్ధన్నపేట ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు,తాగునీటి ఎత్తిపోతలు, పంపుహౌస్‌ల పనితీరు, రిజర్వాయర్ల నిల్వలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు లేక రైతులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులకు సరిపడ నీటిని కాలువల ద్వారా అందజేయాలన్నారు. ముఖ్యంగా పర్వతగిరి రిజర్వాయర్ లో నీటిని విడుదల చేయాలని, వాటి వల్ల ఎంతో మంది రైతులకు లబ్ది కలుగుతుందన్నారు. సౌత్,లెఫ్ట్ కెనాల్ ద్వారా నీటిని 15 రోజుకు నిరంతరం విడుదల చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు శ్రీహరి ,యశస్వినిరెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు,ఇరిగేషన్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ చేయూత పెన్షన్లు



**ఆలేరు, ఆగస్టు 12 (సింగిడి):** చేయూత పథకం ద్వారా నూతన పెన్షన్ల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పరిశీలించారు. మంగళవారం యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని ఆయన సందర్శించి, పెన్షన్ కోసం వచ్చిన వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, ఇతర అర్హులైన లబ్ధిదారులతో మాట్లాడారు. వారి సమస్యలు, పరిస్థితులను అడిగి తెలుసుకుని దరఖాస్తుల స్వీకరణపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయిలయ్య మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హత ఉన్న ఏ ఒక్కరూ పెన్షన్ పొందకుండా మిగిలిపోకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రేపటి నుంచి గ్రామాల్లో సర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి చేయూత పథకం కింద నూతన పెన్షన్లకు అర్హులైన వారి దరఖాస్తుల స్వీకరణకు సహకరించాలని ఆయన కోరారు. అర్హులైన వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, ఇతర లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తామని తెలిపారు.

# గంగులకు బండారు వేణు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్



**కరీంనగర్, ఆగస్టు12(సింగిడి):** మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌పై బీజేపీ కార్పొరేటర్ బండారు వేణు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో బండారు వేణు వెంటనే గంగుల కమలాకర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గంగుల కమలాకర్ రాజకీయంగా ఎదగడానికి సహకరించిన వారిపట్ల గౌరవం లేకుండా బండారు వేణు స్థాయిని మరిచి మాట్లాడటం సరికాదన్నారు. ఇకపై నోరు అదుపులో పెట్టుకోవాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అనుచిత వ్యాఖ్యలు, దాడుల సంస్కృతిని ప్రోత్సహిస్తున్న బీజేపీ నాయకత్వం దీనిపై స్పందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ కూడా ఈ ఘటనపై బాధ్యత వహించి గంగుల కమలాకర్‌కు క్షమాపణ చెప్పాలని కోరారు. బండారు వేణును పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై అనుచిత వ్యాఖ్యలు, వేధింపులకు పాల్పడితే సహించబోమని స్పష్టం చేశారు. ఇప్పటికైనా బీజేపీ నాయకులు తమ వైఖరిని మార్చుకుని గంగుల కమలాకర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని చల్ల హరిశంకర్ డిమాండ్ చేశారు.

# ఆగస్టు 31లోగా చేయూత పెన్షన్ల పూర్తి డేటా సేకరణ



**జమ్మికుంట, ఆగస్టు 12 (సింగిడి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో చేయూత పెన్షన్లకు సంబంధించి అర్హులైన ప్రతి ఒక్కరి పూర్తి వివరాలను ఆగస్టు 31, 2026లోగా సేకరించాలని మున్సిపల్ కమిషనర్ జి. మల్లికార్జున స్వామి ఆదేశించారు. జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో బుధవారం వార్డు ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో కమిషనర్ జి. మల్లికార్జున స్వామి, మున్సిపల్ చైర్‌పర్సన్ ములుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ, ప్రతి వార్డులో కౌన్సిలర్ల సహకారంతో వార్డు ఆఫీసర్లు ఇంటింటికీ వెళ్లి చేయూత పెన్షన్లపై వివరాలు సేకరించాలని సూచించారు. ప్రతి వార్డులో పెన్షన్ అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు పెన్షన్ పొందని వారిని గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరించి, ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలని తెలిపారు. చేయూత పెన్షన్లలో వితంతు, ఒంటరి మహిళ, వికలాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు తదితర అర్హులైన వారు ఎవరైనా పెన్షన్ పొందకుండా ఉన్నట్లయితే వారిని గుర్తించి, మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక పెన్షన్ దరఖాస్తు కేంద్రం ఏర్పాటు చేయడమైనది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకం అందేలా ఇంటింటికీ వెళ్లి పూర్తి స్థాయిలో వివరాలు సేకరించి, ఎలాంటి అర్హుడు కూడా పథకానికి దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, ఏఈ వికాస్, జేఏఓ రాజశేఖర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ఐ. రమేష్, టీపీబీవో దీపిక, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, శ్రీనివాస్, వార్డు ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఐస్‌క్రీమ్ అంటే
# అంత ఇష్టమా?
## మీరు తింటున్నది నిజమైన ఐస్‌క్రీమా? కాదా?



ఐస్ క్రీమ్, ఫ్రోజన్ డెజర్ట్స్ మధ్య ప్రధాన వ్యత్యాసం వాటిలో ఉండే కొవ్వు పదార్థం యొక్క మూలం. నిజమైన ఐస్ క్రీమ్‌ను పాలు, క్రీమ్ వంటి పాల ఉత్పత్తుల నుండి సేకరించిన 'మిల్క్ ఫ్యాట్' తో తయారు చేస్తారు.
దీనికి భిన్నంగా, ఫ్రోజన్ డెజర్ట్‌లలో మిల్క్ ఫ్యాట్‌కు బదులుగా పామ్ ఆయిల్ లేదా ఇతర వృక్ష సంబంధిత నూనెలను ఎక్కువగా ఉపయోగిస్తారు. ఆహార నియంత్రణ నిబంధనల ప్రకారం, ఐస్ క్రీమ్ అని పిలవబడాలంటే కనీస మొత్తంలో పాల కొవ్వు, ఘన పదార్థాలు ఉండాలి. ఈ నిబంధనలకు లోబడని ఉత్పత్తులను ఐస్ క్రీమ్‌గా అమ్మడానికి వీల్లేదు, అందుకే వాటిని 'ఫ్రోజన్ డెజర్ట్స్' అని లేబుల్ చేస్తారు.

**తయారీ విధానం**

ఐస్ క్రీమ్ దాని సహజ సిద్ధమైన పాల కొవ్వు వల్ల రిచ్‌గా, క్రీమీగా ఉంటుంది. ఇది నోట్లో వేసుకోగానే కరిగే విధానం చాలా భిన్నంగా ఉంటుంది. ఫ్రోజన్ డెజర్ట్స్ మరింత మెత్తగా, స్మూత్‌గా ఉండటం కోసం తయారీదారులు అందులో ఎమల్సిఫైయర్స్, స్టెబిలైజర్స్, గమ్స్ మరియు కృత్రిమ రంగులు, ఫ్లేవర్లను కలుపుతారు. ఐస్ క్రీమ్‌లో పాలు, క్రీమ్, పంచదార ప్రధానంగా ఉంటే, ఫ్రోజన్ డెజర్ట్స్‌లో వెజిటబుల్ ఆయిల్స్, కార్న్ సిరప్, వే వంటి పదార్థాలు ఎక్కువగా ఉంటాయి.

ఫ్రోజన్ డెజర్ట్ అంటే నాణ్యత తక్కువ అని కాదు, అవి వేర్వేరు ధరల శ్రేణులకు, రుచి ప్రాధాన్య తలకు అనుగుణంగా తయారు చేయబడతాయి. ఐస్ క్రీమ్ క్లాసిక్ రుచిని అందిస్తే, ఫ్రోజన్ డెజర్ట్స్ స్మూత్ టెక్స్చర్‌ను అందిస్తాయి. తదుపరిసారి మీరు ఫ్రీజర్ దగ్గర ఐస్ క్రీమ్ తీసుకునేటప్పుడు, ప్యాకెట్ మీద ఉన్న పదార్థాల జాబితాను ఒకసారి జాగ్రత్తగా చూడండి. మీరు తీసుకునే పదార్థాల గురించి మీకు అవగాహన ఉండటం, మిమ్మల్ని ఒక తెలివైన వినియోగదారుడిగా మారుస్తుంది. ఏది ఏమైనా, అతి ఏదైనా ఆరోగ్యానికి హానికరమే, కాబట్టి పరిమితంగా తీసుకుంటూ ఆస్వాదించండి!

## మర్చిపోకుండా
# రోజుకో చిలగడదుంప..
### ఈ ఐదు అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు మీ సొంతం!



**రోడ్డు పక్కన, కూరగాయల మార్కెట్లో ఎక్కువగా లభించే దుంపలలో చిలగడదుంప ఒకటి. దీనిని గెనుసు గడ్డ లేదా మోరం గడ్డ అని కూడా పిలుస్తారు. తీపి రుచిని కలిగి ఉండే ఈ దుంపలను ఉడకబెట్టుకుని లేదా కాల్చుకుని తింటుంటారు. అయితే, చాలా మంది దీనిని ఒక సాధారణ దుంపలా భావించి పెద్దగా ప్రాధాన్యత ఇవ్వరు. కానీ, పోషకాహార నిపుణుల ప్రకారం చిలగడదుంప ఒక అద్భుతమైన సూపర్‌ఫుడ్. ప్రతిరోజూ మన డైట్‌లో చిలగడదుంపలను భాగం చేసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన ఎన్నో పోషకాలు అందుతాయి. ఇందులో దాగి ఉన్న ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇప్పుడు చూద్దాం.**

కంటి చూపును మెరుగుపరుస్తుంది: చిలగడదుంపలలో బీటా-కెరోటిన్ అనే యాంటీఆక్సిడెంట్ చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది మన శరీరంలోకి వెళ్లిన తర్వాత విటమిన్-ఎ గా మారుతుంది. విటమిన్-ఎ కంటి చూపును మెరుగుపరచడానికి, వృద్ధాప్యం వల్ల వచ్చే కంటి సమస్యలను, రేచీకటిని నివారించడానికి కీలక పాత్ర పోషిస్తుంది.

రోగనిరోధక శక్తి పెరుగుతుంది: ఇందులో విటమిన్-సి మరియు ఇతర యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలో తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచి, వ్యాధి నిరోధక శక్తిని బలపరుస్తాయి. దీనివల్ల సీజనల్ ఇన్ఫెక్షన్లు, జలుబు, దగ్గు వంటి సమస్యలు దరిచేరవు.

జీర్ణక్రియకు ఎంతో మేలు: చిలగడదుంపలలో ఫైబర్ (పీచు పదార్థం) అధికంగా ఉంటుంది. ఇది ప్రేగుల కదలికలను సులభతరం చేసి, తీవ్రమైన మలబద్ధకం సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలను దూరం చేయడంలో ఇది అద్భుతంగా సహాయపడుతుంది.

**గుండె ఆరోగ్యం, రక్తపోటు నియంత్రణ:** ఇందులో పొటాషియం మోతాదు ఎక్కువగా ఉంటుంది. పొటాషియం శరీరంలోని అదనపు సోడియం ప్రభావాన్ని తగ్గించి, రక్తపోటును అదుపులో ఉంచుతుంది. తద్వారా గుండె జబ్బులు, స్ట్రోక్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది.

**డయాబెటిస్ నియంత్రణ:** చిలగడదుంప తీపిగా ఉన్నప్పటికీ, దీని గ్లైసిమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. ఇందులోని ఫైబర్ కారణంగా ఇది రక్తంలో చక్కెర స్థాయిలను ఒకేసారి పెంచకుండా, స్థిరంగా ఉంచడానికి సహాయపడుతుంది. కాబట్టి మధుమేహం ఉన్నవారు కూడా దీనిని పరిమితంగా తీసుకోవచ్చు.

చిలగడదుంపలను నూనెలో వేయించి చిప్స్ లాగా కాకుండా.. ఆవిరిపై ఉడికించి లేదా బేక్ చేసి తీసుకోవడం వల్ల అందే పోషకాలు పూర్తిగా అందుతాయి. బరువు తగ్గాలనుకునే వారికి, పిల్లల ఎదుగుదలకు ఇది ఒక పరిపూర్ణమైన పౌష్టికాహారం.



## ఫిట్‌నెస్, వెయిట్ లాస్ కోసం
# భోజనం మానేస్తున్నారా?





చాలామంది ఫిట్‌నెస్ ప్రయాణాన్ని ప్రారంభించగానే త్వరగా బరువు తగ్గాలనే ఆత్రుతతో భోజనం మానేయడం లేదా తక్కువ తినడం వంటి మార్గాలను ఎంచుకుంటారు. బ్రేక్‌ఫాస్ట్ స్కిప్ చేయడం, లంచ్ ఆలస్యం చేయడం లేదా కేవలం కాఫీలతో రోజు గడిపేయడం వంటి అలవాట్లు ఫిట్‌నెస్‌కు దారితీయకపోగా, మీ ఆరోగ్య పురోగతిని మరింత మందగింపజేస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఫిట్‌నెస్ నిపుణురాలు దీప్తి శర్మ సూచనల ప్రకారం, బరువు తగ్గడం అనేది కేవలం జిమ్‌లో కష్టపడటంపైనే కాకుండా, సరైన పోషకాహారం, నిద్ర, ఒత్తిడి నిర్వహణ మరియు శారీరక రికవరీపై ఆధారపడి ఉంటుంది.

**అతిగా తినే ప్రమాదం..**

పగటిపూట భోజనం మానేసే వారు సాయంత్రం వేళల్లో విపరీతమైన ఆకలికి గురవుతారు. దీనివల్ల రాత్రిపూట నియంత్రణ కోల్పోయి అతిగా తినడం లేదా అనారోగ్యకరమైన ఫాస్ట్ ఫుడ్స్ వైపు మొగ్గు చూపడం జరుగుతుంది. ఈ క్రమరహిత ఈటింగ్ ప్యాటర్న్ మీ జీర్ణవ్యవస్థను పూర్తిగా దెబ్బతీస్తుంది. ఫిట్‌నెస్‌ను సాధించాలంటే పస్తులుండటం పరిష్కారం కాదు, క్రమశిక్షణతో కూడిన జీవనశైలే కీలకం.

భోజనం మానేయడానికి బదులుగా, ప్రోటీన్, ఫైబర్ (పీచు పదార్థం), ఆరోగ్యకరమైన కొవ్వులు మరియు సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు కలిగిన సమతుల్య ఆహారాన్ని నిర్ణీత సమయాల్లో చిన్న చిన్న భాగాలుగా తీసుకోవాలి. ఇవి రోజంతా శక్తిని స్థిరంగా ఉంచి, మీ వర్కౌట్ పనితీరును మెరుగుపరుస్తాయి. క్రాష్ డైట్లు, డిటాక్స్ టీల వంటి తాత్కాలిక పద్ధతుల కంటే, దీర్ఘకాలంలో శరీరం బలంగా, ఆరోగ్యంగా మారేలా పౌష్టికాహారాన్ని అందించడమే అసలైన ఫిట్‌నెస్. సరైన పోషకాహారం, నిలకడైన జీవనశైలితోనే మీరు కోరుకున్న ఆరోగ్యకరమైన ఫిట్‌నెస్‌ను పొందగలరు. ఆకలిని నియంత్రించడం అంటే మానేయడం కాదు, శరీరానికి అవసరమైన ఇంధనాన్ని సరైన సమయంలో అందించడమేనని గుర్తుంచుకోండి.

## మేరు ఆత్మ గౌరవ భవన నిర్మాణానికి
# నిధులు కేటాయించాలి..
### టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు వినతి పత్రం సమర్పించిన మేరు సంఘం రాష్ట్ర నాయకులు



**హైదరాబాద్ (సింగిడి):** మేరు ఆత్మ గౌరవ భవన నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని మేరు ఆత్మ గౌరవ భవన ట్రస్ట్ చైర్మన్ కొవ్వూరు భాస్కర్ రావు తదితరులతో కూడిన ప్రతినిధి బృందం టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి.మహేష్ కుమార్ గౌడ్ ను కోరారు. బుధవారం మహేష్ కుమార్ గౌడ్ ను గాంధీ భవన్ లో మేరు సంఘం ట్రస్ట్ చైర్మన్ పొడిశెట్టి నర్సింగ్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మేరు సంఘం రాష్ట్ర నాయకులు కె.వెంకటేష్, దీకొండ నర్సింగ్ రావు, తాళ్ళ వెంకటేశ్వరరావు, యస్.బి.సంగె వార్, దీకొండ శ్రీనివాస్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేసారు. ఈ సందర్భంగా వారు మహేష్ కుమార్ గౌడ్ కు వినతి పత్రం సమర్పించారు. మేరు ఆత్మ గౌరవ భనం కోసం ఉప్పల్ భగాయత్ లో కేటాయించిన ఒక ఎకరం స్థలంలో మేరు సామాజిక,ఆర్థిక, విద్య, సాంస్కృతిక వికాసం,యువత, మహిళల ఉపాధి శిక్షణ నైపుణ్యానికి కేం కేంద్రంగా విలసిల్లే మేరు ఆత్మ గౌరవ భవన నిర్మాణానికి నిధులు కేటాయింపు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లాలని కోరారు.బీసీల ఆత్మ గౌరవ భవన నిర్మాణాలకు బడ్జెట్ కేటాయింపు విషయం ప్రభుత్వం దృష్టిలో ఉన్నదని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

## ఎంజీ సికింద్రాబాద్‌లో ఘనంగా ఆవిష్కరించిన సరికొత్త ఎంజీ మాజెస్టర్



**హైదరాబాద్ (సింగిడి):** ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ ఎంజీ (మోరిస్ గ్యారేజెస్) తన అత్యాధునిక ప్రీమియం ఎస్‌యూవీ ఎంజీ మాజెస్టర్ ను వైబ్రెంట్ మొబిలిటీ ఆధ్వర్యంలో ఎంజీ సికింద్రాబాద్ షోరూమ్‌లో ఘనంగా ఆవిష్కరించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ ముఖ్య అతిథిగా హాజరై వాహనాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంజీ ప్రతినిధులు బషీర్ బాబు ఖాన్, సిరాజ్ బాబుఖాన్ మీడియాతో మాట్లాడుతూ, ఎంజీ మాజెస్టర్‌లో పొందుపరిచిన ఆధునిక సాంకేతికత, అత్యున్నత భద్రతా ప్రమాణాలు, ప్రీమియం డిజైన్, సౌకర్యవంతమైన ఫీచర్ల గురించి వివరించారు.భారతీయ వినియోగదారుల అభిరుచు లకు అనుగుణంగా రూపొందించిన ఎంజీ మాజెస్టర్ ఆటోమొబైల్ రంగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, ఆటోమొబైల్ రంగ ప్రముఖులు, వినియోగదారులు పాల్గొన్నారు.


### ఎస్‌బీఐ క్రెడిట్‌కార్డు యూజర్లకు షాక్..
## ఈ కార్డులపై రివార్డు పాయింట్ల కోత

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్డ్ క్రెడిట్ కార్డు వినియోగదారులకు అలర్ట్. ఫోన్‌పేతో కలిసి తీసుకొచ్చిన కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డుల రివార్డు పాయింట్ ప్రోగ్రామ్‌లో ఎస్‌బీఐ కార్డ్ మార్పులు చేసింది. ఫోన్‌పే ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్ పర్పుల్ , ఫోన్‌పే ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్ సెలెక్ట్ బ్లాక్ రివార్డు పాయింట్లకు కొత్త పరిమితులను నిర్దేశించింది. జులై 1 నుంచి ఈ మార్పులు అమల్లోకి రానున్నాయి.

**ఫోన్‌పే- ఎస్‌బీఐ పర్పుల్**

ఫోన్‌పే ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్ పర్పుల్‌కు సంబంధించి ఫోన్‌పే యాప్, ఆన్‌లైన్ చెల్లింపులకు సంబంధించి నెలవారీ రివార్డ్ పాయింట్ల గరిష్ఠ పరిమితిని తగ్గించారు. గతంలో ఫోన్‌పే ద్వారా చేసే ఖర్చులపై గరిష్ఠంగా 1000 పాయింట్లు, ఇతర ఆన్‌లైన్ లావాదేవీలపై 1000 పాయింట్లు చొప్పున రివార్డు పాయింట్లు లభించేవి. కొత్తగా ఫోన్‌పేలో ఖర్చులను రెండు కేటగిరీలుగా విభజించారు. ఇన్సూరెన్స్ బిల్లు పేమెంట్లపై నెలకు గరిష్ఠంగా 250 పాయింట్లు మాత్రమే చెల్లించనున్నారు. ఇతర లావాదేవీలకు 750 పాయింట్లు లభిస్తాయి. ఆన్‌లైన్ ఖర్చులపై చెల్లించే రివార్డు పాయింట్లను వెయ్యి నుంచి 750కి కుదించారు.

## ఏఐ బూమ్‌తో
# ఆ ఉద్యోగాలకు కాసుల పంట.. ప్యాకేజీ రూ.1.85 కోట్లు..!



కృత్రిమ మేధ రాకతో ఉద్యోగాలు పోతాయన్న భయాలు ఎంతోకాలంగా ఉన్నాయి. అందుకు తగినట్లుగానే పలు కంపెనీలు లేఆఫ్‌లు ప్రకటించడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఓ రంగానికి మాత్రం ఇటీవలి కాలంలో విపరీతమైన డిమాండ్ పెరిగింది. అదే డేటా సెంటర్లకు భద్రత కల్పించే విభాగం. ఇందులో కొన్ని రోల్స్‌కు ఆయా కంపెనీలు ఏకంగా రూ.1.85కోట్లు వార్షిక ప్యాకేజీగా చెల్లిస్తున్నాయట..!

ఏఐ మోడళ్లు, క్లౌడ్ సర్వీసులను నడిపేందుకు అవసరమైన మౌలిక వసతుల కోసం కంపెనీలు బిలియన్ డాలర్ల కొద్దీ వెచ్చిస్తున్నాయి. ఇందులో డేటా సెంటర్లు కూడా ఒకటి. అయితే, కొంతకాలంగా ఈ మౌలిక సదుపాయాలకు పలు రకాలుగా ముప్పు ఎదురవుతోంది. చోరీలు, చొరబాట్లతో పాటు, గూఢచర్యం, డ్రోన్ దాడులు వంటివి ఆందోళన కలిగిస్తున్నాయి. అమెరికా - ఇరాన్ పరిస్థితులే అందుకు ఉదాహరణ. ఇటీవల పశ్చిమాసియాలో అమెరికాకు చెందిన పలు క్లౌడ్ సర్వీస్ ప్రొవైడర్లు, డేటా సెంటర్లను ఇరాన్ లక్ష్యంగా చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వీటి రక్షణ కోసం కంపెనీలు స్పెషలిస్ట్‌లను నియమించుకుంటున్నాయి.

ఓఎస్ యుగం ముగిసింది.. ఇది 'ఏజెంట్స్' శకం : సత్య నాదెళ్ల
డేటా సెంటర్ల భద్రతకు సంబంధించిన విభాగాల్లో నియామకాలు గత ఐదేళ్లలో నాలుగు రెట్లు పెరిగినట్లు తెలుస్తోంది. వీటిల్లో డేటా సెంటర్ల వద్ద భద్రతా ప్రమాణాలను నిర్ధరించడం, ముప్పులను ముందే అంచనా వేసి, వాటిని అడ్డుకునే విధంగా ఏర్పాట్లు చేయడం వంటి ఉద్యోగాలున్నాయి. ఈ పోస్టులకు ఆకర్షణీయమైన వేతనంతో పాటు పలు మెడికల్ ఇన్సూరెన్స్, డెంటల్, విజన్ ఇన్సూరెన్స్, పితృత్వ సెలవులు, భోజన వసతి వంటి అదనపు ప్రయోజనాలు కూడా కల్పిస్తున్నారు. ఈ రోల్స్‌కు బేసిక్ ప్యాకేజీ 1.43లక్షల డాలర్ల నుంచి 1.91లక్షల డాలర్ల వరకు ఉంటోంది. అంటే భారత కరెన్సీలో రూ.1.38కోట్ల నుంచి రూ.1.85కోట్ల ప్యాకేజీ చెల్లిస్తున్నారన్నమాట..!

ఇదిలా ఉండగా.. భారత్‌లోనూ డేటా సెంటర్ల పరిశ్రమ వేగంగా వృద్ధి చెందుతోంది. 2019లో వీటి సామర్థ్యం 350 మెగావాట్లు ఉండగా.. గతేడాది నాటికి అది 1.5-1.6గిగావాట్లకు పెరిగింది. దీంతో దేశంలో ఇండస్ట్రీ పరికరాల తయారీ సంస్థలకు గిరాకీ లభిస్తోందని నోమురా తెలిపింది. డేటా సెంటర్ల వృద్ధితో ఈ తయారీదారులకు 35 బిలియన్ డాలర్ల మార్కెట్ అవకాశాలు లభించనున్నట్లు అంచనా వేసింది.

# స్టాక్ మార్కెట్
Stock Market

### బీసీ గురుకులాల్లో 6,7,8,9 తరగతుల
### బ్యాక్‌లాగ్ రెండవ దశ
# సీట్ల జాబితా విడుదల
### ఇంటర్ ఫస్ట్ లిస్ట్ లో సీట్లు వచ్చిన విద్యార్థులు 4వ తేదీలోగా రిపోర్ట్ చేయాలి
### - ఎం జె పి ఇన్ ఛార్జ్ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య భట్టు

**హైదరాబాద్ (సింగిడి):** మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యాసంస్థల్లో 6, 7, 8 , 9 తరగతుల బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీ కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాల రెండో జాబితా ఈ రోజు (జూన్3) విడుదల చేశామని సొసైటీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య భట్టు(వట ఏ సి ) తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ గురుకుల పాఠశాలల్లో బ్యాక్‌లాగ్ సీట్లు కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసిన అభ్యర్థులు తమ ఫలితాలను సొసైటీ అధికారిక వెబ్ సైట్ లో పరిశీలించవచ్చు అని ఆయన పేర్కొన్నారు.
ప్రవేశ పరీక్షలో మెరిట్ సాధించిన విద్యార్థులకు సంబంధిత గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఫోన్ ద్వారా సమాచారం అందిస్తారని, విద్యార్థులు ఏ తేదీన పాఠశాలకు హాజరు కావాలి అన్న వివరాలు తెలియ చేస్తారని ఆయన బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. మెరిట్ లిస్ట్‌లో ఎంపికైన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు. సీట్ల కేటాయింపు,భర్తీ ప్రక్రియ ఈ నెల 5వ తేదీ నుంచి ప్రారంభమవుతుంది అని ఆయన తెలిపారు.బీసీ గురుకుల ఇంటర్ కోర్సుల్లో ఫస్ట్ లిస్ట్ లో సీట్లు వచ్చిన విద్యార్థులు ఈనెల 4వ తేదీ లోగా సంబంధిత కాలేజీలో రిపోర్ట్ చేయాలని డాక్టర్ మల్లయ్య భట్టు తెలిపారు.

## ఎస్‌బీఐలో రూ.3,00,000 డిపాజిట్ చేస్తే
# ఎంత వడ్డీ వస్తుందో తెలిస్తే షాకవుతారు..!

**దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ), తన వినియోగదారులకు ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఎఫ్‌డి)పై ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను అందిస్తోంది. వినియోగదారులు ఈ బ్యాంకులో కేవలం 7 రోజుల నుండి 10 సంవత్సరాల వరకు కాలపరిమితితో ఫిక్స్‌డ్ డిపాజిట్లను తెరవవచ్చు. ఎస్‌బిఐ ఒక ప్రభుత్వ రంగ బ్యాంకు, ప్రభుత్వ నియంత్రణలో ఉన్నందున, దాని వివిధ ఎఫ్‌డి పథకాలలో పెట్టుబడి పెట్టడం హామీతో కూడిన రాబడిని అందిస్తుంది.**



ఒక వ్యక్తి ఏదైనా నిర్దిష్ట ఎస్‌బిఐ ఎఫ్‌డి పథకంలో రూ.3 లక్షలు పెట్టుబడి పెడితే, మెచ్యూరిటీ సమయంలో వారు సుమారుగా రూ.1,58,974 స్థిర వడ్డీని సంపాదించవచ్చు. అందుకే సురక్షితమైన పెట్టుబడులు, హామీతో కూడిన ఆదాయం కోరుకునే వారు ఎస్‌బిఐ ఎఫ్‌డిలను ఒక నమ్మకమైన ఎంపికగా పరిగణిస్తారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ాదీ×) తన వినియోగదారులకు ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఖీణల)పై అద్భుతమైన వడ్డీ రేట్లను అందిస్తోంది. ఈ బ్యాంకు వివిధ కాలపరిమితుల ఖీణ పథకాలపై కనిష్ఠంగా 3.05 శాతం నుండి గరిష్ఠంగా 7.15 శాతం వరకు వడ్డీ రేట్లను అందిస్తుంది. ఎస్‌బీఐ అతి తక్కువ కాలపరిమితి గల ఖీణ, అంటే 7 రోజుల ఖీణ, వినియోగదారులకు 3.05% నుండి 3.65% వరకు వడ్డీ రేటును అందిస్తుంది.

46 రోజుల నుండి 179 రోజుల కాలపరిమితి గల ఎఫ్‌డీలపై ఈ బ్యాంకు 4.90% నుండి 5.50% వరకు రాబడిని అందిస్తుంది. అంతేకాకుండా, 180 రోజుల నుండి 210 రోజుల కాలపరిమితి గల ఎఫ్‌డీలు వినియోగదారులకు 5.65% నుండి 6.25% వరకు వడ్డీ రేటును అందిస్తాయి. ఒకవేళ వినియోగదారుడు ఎక్కువ కాలం పాటు పెట్టుబడి పెట్టాలనుకుంటే, ాదీ× 5 నుండి 10 సంవత్సరాల ఎఫ్‌డీలు ఒక మంచి ఎంపిక కావచ్చు. ఈ కాలపరిమితిలో మెచ్యూర్ అయ్యే ఎఫ్‌డీలపై ఈ బ్యాంకు 6.05% నుండి గరిష్ఠంగా 7.15% వరకు వడ్డీ రేట్లను అందిస్తుంది. రూ.3,00,000 డిపాజిట్‌పై రూ.1,58,974 వరకు స్థిర వడ్డీ లభిస్తుంది.

ఒక సగటు పౌరుడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 6 సంవత్సరాల ఎఫ్‌డీ పథకంలో రూ.3 లక్షలు పెట్టుబడి పెడితే, మెచ్యూరిటీ సమయంలో వడ్డీతో కలిపి మొత్తం రూ.4,30,120 అందుకుంటారు. అంటే, వారు ఆరు సంవత్సరాలలో సుమారుగా రూ.1,30,120 వడ్డీని సంపాదిస్తారు. అదే సమయంలో ఒక సీనియర్ సిటిజన్ అదే పథకంలో రూ.3 లక్షలు డిపాజిట్ చేస్తే, మెచ్యూరిటీ సమయంలో వారు మొత్తం రూ.4,56,276 అందుకుంటారు.

ఇందులో రూ.1,56,276 కేవలం వడ్డీ మాత్రమే ఉంటుంది. అంతేకాకుండా ఈ పథకం ద్వారా అత్యంత సీనియర్ సిటిజన్లు ఎక్కువగా ప్రయోజనం పొందుతారు. రూ.3 లక్షల డిపాజిట్‌పై ఆరు సంవత్సరాల తర్వాత వారు మొత్తం రూ.4,58,974 సంపాదిస్తారు. అందులో రూ.1,58,974 వడ్డీ రూపంలో ఉంటుంది.

ప్రభాతనవ SINGIDI తెలుగు దినపత్రిక
సింగిడి
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
గురువారం
13-8-2026

## బాలాజీనగర్ లో... కారు డ్రైవర్ బలవన్మరణం.



**జవహర్ నగర్, (సింగిడి):** కారు డ్రైవర్ మద్యానికి బానిసై బలవన్మరణానికి పాల్పడిన ఘటన జవహర్ నగర్ పీఎస్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదులు తెలిపిన కథనం ప్రకారం... జవహర్ నగర్ బాలాజీనగర్ మార్కెట్ గల్లీలో గడ్డం ఆంజనే యులు, భార్య ప్రేమలత, పిల్లలతో కలిసి నివసిస్తున్నారు. ఆంజనేయులు(36) గత కొంతకాలంగా ఆరోగ్యం బాగాలేక ఇంటి వద్దే ఉంటూ మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో 12నఇంట్లో ఎవరూ లేని సమయంలో కిచెన్ రూమ్ లో చీరతో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మధ్యాహ్నం భార్య ఇంటికి వచ్చి చూసేసరికి గడియపెట్టి ఉంది. వెనకభాగం నుంచి వెళ్ళి చూడగా ఫ్యాన్కు వేలాడుతూ విగతజీవిగా కనిపించాడు. వెంటనే చుట్టుప్రక్కల వారి సాయంతో కిందికి దించి చూడగా అప్పటికే మృతి చెంది కనిపించాడు. పోలీసులకు సమాచారం అందించగా... మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానాకు తరలించారు. భార్య ప్రేమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాటను సమీక్షించిన ఎమ్మెల్యే జిఎంఆర్..



**పటాన్చెరు, (సింగిడి):** రాబోయే స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో నిర్వహించనున్న వేడుకల పై పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. బుధవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని మండల విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులతో వేడుకలపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి ఏటా మాదిరిగానే సంస్కృతిక కార్యక్రమాలు, మార్చ్ ఫాస్ట్, తదితర కార్యక్రమాలు నిర్వహించనున్న ట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కార్యక్రమాలలో పాల్గొనేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనే ప్రతి పాఠశాలకు ఐదు వేల రూపాయల నగదు బహుమతి తో పాటు, ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించిన పాఠశాలలకు 20 వేలు, 15 వేలు, 10 వేల రూపాయలు అందించనున్నట్లు తెలిపారు. దేశ స్వాతంత్ర ఘట్టాలను, సంస్కృతిని మరిపించేలా కార్యక్రమాలు రూపొందించాలని సూచించారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం



**అల్వాల్, (సింగిడి):** సర్ ప్రక్రియ వలన ఆగిపోయిన ఇందిరమ్మ చీరలపంపిణీ ప్రారంభించడం జరిగిందని సి ఓ సురేష్ నాయక్, స్వరూప తెలిపారు. లబ్ధిదారులు గ్రూపు సభ్యులకు రేషన్ కార్డు ఉన్న వారికి పంపిణీ చేశారు. అల్వాల్ వార్డ్ ఆఫీసులో ఈ కార్యక్రమం చేపట్టారు ఇప్పటివరకు 75% చీరలు పంపిణీ చేశారని ఇకమీదట నాలుగు రోజులు మాత్రమే పంపిణీ జరుగుతుందని సి ఓ సురేష్ నాయక్, స్వరూప తెలియపరిచారు. అల్వాల్ జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఆరు సెంటర్లలో పంపిణీ జరుగుతున్నదని ఇట్టి అవకాశాన్ని వదలకుండా సద్వినియోగం వారు కోరారు.

## ఆషాఢమాస గోరింటాకు మహోత్సవం



**చేర్యాల (సింగిడి):** చేర్యాలలో ఆశా వర్కర్ల సమూహం ఆధ్వర్యంలో ఆషాడ మాస గోరింటాకు మహోత్సవానికి ముఖ్య అతిథులుగా చేర్యాల మున్సిపల్ చైర్మన్ ముస్త్యాల అరుణ. వైస్ చైర్మన్ మెడిసెట్టి ఉమా. కౌన్సిలర్లు కమలాపురం గీతాంజలి. కొమ్ము రాజేశ్వరి. మహమ్మద్ షరీఫా బేగం. హాజరై గోరింటాకు మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఆషాడ మాసంలో ప్రతి మహిళ గోరింటాకు పెట్టుకోవాలని అదేవిధంగా ప్రకృతి ప్రసాదించిన గోరింటాకు ఆరోగ్యరీత్యా చాలాఉపయోగపడుతుందని వారు ఈ సందర్భంగా చేర్యాల మహిళలకు పిలుపునిచ్చారు. ఆశా వర్కర్లు నిర్వహించిన ఇలాంటి కార్యక్రమం మహిళా సంఘాల కూడా నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేర్యాల ఆశా వర్కర్లు మరియు కో ఆప్షన్ నెంబర్ యాటకనకమ్మ. మహిళలు అత్యధికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పేదల హక్కుల... సాధనకై సిపిఐ పాదయాత్ర.

### సిపిఐ మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటపల్లి శంకర్.



**జవహర్ నగర్,(సింగిడి):** ప్రభుత్వం పేదోడికి సొంతంటి కలను సాకారం చేస్తానంటూ ప్రకటిస్తుంటే ...20 ఏళ్ల క్రితం నాటి ఇళ్లను కూలగొట్టి కట్టు కుంటే తప్పేంటని రెవెన్యూ యంత్రాంగం తీరుతో ప్రజల్లో భయం నెలకొందని పేదలపై పగబట్టి నేలమట్టం చేస్తామంటే ఊరుకోబోమని పేదల హక్కుల సాధనకై సిపిఐ అలుపెరగని పోరాటం చేస్తుందని సిపిఐ మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటపల్లి శంకర్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సిపిఐ నిర్వహిస్తున్న పాదయాత్రను పురస్కరించుకొని బుధవారం మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లోని గిరి ప్రసాద్ నగర్ లో సిపిఐ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటపల్లి శంకర్ ఆధ్వర్యంలో సమస్యలపై కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పది రోజులుగా మిషన్ భగీరథ నీరు మురికి మయంగా వస్తున్నా అధికారులకు పట్టింపులేదని ప్రజల అనారోగ్యం పాలవుతుంటే కనువిప్పు కలుగుతలేదా? అంటూ ప్రశ్నించారు. గిరిప్రసాద్ నగర్లో నెలకొన్న మౌలిక వసతులపై పాద యాత్ర చేస్తూ తెలుసుకున్నారు. ఏళ్లు గడుస్తున్నా డ్రైనేజీ, సిసి రోడ్డు లేక ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని దుయ్యబట్టారు. అనారోగ్యానికి గురైన సిపిఐ గిరి ప్రసాద్ శాఖ కార్యదర్శి సత్యం ను పలువురు నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నరసింహ, యాదగిరి, వెంకటాచారి, స్వరూప రవి నాయక్, కుమార్, కురుమయ్య, మల్లికా, సూర్యం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా కబ్జా చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టర్ హైమావతి





**సిద్ధిపేట బ్యూరో, (సింగిడి):** : ప్రభుత్వ భూములను ఆక్రమణలకు గురికాకుండా, వాటికి సర్వే నిర్వహించి హద్దులు పెట్టి, చుట్టూ ఫెన్సింగ్ వేసుకోవాలని జిల్లా కలెక్టర్ హైమావతి తహసిల్దార్ లను ఆదేశించారు. బుధవారం రోజున రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామ శివారులోని 265 సర్వే నెంబర్ లో గల 6 ఎకరాలు, రాయపోల్ మండల కేంద్రంలోని 729 సర్వే నంబర్ లో గల 5 ఎకరాల ప్రభుత్వ స్థలాలను జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా లో అన్ని మండలాల్లో ప్రభుత్వ స్థలాల రికార్డు లను పరిశీలించి వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. ఆ ప్రాంతంలో ప్రభుత్వం స్థలం ఎంత, ఎంత ఆక్రమణకు గురైన పూర్తి సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. ప్రభుత్వ భూమి చుట్టూ పకడ్బందీగా సర్వే నిర్వహించి హద్దులు పెట్టుకుని చుట్టూ ఫెన్సింగ్ వెయ్యాలని తహసీల్దారులను ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం గురి కాకుండా, అక్రమంగా కబ్జా చేసిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని తహశీల్దార్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఏ పథకం ప్రవేశపెట్టిన అలాగే మండలంలో తహసిల్దార్, పోలీస్, ఇతరత్ర భవన నిర్మాణాలకు ఈ సర్వే నంబర్ లలో అనువైన స్థలాలను ఎంపిక చేసి త్వరలో నిర్మాణాలకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ చంద్రకళ, తహసిల్దార్ కృష్ణ మోహన్, సర్వే, రెవెన్యూ, గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## పెన్షన్ కు అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

### కమిషనర్




**చేవెళ్ల (సింగిడి):** చేవెళ్ళ మున్సిపాలిటీ పరిధిలో 'చేయూత' సోషల్ సెక్యూరిటీ పెన్షన్ పథకం ఫేజ్-1 కింద అర్హులైన వారి నుండి నూతన పెన్షన్ల లకు అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, మున్సిపల్ కమిషనర్ తెలిపారు.. ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, డయాలసిస్ బాధితులతో పాటు పలు వర్గాలకు చెందిన అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

**దరఖాస్తు చేసుకోవడానికి**
**కావాల్సిన పత్రాలు నిబంధనల వివరాలు**
**వివిధ వర్గాల పెన్షన్లకు కావలసిన పత్రాలు అర్హతలు:**
**కామన్ పత్రాలు (అన్ని వర్గాలకు తప్పనిసరి):**

--నింపిన దరఖాస్తు ఫారం
-పాస్‌పోర్ట్ సైజు ఫోటో
-ఆధార్ కార్డు జిరాక్స్
-బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్
-రేషన్ కార్డు (ఫుడ్ సెక్యూరిటీ కార్డు) లేదా రెవెన్యూ శాఖ జారీ చేసిన వార్షిక ఆదాయ ధృవీకరణ పత్రం
-వయస్సు రుజువు పత్రం (జనన ధృవీకరణ పత్రం పాఠశాల సర్టిఫికేట్ ఓటర్ కార్డు)

-కేటగిరీ వారీగా అదనంగా అవసరమయ్యే పత్రాలు:

**1. -వితంతువులు:**
-భర్త మరణ ధృవీకరణ పత్రం (డెత్ సర్టిఫికేట్)
-వయోపరిమితి: 18 సంవత్సరాలు పైబడిన వారు

**2. -దివ్యాంగులు:**
-సదరం సదరం, యూడిడ్ సర్టిఫికేట్
-(మైనర్ పిల్లవాడికి వైకల్యం ఉంటే జాయింట్ అకౌంట్ అవసరం)

**3. -ఒంటరి మహిళలు:**
-విడాకుల పత్రం కోర్టు ఆర్డర్ విడిపోయినట్లు తెలిపే పత్రం
-తహసిల్దార్ స్థాయి విచారణ నివేదిక
-వివాహితలకు 18 ఏళ్లు, అవివాహితలకు 30 ఏళ్లు నిండి ఉండాలి (ఒక సంవత్సరం లేదా అంతకంటే ఎక్కువ కాలం విడిపోయి ఉండాలి).

**4. -గీత కార్మికులు :**
-కల్లు గీత సహకార సంఘం సభ్యత్వ ధృవీకరణ, ఎక్సైజ్ శాఖ ధృవీకరణ పత్రం
-వయోపరిమితి: 50 సంవత్సరాలు పైబడిన వారు

**5. -చేనేత కార్మికులు:**
-హ్యాండ్లూమ్స్ ఁ టెక్స్‌టైల్స్ శాఖ ధృవీకరణ పత్రం
-వయోపరిమితి: 50 సంవత్సరాలు పైబడిన వారు

**6. -ఫైలేరియా బాధితులు:**
-గ్రేడ్-××, ××× ఫైలేరియా బాధితుల ధృవీకరణ పత్రం డి ఎం, హెచ్ ఓ ద్వారా నమోదైన ధృవీకరణ.

**7. -డయాలసిస్ బాధితులు:**
-నిరంతరం డయాలసిస్ చికిత్స పొందుతున్నట్లు వైద్య ధృవీకరణ పత్రం
-ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా నమోదు పత్రాలు. ఇప్పటికే పెన్షన్ పొందుతున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, రెండోసారి సమర్పించే దరఖాస్తులు పరిగణనలోకి తీసుకోబడవని కమిషనర్ స్పష్టం చేశారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను అవసరమైన అన్ని ధృవీకరణ పత్రాలు, గుర్తింపు కార్డుల జిరాక్స్ జతచేసి చేవెళ్ళ మున్సిపల్ కార్యాలయంలో వెంటనే అందజేయాలని కోరారు.
-సందేహాలు ఉన్నట్లయితే మున్సిపల్ సిబ్బందిని సంప్రదించి సమాచారం తెలుసుకోవచ్చని సూచించారు.

## రోడ్డు భద్రత సైబర్ నేరాలు మూఢ నమ్మకాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కనువిప్పు కళా ప్రదర్శనలో చేర్యాల సిఐ బానోత్ రమేష్ నాయక్, ఎస్సై అపూర్వ రెడ్డి పిలుపు



**చేర్యాల, (సింగిడి):** జిల్లా కలెక్టర్ , జిల్లా పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాల్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి పోలీస్ కనువిప్పు తెలంగాణ సాంస్కృతిక సారధి సంయుక్త ఆధ్వర్యంలో చేర్యాల మండలం కాశేగుడిసెలు గ్రామంలో మంగళవారం రాత్రి రోడ్డు ప్రమాదాల నివారణ సైబర్ నేరాల పై డ్రగ్స్ నివారణ మూఢ నమ్మకాల పై పోలీస్ కనువిప్పు బృందం మరియు తెలంగాణ సారధి కళాబృందం ద్వారా ప్రజలను చైతన్య పరచగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చేర్యాల సిఐ బానోత్ రమేష్ నాయక్ హాజరై మాట్లాడుతూ సైబర్ నేరాల పై జాగ్రత్తగా ఉండాలని మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని బ్యాంకుఅధికారులు అని ఫోన్ చేస్తే నమ్మవద్దు అని అకౌంట్ డీటెయిల్స్ పర్సనల్ గుర్తుతెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దు అని ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారుయువత బెట్టింగ్ లకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఆన్లైన్ గేమ్స్ ఆడి మీరు మీ కుటుంబాలను రోడ్డున పడవేయవద్దని కోరారు చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్యచేసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దు అని మరియు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రతి ఒక్కరు హెల్మెట్ వాడాలని సూచించారు, యువత గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడొద్దని విలువైన జీవితాలు ఆగం చేసుకోవద్దని కోరారు, చేర్యాల ఎస్ఐ అపూర్వరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి పిల్లలకు బాధ్యత నేర్పించాలని ప్రజలు మూఢనమ్మకాలను వీడాలని శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఏదైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 112 కు ఫోన్ చేయాలని ప్రజలను కోరారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, కనువిప్పు బృందం బాలు, రాజు, తిరుమల, అశోక్, మరియు తెలంగాణ సాంస్కృతిక సారధి టీమ్ లీడర్ శ్యామ్, సాంస్కృతిక సారధి కవి గాయకులు పిన్నింటి రత్నం, సనువాల కనకయ్య, డాక్టరేట్ పన్నీరు శ్రీనివాస్, గెంటే హరిప్రసాద్, ఎల్ల సిద్దులు, బండారు నర్సింలు, చెదిరి పద్మ, సల్ల మమత, తదితర కళాకారులు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు

## మహదేవపురం డివిజన్ లో ఘనంగా హర్ ఘర్ తిరంగా

### వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరైన రావుల శేషగిరి







**కుత్బుల్లాపూర్, (సింగిడి):** హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మహదేవపురం డివిజన్ మురళి కృష్ణ, శ్రీధర్, లక్ష్మణ్, శారద, మంజు, శివానంద్ ఆధ్వర్యంలో దేవేందర్ నగర్ లోని వైష్ణవి హై స్కూల్, వద్ద ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర మున్సిపల్ సెల్ కో-కన్వీనర్, గాజులరామారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్య అతిథగా హాజరై కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించారు. రావుల శేషగిరి తో పాటు హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఇన్‌చార్జ్ పద్మ ప్రసాద్ హాజరయ్యారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ దేశభక్తి మన గుండెల్లో ఉంటే జాతీయ జెండా ప్రతి ఇంటిపై రెపరెపలాడాలి. ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం ఎగురవేయాలి. హర్ ఘర్ తిరంగా – ప్రతి ఇంటా దేశభక్తి!" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, రావుల పృథ్వీ, కరస్పాండెంట్ బాలరాజ్, ప్రిన్సిపల్ మహేష్, రాజు, రచ్చ చక్రధర్, సత్యనారాయణ, పాపాన్ని కృష్ణ, రాంబాబు సోమేశ్ గురు స్వామి, రాంబాబు, సరోజిని, యువమోర్చా సభ్యులు భరత్, మంజునాథ్, విక్రమ్, సాయి నాథ్ యాదవ్, కిరణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

### పిడిఎస్‌యు. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్




**సంగారెడ్డి ప్రతినిధి (సింగిడి):** పెండిం గ్‌లో ఉన్న రూ. 10,500 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని, 23 వేల ప్రభుత్వ పాఠశాలల మూసివేత నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు.) ఆధ్వర్యంలో బుధవారం సంగారెడ్డిలో భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ నుంచి దాదాపు 2 వేల మంది విద్యార్థులతో ర్యాలీగా బయలుదేరి ఎం.ఆర్.ఓ. కార్యాలయం వరకు చేరుకున్నారు. అనంతరం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎం.ఆర్.ఓ.కు అందజేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు. జిల్లా ప్రధాన కార్యదర్శి కె. శ్రీకాంత్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యార్థులకు పెద్దపీట వేస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఆచరణలో పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేసే విధంగా నిర్ణయాలు తీసుకుంటోందని విమర్శించారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి విద్యను కొనసాగిస్తున్నారని తెలిపారు. రూ. 10,500 కోట్ల మేర పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయకపోవడం వల్ల వేలాది మంది విద్యార్థులు చదువులు కొనసాగించలేని పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగానే విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో 23 వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేయాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని కోరారు. పాఠశాలల మూసివేత వల్ల ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు, అవసరమైన సంఖ్యలో ఉపాధ్యాయులు, స్కావెంజర్లను నియమించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా పాఠశాలలను మూసివే స్తామని చెప్పడం సరికాదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా విద్యారంగ సమస్యలను పరిష్కరించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని శ్రీకాంత్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. జిల్లా ఉపాధ్యక్షులు ఎం.డి. ఇస్మాయిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాల్, సునీల్, మహేష్, కరణ్, సల్లు, వీరమణి, ఐశ్వర్య, రేణుక, బాలాజీ, శశికాంత్ తదితర నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాంను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్ధిపేట బ్యూరో, (సింగిడి):** జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హైమావతి కలెక్టరేట్ పక్కనగల ఈవీఎం గోదాంను బుధవారం రోజున క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. నెలవారీ పరిశీలనలో భాగంగా గోదాం చుట్టూ తిరిగి రక్షణ ఏర్పాట్లను పరిశీలించారు. లాగ్ బుక్ చెక్ చేసి విజిటర్స్ రిజిస్టర్ లో సంతకం చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం చుట్టు సిసి కెమెరాల పనితీరు, పోలీస్ అధికారులు 24/7 గట్టి బందోబస్తు నిర్వహించాలని అన్నారు. ఈవిఎం గోదాం పరిసర ప్రాంతాన్ని పర్యవేక్షణ చెయ్యాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

### ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ (ఎఫ్ఎఫ్ఎస్)యాప్ ద్వారా మాత్రమే

## ఎరువుల పంపిణీ

### ఏవో రామకృష్ణా రెడ్డి



**వికారాబాద్, (సింగిడి):** రైతులకు ఎరువులు పారదర్శకంగా, అవసరానికి అనుగుణంగా, సులభత రంగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ అనే నూతన డిజిటల్ విధానాన్ని అమలులోకి తీసుకువచ్చిందని ఈ విధానంలో భాగంగా 2026 ఆగస్టు 6వ తేదీ నుండి మోమిన్‌పేట్ మండలంలోని రైతులకు ఎరువుల పంపిణీ పూర్తిగా (ఎఫ్ఎఫ్) యాప్ ద్వారానే నిర్వహించబడుతుందని మోమిన్ పేట ఏవో రామకృష్ణ రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు అమలులో ఉన్న విధానానికి భిన్నంగా, ఇకపై రైతులు తమ సాగు అవసరాలకు అనుగుణంగా ముందుగానే యాప్‌లో నమోదు చేసుకుని ఎరువులను బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. రైతు వివరాలు, సాగు భూమి, పంట వివరాలు, అవసరమైన ఎరువుల సమాచారం ఆధారంగా ఎరువుల పంపిణీ ప్రక్రియ జరుగుతుంది. దీనివల్ల రైతులకు అవసరమైన ఎరువుల ప్రణాళిక మరింత సమర్థవంతంగా రూపొందించబడటంతో పాటు పంపిణీ ప్రక్రియలో పారదర్శకత పెరుగుతుందన్నారు. ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్‌లో రైతులు ఎలా నమోదు చేసుకోవాలని సూచించారు. రైతులు తమ ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్‌లో గోగుల్ ప్లే స్టోర్ ద్వారా ఎఫ్ఎఫ్ డౌన్ చేసుకుని నమోదు చేసుకోవాలని అన్నారు. ఫార్మర్ ఐడి ఉన్నరైతులు ఫార్మర్ ఐడి లేదా ఆధార్ సంఖ్య ద్వారా లాగిన్ అయ్యి, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపి ద్వారా తమ వివరాలను ధృవీకరించుకోవచ్చని, ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత రైతు భూమి వివరాలు స్వయంచాలకంగా యాప్‌లో అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఈ నేపథ్యంలో రైతులు తమకు అనుకూలంగా ఉన్న ఈ ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా సులభంగా పొందవచ్చని ఆయన తెలిపారు.

## ఘనంగా తిరంగా యాత్ర



**జిన్నారం(సింగిడి):** జిన్నారం మండల కేంద్రమైన జిన్నారం లో భారతీయ జనతా జనతా పార్టీ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో యువకులు విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొని జిన్నారం మండల కేంద్రంలో దేశభక్తి నినాదా లతో త్రివర్ణ పతాకం చేత పట్టుకొని వాడ వాడలా భారీగా ర్యాలీ తీయడం జరిగింది. కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ వైస్ చైర్మన్ వంగేటి ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు కురుపల్లి నర్సింగరావు, జిన్నారం మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి, జిన్నారం మున్సిపల్ బిజెపి ఇన్చార్జి శంషాబాద్ రాజు, కౌన్సిలర్లు స్వప్న రాజేందర్రెడ్డి, వై కుమార్, బి వెంకటేష్, వివేకానంద స్కూల్ ప్రిన్సిపాల్ కర్ణాకర్ సాగర్ రెడ్డి, ప్రతిభ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, జిన్నారం గవర్నమెంట్ కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు బిజెపి నాయకులు పూడూరు సుధాకర్, గొర్ల శ్రీనివాస్ యాదవ్, చిత్తర్ యాదవ్, కమ్మరి కృష్ణ, దేవేందర్, బుక్క బిక్షపతి, ప్రవీణ్ జి లక్ష్మణ్, పరమేష్ ఎల్లన్న అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా నారాయణ

## ఆస్పైర్ కార్యక్రమం




**అల్వాల్, (సింగిడి):** శిల్పకళ వేదికలో నారాయణ విద్యాసంస్థల ఆ స్పైర్ (aspiresummit) 3.0 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలోనారాయణ అల్వాల్ శాఖ వారుపాల్గొన్నారు. నారాయణ విద్య సంస్థల అధినేత రమాఆధ్వర్యంలోవివిధ విభాగాలలోజరిగిన ఎంపికలోఅల్వాల్ నారాయణ పాఠశాల ముందంజలో నిలబడి అందరి మన్నలను అందుకుంది, ఈ కార్యక్రమంలో నారాయణ సంస్థల అధ్యక్షుడు డీజీఎం గోపాల్ రెడ్డి, ఏజిఎం పురుషోత్తం రెడ్డి, కోఆర్డినేటర్ కిరణ్, అంబిక, ప్రిన్సిపల్ ఉమా, ఈ కిడ్స్ కోఆర్డినేటర్ అంబిక, ఆకాడ మిక్ డీన్స్ శైలజ, రజిత, ఈ కిడ్స్ విపి హర్షిత, ఏవో మల్లికార్జున్, పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.

## –చేవెళ్ల టీఎస్ మోడల్ స్కూల్ పీఎం శ్రీ నిధుల అవకతవకలపై విచారణ జరపాలి

### –పాఠశాల విద్య కమిషనర్ కు ఫిర్యాదు చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు..



**చేవెళ్ళ, (సింగిడి):** చేవెళ్ల పట్టణ కేంద్రంలోని టీఎస్ మోడల్ స్కూల్లో పీఎం శ్రీ నిధుల అవకతవకలపై ఎస్ ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాల విద్య కమిషనర్ గ ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి , చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ చేవెళ్ల పట్టణ కేంద్రంలోని టీఎస్ మోడల్ స్కూల్లో విద్యార్థుల కెరీర్ గైడెన్స్, బతుకమ్మ సంబరాలు, చైల్డ్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ, యోగ టీచర్ రెండు రోజులు మాత్రమే క్లాసులు నిర్వహిస్తే 59 వేల రూపాయలు యోగా టీచర్ అకౌంట్లో వేసి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని అలాగే రామోజీ ఫిలిం సిటీ జూ పార్క్ విహార యాత్ర కు సంబంధించి 734 మంది విద్యార్థులు ఒక్కో విద్యార్థి నుంచి 700 రూపాయలు అదనంగా వసూలు చేశారని క్రీడా సామాగ్రి కొనుగోలులో అవి నీతి జరిగిందని వాటిపై విచారణ జరిపి బాధ్యులను సస్పెండ్ చేయాలని డిమాం డ్ చేశారు. స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ నవీన్ కోలాస్ వెంటనే స్పందించారు. విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుం టామని ఎస్ఎఫ్ఐ నాయకులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు అల్లి దేవేందర్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు కార్తీక్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సీ మోర్చా అధ్యక్షుడు నరసింహ...



**చేవెళ్ల, (సింగిడి):** నూతనంగా ఎన్నికైన రంగారెడ్డి రూరల్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు నరసింహను చేవెళ్ల మున్సిపల్ బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. బీజేపీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అతెల్లి అనంతరెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వైభవ్‌రెడ్డి ఎస్సీ మోర్చా కార్యదర్శి అశోక్ ఆధ్వర్యంలో నరసింహను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన నరసింహకు నాయకులు శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పత్తి సత్యనారాయణ, చేగురి ప్రవీణ్ రెడ్డి, నాగరాజు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,, జయసింహారెడ్డి, గణేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేయూత కొత్త పెన్షన్ల దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం

### 7 రకాల కేటగిరీలకు మాత్రమే అవకాశం

### అమరచింత ఎంపీడీవో శ్రీనివాసులు



**అమరచింత, (సింగిడి)::** రాష్ట్ర ప్రభుత్వం చేయూత పెన్షన్ పథకం కింద కొత్త పెన్షన్ల మంజూరుకు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందని అమరచింత మండల ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. అర్హులైన వారు నిర్ణీత ఫారంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ఫారంలో వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, నేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, డయాలసిస్ రోగులు, తలసేమియా బాధితులు అనే 7 కేటగిరీలలో ఏది వర్తిస్తే దాన్ని ఎంపిక చేసుకొని దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధృవీకరణ, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తప్పనిసరిగా జత చేయాలి. కేటగిరీని బట్టి అదనంగా భర్త మరణ ధృవీకరణ, యు డి ఐ డి సర్టిఫికెట్, సంఘం సర్టిఫికెట్ వంటి పత్రాలు సమర్పిం చాలని తెలిపారు. అర్హులు తమ గ్రామ సచివాలయం , మండల కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు.

### తలకొండపల్లిలో కంటి శుక్లాల ఆపరేషన్ల పేషెంట్లకు పునః సమీక్ష





**ఆమనగల్లు, (సింగిడి)::** తలకొండపల్లి పట్టణ కేంద్రంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో గత నెలలో ఉచిత కంటి వైద్య శిబిరంలో ఆపరేషన్లు చేయించుకున్న 153 మంది పేషెంట్లకు పునః సమీక్ష కార్యక్రమం నిర్వహించారు. చెన్నై శంకర నేత్రాలయ వైద్య బృందం పేషెంట్ల కంటి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి తగు సలహాలు అందించింది. పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టామని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారాలు తప్ప పథకాల అమలు లేదు

### సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు





**అమరచింత, (సింగిడి):** అమరచింత మండలకేంద్రం లోని షాదీ ఖాన లో2వ రోజు సిపిఎం రాజకీయ శిక్షణతరగతులు బి. వెంకటేష్ అధ్యక్షతన జరిగాయి. ఈ శిక్షణా తరగతులకు సిపిఎంజిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులుముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాక ముందు 420హామీల తో మేనిఫెస్టో పెట్టి అధికారం లోకి వచ్చాక అమలు లో చిత్త శుద్ధి లోపించందని ఏద్దేవాచెశారు. చేయూత మరియు అన్ని సంక్షేమ పథకాల అమలు లకు ప్రజా పాలన లోదరఖాస్తు లు తీసుకోని వాటి ఆధారంగా అర్హులకు స్కీం వర్తింప చెయ్యాలనిచెప్పి మళ్లీ పదే పదే దరఖాస్తు లు స్వీకరిం చాడం ఏమిటని దుయ్యాబట్టారు. అదేవిదంగా లిభూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద ఏడాదికి12000ఇస్తామని రెండున్నర యేండ్లలో కేవలం 6000ఇచ్చి చేతులు దులుపుకు న్నారని విమర్శించారు. చేయూత పెన్షన్ ల్లో వృద్ధాప్య బీడి కార్మికులకుకూడ అమలు చేయాలనీ డిమాండ్ చెశారు. ఇందిరమ్మ ఇండ్లు బేస్ మెంట్ వేసుకున్నవా రికి కూడ రెండవ విడత లో ఇవ్వాలని కోరారు. అన్ని రకాల పెన్షన్ లురెట్టింపు కు పెంచాలని. మహిళలకు రూ ,2500నగదు తో పాటు భూమి లేని పేదలకు కూడ రైతు బందు తరహాలో బీమా అమలు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఎంజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. యస్. గోపి. సీనియర్ నాయకులు. మహామూద్‌బుచ్చన్న టీ. గోపాల్. ఆర్ ఎన్. రమేష్ యస్. అజయ్ టీ. రాఘవేంద్ర. ఎమ్. వెంకట్రా ములు. 7వ వార్డు కౌన్సిలర్ చెన్నం శెట్టి మాధవి కో ఆప్షన్ సభ్యులుషాజహాన్ బేగం. బేక్కేశి విష్ణు. పి. వెంకటేష్. రాఘవ లుథర్. షేక్ పాషా. మనివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలి

### మున్సిపల్ కమిషనర్ ఎ. నరేష్ కుమార్




**అమరచింత, (సింగిడి)::** ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో వివిధ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగంగా అమలు చేయాలని మున్సిపల్ కమిషనర్ నరేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం మున్సిపాలిటీ కార్యాలయంలో వివిధ శాఖల సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్షన్ దరఖాస్తుల పరిశీలన, వెరిఫికేషన్ మరియు పంపిణీ ప్రక్రియపై చర్చించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వెంటనే పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, నీటి వృథాను అరికట్టడం పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై కూడా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం దరఖాస్తులు, లబ్ధిదారుల వివరాలు మరియు క్షేత్రస్థాయి పరిశీలనను సమీక్షించి, అర్హులకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం లబ్ధి చేకూరేలా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు డ్రెస్‌ల కుట్టింపు మరియు పంపిణీ ప్రక్రియను సమీక్షించి, నాణ్యమైన యూనిఫాంలు సమయానికి అందించాలని సూచించారు. ఆస్తి పన్ను బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి, మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేయాలని బిల్ కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పారిశుధ్యం, నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ మరియు పన్ను వసూళ్లలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ సీత్యా నాయక్, మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు, ఆర్పీలు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాస రచన పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం



**ఆమనగల్లు, (సింగిడి):** లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్లాస్టిక్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా తలకొండపల్లి జూనియర్ కళాశాలలో వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం వంటి అంశాలపై విద్యార్థులు ఉత్సాహంగా వ్యాసాలు రాశారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు సెక్రటరీ లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి బహుమతు లు అందజేశారు. పోటీల్లో ప్రథమ బహుమతి పి. వినయ్ కుమార్, ద్వితీయ బహుమతి నరేష్, తృతీయ బహుమతి నిఖిత, కావేరి సాధించారు. విజేతలను లయన్స్ క్లబ్ ప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు అభినందించారు. ఈ సందర్భంగా లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో చురుకైన పాత్ర పోషించా లని అన్నారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలను ఉపయోగిస్తూ ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీచరణ్, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, ప్రణీష, ప్రమీల, పద్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లులో ఘనంగా వందేమాతరం యువ సమ్మేళనం






**ఆమనగల్లు, (సింగిడి):** ఆమనగల్లు పట్టణంలో బుధవారం వందేమా తరం 150 సంవత్సరాల స్ఫూర్తితో మరియు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఘనంగా యువ సమ్మేళనం నిర్వహించారు. స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి స్వయం సేవకులు, విద్యార్థులు, యువత పెద్దఎత్తున హాజరయ్యారు. దేశ నిర్మా ణంలో యువత కీలక పాత్ర పోషించాలని, జాతీయ విలువలను కాపాడుతూ సమా జ సేవ లో ముందుండాలని వక్తలు పిలుపునిచ్చారు. యువతలో దేశభక్తి, క్రమశిక్ష ణను పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

## పాల్మ్ లీఫ్ క్రాఫ్ట్ అల్లికలపై మహిళలకు ప్రత్యేక శిక్షణ

**ఆమనగల్లు, (సింగిడి):** కడ్తాల మండలం సరికొండ గ్రామంలో పాల్మ్ లీఫ్ క్రాఫ్ట్ అల్లికలపై మహిళలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ మహేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా డెవలప్మెంట్ కమిషనర్ హ్యాండీ క్రాఫ్ట్ సర్వీస్ అసిస్టెంట్ డైరక్టర్ సువర్ణచల తన బృందంతో కలిసి పాల్గొన్నారు. ప్లాస్టిక్ నిర్మూలన లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. శిక్షణ పొందే మహిళలకు రోజువారీ కూలిగా రూ. 300 అందజేస్తామని, 25 రోజుల శిక్షణ అనంతరం కేంద్ర ప్రభుత్వం నుండి సర్టిఫికెట్ ప్రదానం చేస్తామని వెల్లడించారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.




### డ్రోన్ కలుపు మందు పిచికారీతో నాలుగు ఎకరాల పత్తి పంట ధ్వంసం



**ఆమనగల్లు, (సింగిడి):** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సంకటోనిపల్లి గ్రామానికి చెందిన రైతు వసంత రవి ఐదు ఎకరాలలో పత్తి సాగు చేయగా, పక్క పొలంలో డ్రోన్ ద్వారా పిచికారీ చేసిన కలుపు మందు పడి నాలుగు ఎకరాల పంట పూర్తిగా దెబ్బతింది. దీంతో సుమారు 4 లక్షల నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఏఎంసీ డైరెక్టర్ తాళ్ల రవీందర్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి బాధిత రైతును పరామర్శించారు. ప్రభుత్వం నిషేధించిన కలుపు మందును విక్రయిస్తున్న ఫర్టిలైజర్ దుకాణాలపై, నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

### విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ



**ఆమనగల్లు, (సింగిడి):** ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉచిత నోటు పుస్తకా లను పంపిణీ చేశారు. ఈ విద్యా సంవత్సరంలో ఇంటర్మీడి యట్ విద్యార్థులకు కూడా విద్యార్థి కిట్లను అందజేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు ప్రిన్సిపాల్ మాధవరావు తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ సదుపాయా లను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జైపాల్, పర్వతాలు, నాగమణి, కృష్ణయ్య, విష్ణు, రవి, అలివేలు, లైబ్రరియన్ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

### పర్యావరణ పరిరక్షణకు

## ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### లయన్స్ క్లబ్ పిలుపు



**ఆమనగల్లు, (సింగిడి):** పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం, భవిష్యత్ తరాలకు స్వచ్ఛ మైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్ ఆధ్వర్యంలో తలకొండపల్లిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ హరిత చైర్మన్ లయన్ అర్థం మనోహర్, లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్ సెక్రటరీ లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో చెట్లు, మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పెరుగు తున్న కాలుష్యం, వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్క లు నాటడం ఒకరోజు కార్యక్రమంగా కాకుండా నిరంతర బాధ్యతగా కొనసాగాలని వారు పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించి, అది పెద్ద చెట్టుగా ఎదిగే వరకు శ్రద్ధ తీసుకోవడం ద్వారా మాత్రమే కార్యక్రమానికి పూర్తి సార్థకత చేకూరుతుందని తెలిపారు. గ్రామాలు, పాఠశాలలు, రహదారుల వెంట విస్తృతంగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు, యువత పర్యావరణ పరిరక్షణలో చురుకుగా పాల్గొనాలని, మొక్కల ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని లయన్స్ ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్ మోహన్ రెడ్డి, పీఆర్ఓ లయన్ పాషాతో పాటు ఉపాధ్యాయులు సరిత, దీప్తి, అఖిల పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్లు చేపడుతున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు. “మొక్క నాటడం మన బాధ్యత... మొక్కను సంరక్షించడం మన కర్తవ్యం” అనే సందేశంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# ధర్మసమాజ్ పార్టీకి రాజీనామా లేఖ..!

## దొడ్ల నాగరాజు దారి ఎటువైపు?



**రేవల్లి,ఏదుల, (సింగిడి):** ఉమ్మడి గోపాల్ పేట ప్రాంత రాజకీయాల్లోయువ నాయకుడు దొడ్ల నాగరాజు తీసుకున్న తాజా నిర్ణయం ఇప్పుడుహాట్ టాపిక్‌గా మారింది. సుమారు 11 ఏళ్లుగా ధర్మసమాజ్ పార్టీలో కొనసాగినఆయన పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు ఏదుల మండల పార్టీ అధ్యక్ష పదవికిరాజీనామా చేయడం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చకు తెరలేపింది. ఒకవైపుపార్టీ మార్పుపై ఊహాగానాలు.. మరోవైపు ప్రధాన రాజకీయ పార్టీల నుంచి ఆహ్వానాలు అందుతు న్నాయన్న ప్రచారం.. దీంతో నాగరాజు తదుపరి రాజకీయ అడుగుఎటు వైపు ఉంటుందన్న ఆసక్తి నెలకొంది.

> 11 ఏళ్ల ధర్మసమాజ్ పార్టీ ప్రయాణానికి తెర
> రేవల్లి ప్రధాన కార్యదర్శి నుంచి ఏదుల మండల అధ్యక్షుడి వరకు ప్రస్థానం
> చీరకపల్లి సర్పంచ్ బరిలో ఓటమి.. అయినా రాజకీయంగా కొనసాగిన పయనం
> కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నుంచి ఆహ్వానాలపై రాజకీయ వర్గాల్లో చర్చ

**11 ఏళ్ల ప్రయాణానికి ముగింపు..**
దొడ్ల నాగరాజు 2015 నుంచి ధర్మసమాజ్ పార్టీలో కొనసాగుతున్నారు. పార్టీలోకేవలం కార్యకర్తగా కాకుం డా వివిధ బాధ్యతలు చేపడుతూ రాజకీయంగా తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకునే ప్రయత్నం చేశారు. రేవల్లి మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ఆయన అనంతరం ఏదుల మండల పార్టీ అధ్యక్షు డిగాబాధ్యతలు చేపట్టారు. పార్టీ కార్యక్రమాలు, ప్రజా సమస్యలు, స్థానిక రాజకీయఅంశాలపై తనదైన శైలిలో స్పందిస్తూ ముందుకు సాగారు. ఇంతకాలం ఒకే పార్టీతోఅను బంధం కొనసాగించిన నాయకుడు ఒక్కసా రిగా పార్టీకి రాజీ నామా చేయడంసహజంగానే రాజకీయ చర్చకు కారణమైంది. రాజీనామాకు వ్యక్తిగత కారణా లా? పార్టీలోని అంతర్గత పరిణామాలా? రాజకీయ భవిష్యత్తుపై తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయమా? అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి.

**సర్పంచ్ ఎన్నికల బరిలోనూ..**
గత సర్పంచ్ ఎన్నికల్లో చీరకపల్లి గ్రామం నుంచి సర్పంచ్ అభ్యర్థిగాదొడ్ల నాగరాజు పోటీ చేశారు. అయితే ఎన్నికల్లో విజయం సాధించలేకపోయారు. ఎన్నికల ఫలితం అను కూలంగా లేకపోయినా రాజకీయంగా వెనక్కి తగ్గకుండా పార్టీకార్యకలాపాల్లో కొనసాగారు. అనంతరం ఏదుల మండల పార్టీ అధ్యక్షుడిగాబాధ్యతలు నిర్వహించడం ద్వారా తన రాజకీయ ప్రస్థానాన్నికొనసాగించారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడం, ఓటమి తర్వాత కూడా రాజకీయకార్య కలాపాల్లో చురుగ్గా కొనసాగడం నాగ రాజు రాజకీయ ఆసక్తినితెలి యజేస్తుందని ఆయన అను చరులు చెబుతున్నారు. ప్రస్తుతం పార్టీకి రాజీనా మాచేయడంతో ఆయన తదుపరి రాజకీయ ప్రయాణంపై మరింత ఆసక్తి నెలకొంది.

**మూడు ప్రధాన పార్టీల చూపు?**
నాగరాజు రాజీనామా నేపథ్యంలో ఆయనను తమ పార్టీలోకి తీసుకురావడానికి పలుపార్టీల నాయకులు ప్రయత్నాలు చేస్తున్నట్లు స్థానిక రాజకీయ వర్గాల్లోప్ర చారం జరుగుతోంది. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీకి చెందినకొందరు నాయకులు ఆయనతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమా చారం. అయితే ఇవి ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చలు, ప్రచారాలుగానేఉన్నాయి. ఏ పార్టీ నుంచి అధికారికంగా ఆహ్వానం అందిందనే విషయాన్ని నాగరాజుస్పష్టంగా వెల్లడించలేదు. అదే విధంగా తాను ఏ పార్టీలో చేరబోతు న్నాననేవిషయాన్ని కూడా ఇప్పటివరకు ప్రకటించలేదు. ఇక్కడే అసలు ఆసక్తికరమైన ప్రశ్నమొదలవుతోంది. నాగరాజు ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి వెళ్లడమేనా? లేక తనరాజకీయ భవిష్యత్తుకు అనుకూలమైన వేదిక కోసం ఆలోచిస్తున్నారా? అన్నదిప్రస్తుతం చర్చనీయాం శంగా మారింది.





**“గుర్తింపు.. బాధ్యతలు ఉంటే నిర్ణయం”**
ఈ విషయంపై లినినాదం దినపత్రిక జర్నలిస్ట్‌లి దొడ్ల నాగరాజును వివరణ కోరగా, తనకు ఏ పార్టీలో అయితే తగిన గుర్తింపు, బాధ్యతలు లభిస్తాయో ఆ పార్టీలోచేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ, పార్టీకోసం పనిచేయాలన్నదే తన ఉద్దేశమని చెప్పారు. “నేను 11 సంవత్స రాల పాటుధర్మసమాజ్ పార్టీలో కొనసాగాను. పార్టీ కోసం నా వంతు కృషి చేశాను. ప్రస్తుతం పార్టీకి, పదవికి రాజీనామా చేశాను. భవిష్యత్తులో ఏ పార్టీలోచేరాలనే అంశంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. నాకు తగిన గుర్తింపు,బాధ్యతలు ఇచ్చే పార్టీ ఏదైనా ఉంటే ఆ పార్టీలో చేరి ప్రజా సమస్యల పైపోరాడతాను” అని ఆయన స్పష్టం చేసినట్లు సమాచారం.

**దొడ్ల నాగరాజు రాజకీయ భవిష్యత్తు ఏంటి?**
ప్రస్తుతం నాగరాజు ముందు ప్రధానంగా మూడు రాజకీ య మార్గాలుకనిపిస్తున్నాయి. ఒకటి అధికార కాంగ్రెస్ వైపు వెళ్లడం.. రెండోదిబీఆర్ఎస్‌తో కలిసి తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించడం.. మూడోది బీజేపీవైపు అడుగులు వేయడం. అయితే ఇవన్నీ ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ చర్చలు మాత్రమే. ఆయన ఏ నిర్ణయం తీసుకుంటారన్నది మాత్రం స్పష్టతకు రాలేదు. ఒకవేళ నాగరాజు ప్రధాన రాజకీయ పార్టీలో చేరితే ఆయనకు స్థానికంగా ఉన్నపరిచయాలు, గతంలో నిర్వహించిన పార్టీ బాధ్యతలు, ఎన్నికల్లో పోటీ చేసినఅనుభవం ఎంతవరకు ఉపయోగపడతాయన్నది కూడా చర్చనీయాం శంగా మారింది. ముఖ్యంగాయువ నాయకుడిగా ఆయనకు లభించే రాజకీయ బాధ్యతలపై కూడా ఆసక్తి నెలకొంది.

**ఉమ్మడి గోపాల్‌పేటలో మొదలైన కొత్త చర్చ**
నాగరాజు రాజీనామా ప్రభావం ఆయన సొంత మండలం ఏదులకే పరిమితం కాకుండా ఉమ్మడిగోపాల్‌పేట ప్రాంత రాజకీయాల్లోనూ చర్చకు దారితీసింది. 11 ఏళ్లుగా ఒకే పార్టీతో ప్రయాణించిన నాయకుడు ఇప్పుడు ఏ దిశగా వెళ్తారన్నది స్థానికనాయకులు, కార్యకర్తలు ఆసక్తిగా గమనిస్తున్నారు. నాగరాజు ఏ పార్టీలో చేరినాఅది ఆయన వ్యక్తిగత రాజకీయ భవిష్యత్తుకే కాకుండా స్థానికంగా ఆయా పార్టీలబలాబలాలపై కూడా కొంత ప్రభావం చూపే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. ముఖ్యంగా రాబోయే స్థానిక రాజకీయ పరిణా మాల నేపథ్యంలోఆయన నిర్ణయం ఎలా ఉండబోతుందన్నది ఆసక్తికరంగా మారింది.

**రాజకీయ రాజీనామా.. కొత్త అధ్యాయానికి నాందినా?**
11 ఏళ్ల పార్టీ అనుబంధాన్ని తెంచుకుని నాగరాజు తీసుకున్న రాజీనామానిర్ణయం కేవలం ఒక పదవికి రాజీనామాగా చూడాలా? లేక కొత్త రాజకీయఅధ్యా యానికి నాందిగా భావించాలా? అన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్న. తాను ఏపార్టీలో చేరబోతున్నాననే విషయాన్ని నాగరాజు వెల్లడించకపోవడంతో ఉత్కంఠకొనసాగుతోంది. అయితే “గుర్తింపు, బాధ్యతలు” ఉంటే ఏ పార్టీలోకైనావెళ్లేందుకు సిద్ధమన్న ఆయన వ్యాఖ్యలు మాత్రం రాజకీయంగా ఆసక్తినిరేకెత్తిస్తున్నాయి.

**దొడ్ల నాగరాజు దారి ఎటువైపు?**
కాంగ్రెస్.. బీఆర్ఎస్.. బీజేపీ.. లేక మరో రాజకీయ వేదిక? ప్రస్తుతం సమాధానం లేని ఈ ప్రశ్నలకు నాగరాజు స్వయంగా తెరదించే వరకుఉమ్మడి గోపాల్‌పేట రాజకీయ వర్గాల్లో చర్చలు కొనసాగడం ఖాయంగా కనిపిస్తోంది.

ప్రభాతనవ సింగిడి తెలుగు దినపత్రిక
ప్రతి రంగూ ఓ నిజం
Singidi
గురువారం
13-8-2026

## కడ్తాల్ పాఠశాలలో హిందూ వ్యతిరేక బోధనలు..

### ఎబివిపి ఆందోళన.. ఉపాధ్యాయుడు తొలగింపు



**ఆమనగల్లు, (సింగిడి):** కడ్తాల్ ప్రగతి ఉన్నత పాఠశాలలో హిందూ వ్యతిరేక బోధనలు చేస్తున్నారనే ఆరోపణలతో ఏబీవీపీ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. తరగతి గదిలో హిందూ దేవుళ్లకు వ్యతిరేకంగా బోధిస్తున్న ఉపాధ్యాయుడిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రుల నిరసనతో స్పందించిన పాఠశాల యాజమాన్యం ఆ ఉపాధ్యాయుడిని విధుల నుంచి తొలగించింది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర నాయకులు క్యామ శ్రీకాంత్ తో పాటు పలువురు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.




## పంచాయతీ రాష్ట్ర శాఖ ప్రోటోకాల్ ఉల్లంఘించిన సర్పంచులు

### సర్వసభ్య సమావేశానికి సర్పంచుల డుమ్మా

### 20 నిమిషాల్లో మీటింగ్ ఖేల్ కతం దుగ్నం బంద్

### నర్సాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పరేషాన్



**వెల్దుర్తి, (సింగిడి):** మెదక్ జిల్లా మాసాయిపేట మండల సర్వసభ్య సమావేశానికి కాంగ్రెస్ సర్పంచులు సమావేశానికి రాలేకపోవడం గ్రామల అభివృద్ధికి అడ్డుపడడం సిగ్గుచేటు అని తెలిసినా మండలంలో ఉన్నరైతులు, ప్రజా సంఘాలు మండల కేంద్రంలో ఆరోపణలు వస్తున్నాయి అదేవిధంగా ప్రజా సమస్యలపై చర్చించాల్సిన ప్రజాప్రతినిధులు రాకపోవడంతో గ్రామాల అభివృద్ధి కుంటుపడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ సమావేశానికి కేవలం బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులు మాత్రమే హాజరు కావడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉండి కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులు రాకపోవడం ఎంతవరకు సమంజసం అని గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ సర్పంచులే అడ్డుపడుతున్నారని ప్రజల్లో చర్చలు మొదలైనాయి గ్రామాలలో అభివృద్ధి కోసం కాంగ్రెస్ ను గెలిపిస్తే గ్రామ అభివృద్ధి కోసం సర్పంచులను ఓటు ద్వారా గెలిపించుకొని సర్పంచ్ సీటు ఇస్తే డబ్బుల కోసం సర్పంచులు మీటింగ్లకు హాజరు కాకపోతే గ్రామ అభివృద్ధి ఎలా జరుగుతుందని ఒకరికొకరు అనుకుంటున్నారు నర్సాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే సమావేశానికి హాజరైతే చుట్టుపక్కల ఉన్న గ్రామ సర్పంచ్లు రాకపోవడం సిగ్గుచేటు అని మండలములో తెలిసినవారు గుసగుసలు పెట్టుకుంటున్నారు ఈ కార్యక్రమం రాబోయే ఎన్నికలకు నిదర్శనమని ఖచ్చితంగా ఓటుతో బుద్ధి చెప్పాలని అంటున్నారు అనంతరం అధికారులు ఏమి చెప్పలేని ఆలోచనలో పడ్డారు అని పేర్కొన్నారు.

### విద్యార్థులు క్రమశిక్షణతో

## ఉన్నత లక్ష్యాలను సాధించాలి

### బండార్ నగర్ ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్ ఖిమ్యా నాయక్



**అమరచింత, (సింగిడి):** విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తూ, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖిమ్యా నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం వనపర్తి పట్టణంలోని బండార్ నగర్ ఎంపీపీఎస్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉచిత పాఠశాల యూనిఫార్మ్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులతో ముచ్చటించిన అదనపు కలెక్టర్, విద్యాభ్యాసం, పాఠశాల హాజరు, క్రమశిక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై, తమకు అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాల మధ్యాహ్న భోజన వంటశాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. వంట సమయంలో పరిశుభ్రత, హైజీన్ నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, వంటశాల పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, సి.ఎం.ఓ ప్రతాప్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి మద్దిలేటి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య, వార్డ్ కౌన్సిలర్ శిరీష రమేష్‌గౌడ్, ఉపాధ్యాయులు ఎల్. చెన్నమ్మ, పి. నరసింహారావు, శుద్ధిష్ట, సుజాత మద్దిలేటి, ధరణి, విద్యార్థులు, తల్లిదండ్రులు, వార్డు ప్రజలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మెప్మా మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# 60 ఏళ్ల కలలను నిజం చేస్తున్న మంత్రి పొన్నం..

### హుస్నాబాద్ అభివృద్ధికి పెద్దపీట



**హుస్నాబాద్ (సింగిడి):** హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెన్నరాజు బుధ వారం మీడియా సమావేశం నిర్వహించి మాట్లా డుతూ హుస్నాబాద్ నియోజకవర్గం మెట్ట ప్రాంతమని, గత 60 సంవత్సరాలుగా అభివృద్ధిలో వెనుకబడి ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్రలో భాగంగా హుస్నాబాద్‌కు వచ్చిన సమయంలో గౌర వెల్లి ప్రాజెక్టు అవసరాన్ని గుర్తించారని, ముఖ్యమం త్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రాజెక్టు పనులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. అయితే దురదృష్టవశాత్తు ఆయన మరణించడంతో ప్రాజెక్టు పూర్తికాక సాగునీరు, తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. గత రెండున్నర సంవత్సరాల క్రితం హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెలిచిన పొన్నం ప్రభాకర్‌కు మంత్రి పదవి రావడంతో నియోజకవర్గ అభివృద్ధికి మరింత ముందడుగు పడిందని, మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అహర్నిశలు హుస్నాబాద్ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని వెన్నరాజు అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమ పథకాల అమలులో మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు అభివృద్ధి ఎంతో కీలకంగా మారిందని, హృదయ ఆకారంలో అద్దాల వంతెన నిర్మాణంతో పాటు చెరువు కట్ట అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా సీసీ రోడ్లు, కల్వర్టుల నిర్మాణం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, చదువుకున్న విద్యార్థులకు ఉపాధి కల్పన వంటి అనేక కార్యక్రమాలు చేపడుతూ వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి బాటలోకి తీసుకువస్తున్నారని అన్నారు. అయితే కొంతమంది అభివృద్ధిని ఓర్వలేక మంత్రిపై విమర్శలు చేయడం సరికాదని, అభివృద్ధి చేసే వారిని పార్టీలకు అతీతంగా ప్రోత్సహించాలి కానీ విమర్శించడం తగదని వెన్నరాజు అన్నారు. ఈ నెల 15వ తేదీ నుంచి కొత్త పెన్షన్లు మంజూరు చేస్తున్నందున అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

## స్టేషన్ మాసాయిపేట అమ్మవారి ఆలయంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి





**వెల్దుర్తి, (సింగిడి):** మాసాయిపేట మండలంలోని స్టేషన్ మాసాయి పేట గ్రామపంచా యతీ శివారులోన పోచమ్మ దేవాలయం దగ్గర ప్రతి నెల అమావాస్య నాడు స్థానిక గ్రామ పెద్దలు పంచాయతీ పాలకవర్గం అందరూ కలిసి ఐక్యంతో ముందుకు వచ్చి గత సంవత్సరాల నుండి అమావా స్యనాడు ఉదయం రోజున పూజలు నిర్వహిస్తారు స్టేషన్ గ్రామ సర్పంచ్ తో పాటు పాలకవర్గం తెలిపారు అదేవిధంగా నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రజాప్రతినిధులను కలుసుకొని అమ్మవారికి పూజల్లో పాల్గొని భోజనం స్వీకరించినట్లు మాజీ ఎంపిటిసి, గ్రామ పెద్దలు, సర్పంచ్ శ్రీనివాస్, తెలిపారు అనంతరం ఎమ్మెల్యేతో మాట్లాడుతూ అమ్మవారి దేవాలయం అభివృద్ధి కోసం ఎన్నో విషయాలు చర్చించుకున్నట్లు అన్నారు జాతీయ రహదారి ఆనుకొని ఉన్న దేవాలయం వందల మంది సంఖ్యలో చుట్టుపక్కల ఉన్న కంపెనీ కార్మికులు పాదచారులు దూరం నుండి వేరే గ్రామం వెళ్లేవారు ద్విచక్ర వాహనం ప్రయాణికులు నాలుగు చక్రాల వాహనం ప్రయాణికులు నిలుపుకొని భోజనాలు చేసి వెళ్తారని ఎమ్మెల్యేతో చర్చించారు అన్నదాన కార్యక్రమం ప్రతి అమావాస్య నాడు కార్యక్రమం నిర్వహించబడుతుందని స్టేషన్ మాసాయిపేట గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ చిట్టిమీల నాగరాజ్, చెట్లా తిమ్మాయిపల్లి మనోహర్ నాయక్, రామంతపూర్ శ్రీనివాస్ నాయక్, చుట్టుపక్కల గ్రామాల బి ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు మూడో కన్ను

### జిల్లావ్యాప్తంగా 330 సీసీ కెమెరాల ప్రారంభం.. సీసీ కెమెరాలను ప్రారంభించిన సీపీ రష్మీ పెరుమాళ







**సిద్ధిపేట బ్యూరో, (సింగిడి):** సురక్ష నేత్ర లో భాగంగా బుధవారం రోజున జిల్లావ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ లక్ష్యంగా సీసీ కెమెరాలను సిపి రష్మీ పెరుమాళ్ ప్రారంభించారు. ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్న తిమ్మాపూర్ గ్రామంలో 20 సీసీ కెమెరాలు నూజివీడు సీడ్స్ కంపెనీ సహకారం తో ఏర్పాటు చేయడమైనది. 2 ఎన్పీఆర్ కెమెరాలు సెదిలైట్ కంపెనీ సహకారంతో ఏర్పాటు,, బండ మైలారంలో 32 సీసీ కెమెరాలు, గౌరారంలో స్నేహ పౌల్ట్రీ ఫారం సహకారంతో ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలను సీపీ ప్రారంభించారు. ఒక్కరోజే జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు అధికారుల ఆధ్వ ర్యంలో మొత్తం 330 సీసీ కెమెరాలను ప్రారంభిం చడం జరిగింది. సిద్ధిపేట సురక్ష నేత్ర చొరవ ప్రారం భించినప్పటి నుండి ఇప్పటివరకు జిల్లాలో 1400 కంటే ఎక్కువ సీసీ కెమెరాలను అమర్చి, విజయవం తంగా పర్యవేక్షిస్తున్నామని తెలియజేశా రు.. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు మూడో కన్నుగా పనిచేస్తాయని, నేరస్థులను త్వరగా గుర్తించి పట్టుకోవడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న ప్రజలు, వాటి డివిఆర్ బాక్స్‌లను ఇతరులకు సులభంగా కనిపించేలా లేదా అందేలా ఉంచకూడదని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే డయల్ 112కు సమాచారం అందించి అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. ప్రస్తుతం ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని, విచారక రమైన విషయమేమిటంటే చదువుకున్న వారే సైబర్ నేరాలకు ఎక్కువగా గురవుతున్నారని సీపీ పేర్కొ న్నారు. ఓటీపీ, బ్యాంక్ వివరాలు ఎవరితోనూ పంచు కోవద్దన్నారు. తెలియని లింక్‌లు క్లిక్ చేయవద్ద న్నారు. నకిలీ ఏపీకే ఫైళ్లను ఇన్‌స్టాల్ చేయకూడద న్నారు. ఏదైనా సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. త్వరితగతిన స్పందిస్తే పోగొట్టుకున్న డబ్బును ఫ్రీజ్ చేసే అవకాశం ఉంటుందనీ సూచించారు. ఈ మధ్యకాలంలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తాం అని చెప్పి డబ్బులు తీసుకొని మోసం చేసే ముఠాలు పెరిగాయి. అలాంటి మోసపూరిత మాటలను నమ్మవద్దు, ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి అని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతాము అని తెలిపారు. అత్యంత సాంకేతికతతో కూడిన ఏఎన్పిఆర్ కెమెరాలు చాలా ఖరీదైనవని, వాటిని సరిగ్గా నిర్వహించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నిరుద్యోగుల కోసం 'సిద్ధిపేట ఉద్యోగ మిత్ర' ఆన్లైన్ వెబ్ పోర్టల్ ద్వారా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యువత ఎలాంటి మత్తు పదార్థాలు, డ్రగ్స్ బారిన పడకుండా తల్లిదండ్రులు, సమాజం పర్యవేక్షించాలని పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతోనే 'సిద్ధిపేట సురక్ష నేత్ర' ద్వారా జిల్లాలోని అన్ని కాలనీలు, ప్రధాన కూడళ్లు, గ్రామాలు నిరంతర నిఘా నీడలో ఉంటాయని సీపీ తెలిపారు. తమ కాలనీలు, గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు సిద్ధిపేట జిల్లా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. సీసీ కెమెరాల ఏర్పాటులో భాగస్వాములై సహకరించిన ప్రతి ఒక్కరికీ, కంపెనీలకు మరియు ప్రజాప్రతినిధులకు సీపీ రష్మీ పెరుమాళ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసిపి నర్సింలు, సిసిపిఎస్ ఏసిపి రాజు , గజ్వేల్ రూరల్ సీఐ రవిరాజు , ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ మొగిలి, ములుగు ఎస్ఐ రఘుపతి , గౌరారం ఎస్ఐ ఆరోగ్యం , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## బిజినపల్లి కేజీబీవీలో కలెక్టర్ తనిఖీ

### విద్యార్థినుల భద్రత, విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలి: కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



**బిజినపల్లి (సింగిడి):** : బిజినపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, వంటగది, పరిసరాలను పరిశీలించి విద్యార్థినులకు అందుతున్న విద్య, భోజనం, వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తరగతి గదుల్లోకి వెళ్లిన కలెక్టర్ విద్యార్థినులతో నేరుగా మాట్లాడి వారి అభ్యసన స్థాయిని పరిశీలించారు. విద్యాబోధనలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యార్థినుల విద్యా ప్రగతిపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణంతో పాటు వంటగదిని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థినులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే నాణ్యమైన భోజనం అందించాలని స్పష్టం చేశారు. విద్యార్థినుల భద్రత, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. విద్యాబోధనతో పాటు విద్యార్థినులకు అవసరమైన మౌలిక వసతులను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. సమస్యలు ఉంటే వెంటనే గుర్తించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ మునీరుద్దీన్, ఎంపీడీవో కథలయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ సభ ఏర్పాట్లపై సమావేశం

### సమావేశంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, అధికారులు



**సంగారెడ్డి బ్యూరో, (సింగిడి):** ఈ నెల 15 న సంగారెడ్డి లో సిఎం రేవంత్ రెడ్డి సభ నేపథ్యం లో సంగారెడ్డి పట్టణం లోని ఐబీ గెస్ట్ హౌజ్ లో పోలీస్ అధికారులు, ముఖ్య నాయకులతో జగ్గారెడ్డి, నారాయణ్ ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి సమావేశం అయ్యారు. సీఎం సభ కు జనసమీకరణ, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ సీఎం ఐఐటీ లోని హెలిప్యాడ్ నుండి బయలుదేరి నేరుగా ఐబీ చౌరస్తా వద్దకు చేరుకుంటారని అక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన మాజీ ప్రధానులు జవహర్ లాల్ నెహ్రూ, రాజీవ్ గాంధీ ల విగ్రహాలను ఆవిష్కరిస్తారు అని తెలిపారు. అనంతరం సీఎం మాట్లాడేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఉమ్మడి జిల్లా నుండి వచ్చే లబ్ధిదారులు, కాంగ్రెసు నాయకులు కార్యకర్తల వాహనాల కోసం గంజి మైదాన్, మెడికల్ కాలేజీ లో పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే లు, మంత్రుల వాహనాల ను డీఈవో కార్యాలయం లో పార్కింగ్ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఒక్క సంగారెడ్డి నియోజకవర్గం నుండి నలభై నుండి యాభై వేలమంది ని సభ కు తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు జగ్గారెడ్డి తెలిపారు. అధికారులు ఇరవై వేల మంది లబ్దిదారులను తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. నారాయణ్ ఖేడ్ నుండి ఐదువేలు , ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఇతర ప్రాంతాల నుండి కలుపుకుని మొత్తం లక్షమందిని సభ కు తరలించేలా ప్లాన్ చేస్తున్నట్లు జగ్గారెడ్డి, సంజీవ రెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, నాయకులురఘు గౌడ్, కూన సంతోష్, కిరణ్ గౌడ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాడ్గులలో అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు, జెసిబి స్వాధీనం



**ఆమనగల్లు, (సింగిడి):** మాడ్గుల మండలంలోని నర్సాయిపల్లి గ్రామ శివారులో పోలీసులు నిర్వహించిన గస్తీలో అనుమతులు లేకుండా చెరువు నుండి మట్టిని అక్ర మంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు మరియు ఒక జెసిబిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం, ఎలాంటి పర్మిట్లు లేకుండా ట్రాక్టర్లలో మట్టిని తరలిస్తున్న డ్రైవర్లు బందెల మధు, కదారి పద్మయ్య మరియు జెసిబి డ్రైవర్ ఇసాన్ అన్సారీలను అదుపులోకి తీసుకున్నారు. ఓన ర్లు రవీందర్ రెడ్డి, బొజ్జ రాజవర్ధన్ రెడ్డి, వడ్డేపల్లి యాద య్యలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### నషాముక్త్ భారత్ లక్ష్యంగా

## ప్రతి ఒక్కరు అడుగు వేయాలి

### వనపర్తి డిగ్రీ కళాశాలలో డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం

**అమరచింత, (సింగిడి):** : నషా ముక్త్ భారత్ -- వికసిత్ భారత్" లక్ష్యంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల(కో-ఎడ్యుకేషన్)లో బుధవారం డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో విద్యార్థులు మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుబడిఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనపర్తి జిల్లాబ్రహ్మకుమారీస్ సంస్థ ఇంచార్జ్ శోభ హాజరయ్యారు. మాదకద్రవ్యాల వినియోగంవల్ల వ్యక్తి ఆరోగ్యం, కుటుంబం, సమాజం తీవ్రంగా ప్రభావితమవుతాయని ఆమెఅన్నారు. డ్రగ్స్‌కు అలవాటు పడితే విద్యార్థుల భవిష్యత్తు, విద్య, ఆర్థికస్థితి, మానసిక ప్రశాంతత దెబ్బతింటాయని తెలిపారు. చెడు స్నేహాలు, ఒత్తిడివంటి కారణాలతో యువత మాదకద్రవ్యాలకు ఆకర్షితులు కాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నషాముక్త్ భారత్ నిర్మాణానికి బాధ్యతవహించి, వికసిత్ భారత్ సాధించే దిశగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల అ-నర్థాలపై ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని చెప్పారు. విద్యార్థులు సమయాన్ని చదువు, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలు మరియుసమాజ సేవకు కేటాయించాలని సూచించారు. రాజయోగ జీవనశైలిని అవలంబించడం ద్వారామనసును ప్రశాంతంగా ఉంచుకోవచ్చుని, ఏకాగ్రత పెంచుకోవచ్చుని, చెడు అలవాట్లకు దూరంగా ఉండవచ్చుని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ రఘు నందన్ మాట్లాడుతూవిద్యార్థులు డ్రగ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండి భవిష్యత్తును ఉజ్వలంగాతీర్చిదిద్దుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి మాదకద్రవ్యాల వ్యతిరేకఉద్యమంలో భాగస్వామి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్‌కే. ఉమా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ధాం సింగ్, డాక్టర్ రామకృష్ణమూర్తి, డాక్టర్ రాఘవేంద్ర, లెక్చరర్స్ యదగిరి గౌడ్, మల్లికార్జున్, సునీత భాయ్, బ్రహ్మకుమారి సంస్థ తరఫున నాగమణి, చంద్రశేఖర్, గంధం భక్తరాజు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లి, కుమారుడు అదృశ్యం





**వెల్దుర్తి, (సింగిడి):** వెల్దుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో 25 ఏళ్ల మహిళ ఆమె 3 ఏళ్ల కుమారుడు కనిపించకుండా పోయినట్లు ఎస్సై బుధవారం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. చిన్నశంకరంపేట మండలం ధర్పల్లి గ్రామానికి చెందిన చాకలి లక్ష్మి కుమార్తె చాకలి అనూష (25)కు మెదక్ రూరల్ మండలానికి చెందిన చాకలి అనిల్‌తో 5 ఏళ్ల క్రితం వివాహమైందన్నారు. వీరికి నాలుగేళ్ల మూడేళ్ల వయసున్న ఇద్దరు కుమారులు ఉన్నారని తెలిపారు. కుటుంబ కలహాల కారణంగా గతేడాదిగా అనూష చిన్న కుమారుడితో కలిసి ధర్పల్లిలోని తన తల్లి ఇంట్లోనే ఉంటోందని సూచించారు. బోనాల పండుగ నిమిత్తం ఆగస్టు 8న ఉప్పు లింగాపూర్ పిన్ని చాకలి యాదమ్మ ఇంటికి వచ్చిన అనూష, ఆగస్టు 10 సాయంత్రం 5 గంటల సమయంలో మూడేళ్ల కుమారుడిని తీసుకుని ఎవరికీ చెప్పకుండావెళ్లిపో యిందని, కుటుంబ సభ్యులు వెతకగా.. ఆమె యెల్దుర్తి బస్టాండ్ వద్ద మెదక్ వైపు వెళ్లే బస్సు ఎక్కినట్లు స్థానికులు తెలిపినట్లు చెప్పారు. ఆమె కోరకు బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో తల్లి లక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు. చాకలి అ-నూష (25) ధరించిన దుస్తువులు స్కై బ్లూ కలర్ టాప్, బ్లాక్ కలర్ ప్యాంట్. కుమారుడు వయసు 3 సంవత్సరాలు ధరించిన దుస్తులు: బ్లూ కలర్ టీ-షర్ట్, బ్లాక్ కలర్ షార్ట్. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. వీరికి సంబంధించి ఏమైనా తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

సింగిడి
ప్రతి రంగు ఓ నిజం
Singidi
గురువారం 13-8-2026

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



**బోధన్ ప్రతినిధి, (సింగిడి):** ఉపాధ్యా యుల సమస్యలు పరిష్కరిం చాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో బుధవారం భోజన విరామ సమయంలో సాలూరా మండల తహసిల్దార్ అజ్మత్ నవాజ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని తేదీ 01-07 2023 నుండి అమలు చేయాలని, ఉద్యోగుల, ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న ఆరు విడతల డిఏను వెంటనే మంజూరు చేయాలని , రిటైర్డ్ ఉద్యోగులకు బకాయిలను వెంటనే విడుదల చేయాలని, సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని,ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్టును సమర్థవంతంగా అమలు చేయాలని, తదితర సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విఠల్ కాంబ్లే, అరుణ్ కుమార్, అబ్బయ్య విజయ్ కుమార్, రాజ్ కుమార్, సంగీతరావు, సాయులు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుల పనితీరు పై ఆరా తీసిన
## జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్



**కల్వకుర్తి (సింగిడి):** వెల్దండ మండలంలోని కుర్ర ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్‌కుమార్ మండల విద్యాధికారి కొండల్ రెడ్డితో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న బోధన, ప్రాథమిక తరగతుల నిర్వహణ, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల పనితీరు తదితర అంశాలను ఆయన పరిశీలించారు. పాఠశాలకు చేరుకున్న డీఈఓ రమేష్‌కుమార్ తరగతి గదులను సందర్శించి విద్యార్థుల అభ్యసన స్థాయిని పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి పాఠ్యాంశాలపై వారికి ఉన్న అవగాహనను తెలుసుకున్నారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు బలమైన పునాది ఏర్పడేలా బోధన కొనసాగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా పాఠశాలలో ప్రాథమిక తరగతుల నిర్వహణ తీరును, విద్యార్థుల హాజరు పరిస్థితిని, బోధనకు సంబంధించిన రికార్డులను డీఈఓ ఆరా తీశారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారిని అభ్యసనలో ముందుకు తీసుకురావాలని డీఈఓ రమేష్‌కుమార్ సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు అనుకూలమైన విద్యా వాతావరణాన్ని కల్పిస్తూ, ప్రాథమిక విద్యను మరింత పటిష్టం చేసే దిశగా చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.

## బోధన్ సబ్ డివిజన్ గాండ్ల కుల కమిటీ ఎన్నిక



**బోధన్ ప్రతినిధి, (సింగిడి):** బోధన్ పట్టణంలో బోధన్ సబ్ డివిజన్ గాండ్ల కులస్తులు మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సబ్ డివిజన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. గౌరవ అధ్యక్షులుగా గాండ్ల నాగేశ్వర్ రావు,(బోధన్),అధ్యక్షులుగా నాగరాజు,ఉపాధ్యక్షులు గాండ్ల అంజయ్య,గాండ్ల సాయిలు,గాండ్ల లింగారాం, శివకుమార్,గాండ్ల రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా గాండ్ల ప్రసాద్ ,ఉప కార్యదర్శులుగా మందర్న రమేష్,నవీన్,గాండ్ల లక్ష్మణ్,ఆంజనేయులు,గాండ్ల సురేష్,కోశాధికారిగా గాండ్ల సురేష్,ఐటీ సెల్ బాధ్యులుగా గాండ్ల ప్రవీణ్,గాండ్ల సందీప్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ గాండ్ల కులస్తులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి కులస్తులతో కలిసి ప్రతి ఒక్కరూ ఏకతాటిపై ఉండి కృషి చేద్దామన్నారు. ఈ సమావేశంలో కుల పెద్దలు,కులస్తులు పాల్గొన్నారు.

## కల్దుర్కిలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**బోధన్ ప్రతినిధి, (సింగిడి):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో బోధన్ మండల బిజెపి అధ్యక్షులు అధ్యక్షులు సిర్ప సుదర్శన్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాలను చేత పట్టుకొని,దేశభక్తి నినాదాలు చేస్తూ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటి పై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ జ్యోతి శంకర్,వార్డ్ సభ్యులు అశోక్, హన్మాండ్లు, రమేష్, రాజు,జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మనోహర్, జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ రెడ్డి,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు న్యాలం శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శులు వెంకటేష్,లక్ష్మా రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, యువకులు,తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే సహకారంతో సిసి రోడ్డు పనులు
## ప్రారంభించిన మున్సిపాల్టీ చైర్ పర్సన్



**కల్వకుర్తి (సింగిడి)::** కల్వకుర్తి మున్సిపాలిటీలోని 3వ, 22వ వార్డుల్లో పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ కాలనీలలో పర్యటించారు. కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన అభివృద్ధి పనుల్లో భాగంగా 3వ వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను, 22వ వార్డులో సీసీ రోడ్డు పనులను చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని కాలనీ ముఖ్య నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా కల్వకుర్తి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను చేపడుతున్నామని తెలిపారు. అన్ని వార్డుల సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను మెరుగుపరుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కేతావత్ రాము, ఎజాస్, మక్బుల్,పాపి శెట్టి శ్రీనివాస్, శివ ,మరియు తదితర నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పీఎస్‌లో ఉరేసుకుని కానిస్టేబుల్ సాయి ఆత్మహత్య

ఆత్మహత్య చేసుకున్న కానిస్టేబుల్ సాయి కుటుంబాన్ని ఆదుకుంటాం..
కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పించేందుకు కృషి చేస్తాం...
రూ.22లక్షల పరిహారం.. తక్షణ సాయం కింద రూ.10లక్షలు అందజేస్తాం...
ఇందిరమ్మ ఇల్లు తో పాటు తండ్రికి పెన్షన్ సౌకర్యం...
ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి హామీ...
ఎల్బీనగర్ పీఎస్ వద్ద కుటుంబసభ్యులకు, బంధువులకు ఎమ్మెల్యే భరోసా...
విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచన..



**ఎల్బీ నగర్, (సింగిడి):** విధి నిర్వాహణలో పోలీస్ స్టేషన్ లోనే ఓ కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్న ఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే 2024 బ్యాచ్ కుచెందిన జర్పుల సాయికుమార్ ఎల్బీనగర్ ఏసీపీకార్యాలయంలో రాత్రి విధులకు హాజరయ్యాడు. కార్యాలయంలోనే ఆత్మహత్య చేసుకున్నాడు. తెల్లవారుజామున తోటి సిబ్బంది గమనించిఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఎల్బీనగర్ సీఐ వినోద్ కుమార్ వెంటనేసాయికుమార్ ను సమీపంలోని కామినేని ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం,నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు కుమారుల్లో చిన్నవాడు సాయికుమార్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం బండనేమూరు గ్రామపంచాయతీ పరిధిలోని ఆర్జనతండాకు చెందిన విజయ, బోడియాదంపతులకు ఐదుగురు సంతానం. ముగ్గురుకుమార్తెలకు వివాహాలు కాగా, ఇద్దరు కుమారులకుఇంకా వివాహాలు కాలేదు. ఇద్దరు కుమారుల్లో పెద్దకుమారుడు ఏఆర్ కానిస్టేబుల్గా పనిచేస్తుండగా,చిన్న కుమారుడు సాయికుమార్ ఎల్బీనగర్ ఏసీపీకార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నాడు. సాయికుమార్ మృతితో కుటుంబ సభ్యులు, గిరిజనసంఘాల నాయకులు పోలీస్ స్టేషన్కు చేరుకునిఆందోళన చేపట్టారు. సాయికుమార్ కుటుంబానికిన్యాయం చేయాలని వారు డిమాండ్ చేసారు. సంఘటనా స్థలానికి ఎల్బీనగర్ డీసీపీ అనురాధ,ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, రాష్ట్రరోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డిరామిరెడ్డి చేరుకున్నారు.

**ఆత్మహత్య చేసుకున్న కానిస్టేబుల్ సాయి కుటుంబాన్ని ఆదుకుంటాం: ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హామీ**



సాయి ఆత్మహత్య ఘటనపై ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళనకు దిగిన కుటుంబసభ్యులు, బంధువు లతో మాట్లాడిన ఆయన... దుర్ఘటనపై పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడారు. విధి నిర్వహణలో సాయిని ఇబ్బందికి గురిచేశారన్న ఆరోపణలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులకు మల్ రెడ్డి రంగారెడ్డి సూచించారు. ఈ మేరకు మల్కాజ్ గిరి సీపీ, డీసీపీతో మాట్లాడారు. సాయి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్న ఎమ్మెల్యే... ప్రత్యేక చొరవతో కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పించేలా కృషి చేస్తామని తెలిపారు. అలాగే, రూ. 22 లక్షలను ప్రభుత్వం నుంచి అందజేయనున్నట్లు ప్రకటించిన ఆయన... తక్షణ సాయం కింద రూ. 10లక్షలు ఇస్తున్నట్లు చెప్పారు. తన నియోజకవర్గానికి చెందిన సాయి కుటుం బానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరుతో పాటు తండ్రికి పెన్షన్ వచ్చేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఉద్యోగులకు ఉన్న కోటి రూపాయల బీమా సాధ్యపడే అవకాశం లేకపోవచ్చన్న మల్ రెడ్డి... దీనిపై సీఎంతో ప్రత్యేకంగా మాట్లాడతానన్నారు. మల్ రెడ్డి రంగారెడ్డి ఉన్నతాధికారుల హామీ మేరకు కుటుంబసభ్యులు ఆందోళన విరమించారు.

# దేశ ఐక్యత కోసం కాంగ్రెస్ సద్భావన యాత్ర.
## డిసీసీ అధ్యక్షులు కే. ప్రశాంత్ రెడ్డి



**నారాయణపేట ప్రతినిధి, (సింగిడి):** మత సామరస్యం,సామాజిక ఐక్యతే రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి యాత్ర లక్ష్యమని నారాయణపేట డిసీసీ అధ్యక్షులు కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి బస్సు యాత్ర కర్ణాటక రాష్ట్రం రాయచూర్ నుంచి కృష్ణా బ్రిడ్జి మీదుగా తెలంగాణలోకి ప్రవేశించిన సందర్భంగా బుధవారం నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే. ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం మాగనూరు,మక్తల్, ఉట్కూర్ మీదుగా నారాయణ పేట జిల్లా కేంద్రానికి చేరుకుంది. అంబెడ్కర్ చిట్టెం.నర్సిరెడ్డి విగ్రహాలకు పూల మాలలతో నివాళులు అర్పించిన అనంతరం అక్కడి నుంచి జులాపూర్ బార్డర్ వరకు యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు కే. ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశంలో మత సామరస్యం, జాతీయ సమైక్యత, సామాజిక న్యాయం, సౌభ్రాతృత్వం కోసం కృషి చేసిన మహా నాయకుడన్నారు. వారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ సద్భావన జ్యోతి బస్సు యాత్ర ప్రధాన లక్ష్యంమని,మతం, కులం,ప్రాంతం పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలను తిప్పికొట్టి,ప్రతి ఒక్కరూ సోదరభావంతో కలిసి జీవించాలనే సందేశాన్ని ఈ యాత్ర ద్వారా ప్రజలకు తెలియచేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల హక్కులు,రాజ్యాంగ విలువలు, లౌకికవాదం, సామాజిక సమానత్వం కోసం నిలబడు తుందన్నారు. నేటి యువత రాజీవ్ గాంధీ ఆధునిక భారతదేశ స్వప్నాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ సద్భావన జ్యోతి యాత్ర కన్వీనర్ దొరై వేలు స్వామి,యాత్ర ప్రధాన కార్యదర్శి సుజేంద్ర శెట్టి,మార్కెట్ చైర్మన్ శివారెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. సలీం, మండల,పట్టణ అధ్యక్షులు కోట్ల. రవీందర్ రెడ్డి, కౌన్సిలర్ రవితేజ, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోట్ల మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎండి గౌస్, మనోహర్ గౌడ్, యండి. ఖాజా,బాల్ రెడ్డి,మహిమూద్ ఖురేషి, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర సత్యం వర్ధంతి
### చిత్ర పటానికి నివాళులర్పించిన మున్సిపాల్టీ చైర్ పర్సన్



**కల్వకుర్తి (సింగిడి):** కల్వకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఆఫీస్ అమరవీరుల స్తూపం దగ్గర ఎర్ర సత్యం వర్ధంతి సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ. పాలమూరు నేలపై అణిచివేతకు వ్యతిరేకంగా పోరాట గళం విప్పిన వీరుడు పేదల హక్కుల కోసం బడుగు బలహీన వర్గాల శ్రమజీవుల కోసం బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారం కోసం పండుగ సాయన్న వారసునిగా పాలమూరు అగ్రవర్ణాల అహంకారాన్ని అణచివేసిన సామాజిక విప్లవ వీరుడు ఎర్ర సత్యం అన్న వర్ధంతి కల్వకుర్తి లో బీసీ జేఏసీ సంఘం మరియు కల్వకుర్తి ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ఎర్ర సత్యం వర్ధంతిని ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,బీసీ సబ్ ప్లాన్ కల్వకుర్తి తాలూకా అధ్యక్షులు మ్యాకాల రాజేందర్,డి ఎఫ్ సి ఎస్ జిల్లా డైరెక్టర్ మరియు బిసి సంక్షేమ సంఘం తాలూకా అధ్యక్షులు గొడుగు భానుచందర్,పెద్దయ్య యాదవ్,ముదిరాజ్,సొసైటీ అధ్యక్షులు రామస్వామి, ముదిరాజ్ తాలూకా నాయకులు బండారి శ్రీనివాసులు,జిల్లాల అధ్యక్షులు తాడెం జంగయ్య, బిసి సెల్ అధ్యక్షులు పురుగుల నరసింహ,గుడి శ్రీనివాసులు, నిరంజన్ ముదిరాజ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు శేఖర్,అంజి యాదవ్, రమేష్,అరవింద్ గౌడ్,జమ్ముల శంకర్,జనార్ధన్, దస్తగిరి, రాములు,జంగయ్య,మరియు తదితరులు పాల్గొన్నారు.

## 31లోగా చేయూత పెన్షన్ల పూర్తి డేటా సేకరణ: మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి



**జమ్మికుంట, (సింగిడి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో చేయూత పెన్షన్లకు సంబంధించి అర్హులైన ప్రతి ఒక్కరి పూర్తి వివరాలను ఆగస్టు 31, 2026లోగా సేకరించాలని మున్సిపల్ కమిషనర్ జి. మల్లికార్జున స్వామి ఆదేశించారు. జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో బుధవారం వార్డు ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో కమిషనర్ జి. మల్లికార్జున స్వామి, మున్సిపల్ చైర్‌పర్సన్ ములుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ, ప్రతి వార్డులో కౌన్సిలర్ల సహకారంతో వార్డు ఆఫీసర్లు ఇంటింటికీ వెళ్లి చేయూత పెన్షన్లపై వివరాలు సేకరించాలని సూచించారు. ప్రతి వార్డులో పెన్షన్ అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు పెన్షన్ పొందని వారిని గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు స్వీకరించి, ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలని తెలిపారు. చేయూత పెన్షన్లలో వితంతు, ఒంటరి మహిళ, వికలాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు తదితర అర్హులైన వారు ఎవరైనా పెన్షన్ పొందకుండా ఉన్నట్లయితే వారిని గుర్తించి, మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక పెన్షన్ దరఖాస్తు కేంద్రం ఏర్పాటు చేయడమైనది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకం అందేలా ఇంటింటికీ వెళ్లి పూర్తి స్థాయిలో వివరాలు సేకరించి, ఎలాంటి అర్హుడు కూడా పథకానికి దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, ఏఈ వికాస్, జేఏఓ రాజశేఖర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ఐ. రమేష్, టీపీబీవో దీపిక, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, శ్రీనివాస్, వార్డు ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచి నిర్ణీత గడువులో పూర్తి చేయాలి
## రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల ప్రతినిధి (సింగిడి):**

ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సమీక్ష నిర్వహించారు.



మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ,క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనుల పురోగతి ఏమాత్రం సంతృప్తికరంగా లేదని, ప్రతి పనికి స్పష్టమైన షెడ్యూల్ రూపొందించుకుని నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్లతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పనులను అనవసరంగా జాప్యం చేయవద్దని, కాంట్రాక్టర్లు సహకరించకపోతే వెంటనే చర్యలు తీసుకుని అవసరమైతే బ్లాక్‌లిస్ట్ చేయాలని స్పష్టం చేశారు. మంజూరైన అన్ని పనులకు టెండర్ ప్రక్రియను పూర్తి చేసి క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభమయ్యేలా చూడాలని, రానున్న రోజుల్లో అభివృద్ధి పనుల్లో స్పష్టమైన మార్పు ప్రజలకు కనిపించాలని అన్నారు. సబ్ ప్లాన్ నిధులతో చేపట్టే రూ. 5 లక్షల వరకు ఉన్న పనులను ఆలస్యం చేయకుండా స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో వెంటనే ప్రారంభించాలని సూచించారు. ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలని, వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ధర్మపురి పట్టణంలో చేపట్టాల్సిన పనులకు ముందుగానే ప్రణాళిక రూపొందించి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. రోళ్ల వాగు షట్టర్ పనులను ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేయాలని, అక్కేపల్లి లిఫ్ట్ పనులను జనవరి 2027 నాటికి పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పెండింగ్ బిల్లుల వివరాలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని, పనులను త్వరగా పూర్తి చేయాలని మంత్రి తెలిపారు. ప్రాజెక్టులకు సంబంధించిన నిర్వహణ పనులను సీజన్ ప్రారంభానికి ముందే ప్రణాళికాబద్ధంగా చేపట్టి పూర్తి చేయాలని సూచించారు. యశ్వంతరావు పేట, రంగధాంపల్లి చెరువుల పనులకు సంబంధించిన అంచనాలను త్వరగా ఆమోదించి పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని, కన్నంపల్లి లింక్ కాలువకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ చెల్లింపులను త్వరలో పరిష్కరించి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ధర్మపురిలో రూ. 3.14 కోట్లతో అభివృద్ధి చేస్తున్న కోరండపల్లి చెరువు పనులు ప్రస్తుతం 35 శాతం పూర్తయ్యాయని, బండ్ ఏర్పాటు, స్టోన్ పిచింగ్ పనులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన పునరుద్ధరణ పనులను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేసి వచ్చే జూన్ 2027 నాటికి చెరువును నీటితో నింపేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను వెంటనే ప్రారంభించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. ధర్మపురిలో తొలి దశలో 2,756 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా ఇప్పటివరకు 2,462 ఇళ్లకు మార్కింగ్ పూర్తయిందని తెలిపారు. మిగిలిన లబ్ధిదారులను అధికారులు నిరంతరం సంప్రదించాలని, ఇల్లు నిర్మించేందుకు ఆసక్తి చూపని లబ్ధిదారుల స్థానంలో అర్హులైన ఇతర లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. నిర్మాణానికి అవసరమైన పెట్టుబడి లేని లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధర్మపురిలో 617 ఇళ్ల పూర్తయ్యాయని, 1,295 ఇళ్లు ఫినిషింగ్ దశలో ఉన్నాయని, మిగిలిన ఇళ్ల నిర్మాణాలపై కూడా నిరంతరం పర్యవేక్షణ చేయాలని మంత్రి ఆదేశించారు. రెండో దశలో ధర్మపురి ని గుడిసెలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని, ప్రతి గుడిసెకు ఇల్లు అందేలా చర్యలు తీసుకోవాలని, అర్హులైన పేదలకు పారదర్శకంగా ఇళ్లు మంజూరు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ,ధర్మపురి నియోజకవర్గంలో ఆర్‌డబీ శాఖ ఆధ్వర్యంలో రూ. 463 కోట్ల విలువైన 26 పనులు మంజూరయ్యాయని తెలిపారు. వీటిలో రూ. 19 కోట్ల బిల్లులు చెల్లించగా, రూ. 11 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. 10 పనులు పూర్తయ్యాయని, 12 పనులు పురోగతిలో ఉండగా, 2 పనులు ఇంకా ప్రారంభం కాలేదని తెలిపారు. పురోగతిలో ఉన్న పనులను త్వరగా పూర్తి చేసేలా ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటించాలని, అవసరమైన చోట కార్మికుల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో గత సంవత్సరం చేపట్టిన, ప్రస్తుతం కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ. 153 కోట్ల విలువైన 396 పనులు మంజూరు కాగా, రూ. 31 కోట్ల విలువైన 96 పనులు పూర్తయ్యాయని వివరించారు. ఈ.జీ.ఎస్, కింద రూ. 18 కోట్ల విలువైన 296 పనులు మంజూరు కాగా ఇప్పటివరకు రూ. 4.6 కోట్ల మేర ఖర్చు జరిగిందని, గ్రౌండింగ్ అయిన అన్ని పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ధర్మపురి పట్టణంలో టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ. 12.85 కోట్లతో 8 అభివృద్ధి పనులు చేపట్టగా 5 పనులు పూర్తయ్యాయని, మరో పని ఫినిషింగ్ దశలో ఉందని తెలిపారు. షాపింగ్ కాంప్లెక్స్ టెండర్ దశలో ఉండగా, ప్రవేశ ద్వారాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వివరించారు. ధర్మపురి పట్టణ తాగునీటి సరఫరా కోసం అమృత్ 2.0 కింద రూ. 23 కోట్లతో చేపట్టిన పనుల్లో 22.2 కిలోమీటర్ల పైప్‌లైన్ లో 82 శాతం, 900 గృహ కనెక్షన్ల లో 77 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ పనులను డిసెంబర్ 2026 నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. టీజీఈడబ్ల్యూఐడీసీ ఆధ్వర్యంలో మొత్తం 29 పనులకు రూ. 234 కోట్ల విలువైన పనులు మంజూరు కాగా, ఇందులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు రూ. 200 కోట్లు కేటాయించామని కలెక్టర్ తెలిపారు. పీఎం శ్రీ పాఠశాలలు, మరమ్మతులు, భావిత కేంద్రాలకు సంబంధించిన 16 పనులు పూర్తయ్యాయని వివరించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు బి రాజ గౌడ్, సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులు, ఎంపిడిఓ లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు




# మళయాళంలోనూ ఎంట్రీ ఇచ్చిన రుక్మిణీ వసంత్

## కన్నడ సినీ పరిశ్రమ నుంచి వచ్చి, సౌత్ ఇండియా మొత్తాన్ని తన నటనతో, క్యూట్ లుక్స్‌తో

ఆకట్టుకుంటోంది రుక్మిణీ వసంత్. ఇప్పటికే కన్నడ, తమిళం, హిందీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న ఈ భామ ఇప్పుడు మలయాళ చిత్రసీమలోకి అడుగుపెడుతోంది. మలయాళ స్టార్ హీరో నివిన్ పాలీ సరసన కథానాయికగా రుక్మిణి ఎంపికైంది. 'జయ జయ జయ జయ హే' వంటి సెన్సేషనల్ హిట్‌ను అందించిన దర్శకుడు నషిద్ ఫామి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఒక్క మలయాళం మాత్రమే కాదు ప్రస్తుతం సౌత్ లోని బడా ప్రాజెక్టులన్నీ రుక్మిణీ వసంత్ డైరీలోనే ఉన్నాయి. రాకింగ్ స్టార్ యశ్ హీరోగా తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక పాన్-ఇండియా చిత్రం 'టాక్సిక్' లో రుక్మిణి కీలక పాత్ర పోషిస్తోంది. దీనికి తోడు టాలీవుడ్‌లో యంగ్ టైగర్ ఎన్టీఆర్, సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో వస్తున్న 'డ్రాగన్' మూవీలోనూ రుక్మిణి కథానాయికగా నటిస్తోంది. ఈ బ్యాక్-టు-బ్యాక్ పాన్ ఇండియా ప్రాజెక్టులతో రుక్మిణీ వసంత్ రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. ఇదిలా ఉంటే ఇప్పుడు టాలీవుడ్ వర్గాల్లో మరో మైండ్ బ్లోయింగ్ న్యూస్ హల్‌చల్ చేస్తోంది. రామ్ చరణ్, డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో వస్తోన్న మోస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ లో కథానాయికగా రుక్మిణీ వసంత్ పేరును పరిశీలిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఒకవేళ ఇది గనుక అధికారికంగా ఖరారైతే రామ్ చరణ్ ? రుక్మిణీల ఫస్ట్ కాంబినేషన్‌గా ఇది సరికొత్త రికార్డులను క్రియేట్ చేయడం ఖాయం. భాషతో సంబంధం లేకుండా లక్కీ చార్మ్‌గా మారిన రుక్మిణీ వసంత్ రాబోయే రోజుల్లో సౌత్ లేడీ సూపర్ స్టార్‌గా నిలిచినా ఆశ్చర్యం లేదంటున్నారు సినీ విశ్లేషకులు.

# గతంలో జరిగిన తప్పులకు క్షమించండి

## డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్‌లో జానీమాస్టర్



తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డ్యాన్సర్స్, డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార వేడుకలో ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ చేసిన వ్యాఖ్యలు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. గతంలో ఫిల్మ్ ఛాంబర్, ఫెడరేషన్‌తో తలెత్తిన విభేదాలు మరియు వివాదాల పట్ల జానీ మాస్టర్ బహిరంగంగా క్షమాపణలు కోరారు. గత కాలపు పొరపాట్లను పక్కనపెట్టి మళ్లీ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించుకున్నామని, కొంతకాలం అసోసియేషన్‌కు దూరంగా ఉన్నప్పటికీ మళ్లీ అందరితో కలిసి పనిచేసేందుకు వచ్చానని ఆయన స్పష్టం చేశారు. ఇకపై అందరం ఒకే కుటుంబంలా కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నిర్మాతలు ఇచ్చే పారితోషికాలు డ్యాన్సర్లకు పూర్తిగా అందడం లేదనే తీవ్ర ఆవేదనతోనే గతంలో తాను మాట్లాడాల్సి వచ్చిందని ఆయన వెల్లడించారు. ఇదే అంశంపై మెగాస్టార్ చిరంజీవిని కలిసినప్పుడు, ఆయన ఎంతో సానుకూలంగా స్పందించి సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సలహా ఇచ్చినట్లు తెలిపారు. ఆ సమయంలో తన మాటల

ద్వారా ఎవరికైనా మనస్తాపం కలిగి ఉంటే, లేదా తెలిసీ తెలియక ఏవైనా పొరపాట్లు జరిగి ఉంటే పెద్ద మనసుతో క్షమించాలని ఇండస్ట్రీ పెద్దలను జానీ మాస్టర్ కోరారు. తండ్రి కోప్పడినా చివరికి పిల్లలను దగ్గరకు తీసుకున్నట్లే, సినీ పరిశ్రమ పెద్దలు మరియు నిర్మాతల మండలి డ్యాన్సర్ల అసోసియేషన్‌ను కలుపుకొని ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అసభ్యకరమైన పోస్టులు తొలగించండి

## జాన్వీ కపూర్ పిటిషన్‌పై కోర్టు ఆదేశం



ప్రముఖ బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ తన వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన పేరు, ఫొటోలు, వీడియోలను అడ్డుపెట్టుకుని సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు, ఎఐ ద్వారా సృష్టించిన డీప్‌ఫేక్ వీడియోలను ప్రచారం చేస్తున్నారని ఆమె తరపు న్యాయవాది కోర్టులో వాదించారు. అయితే ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనూప్ జైరామ్ భంభాని కీలక ఆదేశాలు జారీ చేశారు. అసభ్యకరంగా ఉన్న కంటెంట్‌ను, అలాగే ఎవరైనా ఆమె పేరును వాణిజ్యపరంగా దుర్వినియోగం చేస్తుంటే ఆ పోస్టులను తక్షణమే తొలగించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. పర్సనాలిటీ రైట్స్ అనే భావనకు ఒక సరైన హద్దు ఉండాలని, సెలబ్రిటీల హక్కులను రక్షించడంతోపాటు భావప్రకటన స్వేచ్ఛను కూడా సమతుల్యం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అన్ని ఫ్యాన్ పేజీలపై ఒకేసారి నిషేధం విధించలేమని కోర్టు పేర్కొంది. కేవలం వాణిజ్య ప్రయోజనాల కోసం లేదా డబ్బు సంపాదనే లక్ష్యంగా ఎవరైనా ఆమె పేరును వాడుకుంటేనే కచ్చితంగా చర్యలు తీసుకోవచ్చునని, అయితే అన్ని ఫ్యాన్ పేజీలను నేరపూరితమైనవిగా పరిగణించలేమని తెలిపారు. కొందరు వ్యంగ్యంగా లేదా విమర్శనాత్మక ధోరణిలో కూడా పోస్టులు చేసే అవకాశం ఉందని న్యాయమూర్తి గుర్తుచేశారు. ఈ కేసులో మెటా తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. పిటిషనర్ తరఫున ఇప్పటికే 4,000కు పైగా యూఆర్‌ఎల్‌లను సమర్పించారని, అయితే ఆ కంటెంట్ అంతా ఒకేలా అభ్యంతరకరంగా లేదని కోర్టు దృష్టికి తెచ్చారు. దీంతో, ఆరోపణలు

ఎదుర్కొంటున్న కంటెంట్‌ను స్పష్టమైన వర్గాలుగా విభజించి తదుపరి విచారణకు కోర్టు ముందుంచాలని పిటిషనర్ తరపు న్యాయవాదిని న్యాయమూర్తి ఆదేశించారు. గతంలో కూడా పలువురు ప్రముఖ నటీనటులు, క్రీడాకారులు, రాజకీయ నాయకులు తమ వ్యక్తిత్వ హక్కుల రక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.

సినిమా సింగిడి
Cinma Singidi

గురువారం
13-8-2026

Printed,published & Owned by P. Sunitha Reddy on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Dussa Shivaprasad, PRGI.NO. TGTEL/26/A4370. Cell 8179799090